అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :362 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 25 -ఆగస్టు - 2025

## వరద బీభత్సం- కుంగిన భారీ వంతెన- హిమాచల్‌లో 298 మంది బలి!

### జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్‌లో భారీ వర్షాలు




ఉత్తరాది రాష్ట్రాల్లో వానలు దంచికొడుతున్నాయి. జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వరద ఉద్ధృతికి లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. జమ్మూ-పఠాన్‌కోట్ జాతీయ రహదారిపై ఉన్న కీలకమైన వంతెన దెబ్బతింది. సమీపంలో ఉన్న సహర్ ఖడ్ నది ఉప్పొంగడంతో ప్రధాన వంతెన కుంగింది. జమ్మూలో గత 24 గంటల్లో 19 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు. భారీ వర్షాల ధాటికి నదులు, కాలువలు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి.

### చిక్కుకున్న 45 మంది విద్యార్థులు!

పలు ప్రాంతాల్లో వరదనీరు ఇళ్లలోకి చేరింది. డజన్లకొద్ది వాహనాలు వరద ఉద్ధృతికి కొట్టుకుపోయాయని అధికారులు తెలిపారు. ఎడతెగని వర్షాలతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్ వసతి గృహంలోకి మిగతా..2లో

## వీడియో కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్న యూట్యూబర్...


- ఒడిశాలోని డుడుమా జలపాతం వద్ద ఘటన
- యూట్యూబ్ వీడియో తీసేందుకు నీళ్లలోకి దిగిన యువకుడు
- హఠాత్తుగా పెరిగిన వరదతో నీటిలో చిక్కుకుపోయిన వైనం
- రక్షించేందుకు స్నేహితులు చేసిన ప్రయత్నాలు విఫలం
- కళ్ల ముందే ప్రవాహంలో కొట్టుకుపోయిన యువకుడు, మిత్రులు కన్నీరుమున్నీరు



సోషల్ మీడియాలో లైకులు, వ్యూస్ కోసం యువత ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా అలాంటిదే ఓ ఘోర విషాదం ఒడిశాలో చోటుచేసుకుంది. యూట్యూబ్ ఛానెల్ కోసం ఓ వీడియో చిత్రీకరించాలన్న ఉత్సాహం ఒక యువకుడి ప్రాణాలను బలిగొంది. మిగతా..2లో

## సురవరం సుధాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా చేపడతాం

- మఖ్దూం భవన్‌కు సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహం
- నివాళులర్పిస్తున్న పలు పార్టీల నేతలు
- ఆయన సేవలను కొనియాడిన సీఎం రేవంత్ రెడ్డి
- గాంధీ మెడికల్ కళాశాల వరకు సాగిన అంతిమయాత్ర


మిగతాది 2లో

హైదరాబాద్: సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహాన్ని గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి నుంచి మఖ్దూం భవన్‌కు తరలించారు. నేతలు, అభిమానుల సందర్శనార్థం సాయంత్రం వరకు అక్కడే ఆయన భౌతిక కాయాన్ని ఉంచనున్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. మఖ్దూం భవన్‌కు వెళ్లి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. సురవరం సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజల కోసం చేసిన సేవలను ముఖ్యమంత్రులు గుర్తు చేసుకున్నారు. అందరూ స్మరించుకునేలా చేస్తాం : ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. పేదలు, బహుజనుల కోసం పోరాడిన గొప్ప నేత సురవరం సుధాకర్‌రెడ్డి అని కొనియాడారు. రాజీపడని సిద్ధాంతాలతో రాజకీయాల్లో ఎదిగిన నేత అని గుర్తు చేశారు. విద్యార్థి దశ నుంచి జాతీయ స్థాయి నాయకుడిగా సురవరం ఎదిగారని, పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ స్థాయి నేతగా ఎదగటం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లాకు వన్నె తెచ్చిన గొప్పనేతల్లో సురవరం సుధాకర్‌రెడ్డి ఒకరని కొనియాడారు. అధికారం ఉన్నా, లేకున్నా తన సిద్ధాంతాలను ఎప్పుడూ వీడలేదని కొనియాడారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

- పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో గెలవాలని డిమాండ్
- 20 నెలల పాలనపై రేవంత్ రెడ్డి ప్రజాతీర్పు కోరాలని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులు, హైడ్రా ఆగడాలపై తీవ్ర విమర్శలు
- కేసీఆర్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధిని గుర్తు చేసిన కేటీఆర్
- నాయకులు మోసం చేసినా కార్యకర్తలు పార్టీతోనే ఉన్నారని ప్రశంస


2లో

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఉప ఎన్నికలను ఎదుర్కొని గెలవాలని ఆయన సవాల్ విసిరారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకొని ఉప ఎన్నికలకు రావాలని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఏపీలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు

- బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా వచ్చే మూడు రోజులు ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది.
- ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో..



అమరావతి, ఆగస్టు 24 : బంగాళాఖాతం లో అల్పపీడనం కారణంగా వచ్చే మూడు రోజులు ఏపీ లో భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఐఎండి సూచనల ప్రకారం రేపు వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా పశ్చిమ బెంగాల్ తీరాలకు ఆనుకుని అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. రానున్న మూడు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. మిగతా..2లో

## ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై చంద్రబాబు సీరియస్..

### ధరలు పెంచే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

- ఎరువుల సరఫరా, ధరలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, యూరియా పక్కదారి పట్టకుండా చూడాలని సూచన
- క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్టం
- ప్రైవేటుకు కోటా తగ్గించి, మార్క్‌ఫెడ్ ద్వారా సరఫరా పెంచాలని నిర్ణయం




మిగతాది 2లో

అమరావతి : రాష్ట్రంలో ఎరువుల ధరలను కృత్రిమంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకూడదని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం మోపాలని అన్నారు. ఆదివారం నాడు రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరా పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో పాటు వ్యవసాయ, విజిలెన్స్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలు, సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం, యూరియాను వ్యవసాయేతర పనులకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఉక్రెయిన్ కు అమెరికా భారీగా ఆయుధ సాయం...

- ఉక్రెయిన్‌కు 3,350కి పైగా క్షిపణులు పంపనున్న అమెరికా
- అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదించిన ఆయుధ ప్యాకేజీ
- నిధులు సమకూరుస్తున్న యూరోపియన్ దేశాలు
- రష్యాపై ప్రయోగించాలంటే పెంటగాన్ అనుమతి తప్పనిసరి
- మొత్తం 32.2 కోట్ల డాలర్ల విలువైన సైనిక సాయం
- ఆరు వారాల్లో కీవ్‌కు చేరనున్న కొత్త ఆయుధాలు



ఢిల్లీ : రష్యా దాడులతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తూ అమెరికా మరో భారీ సైనిక సాయాన్ని ప్రకటించింది. కీవ్ గగనతల రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేసే లక్ష్యంతో 3,350కి పైగా అత్యాధునిక ఎక్స్‌టెండెడ్ రేంజ్ అటాక్ మ్యూనిషన్ క్షిపణులను సరఫరా చేసేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారు. అయితే, ఈ శక్తిమంతమైన ఆయుధాలను రష్యా భూభాగంపై ప్రయోగించాలంటే ఉక్రెయిన్ తప్పనిసరిగా పెంటగాన్ అనుమతి తీసుకోవాలనే కీలక షరతు విధించారు. ఈ ఆయుధాల కొనుగోలుకు మిగతా..2లో

## ఓట్ల 'చోరీ' తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ ఉంది



- విపక్ష ప్రభుత్వాలను 30 రోజుల్లో కూల్చడమే బీజేపీ లక్ష్యం
- అందుకు 130వ రాజ్యాంగ సవరణ బిల్లు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపణలు

ఢిల్లీ : ఓట్ల చోరీ తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ నిమగ్నమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. విపక్షాల ప్రభుత్వాలను 30 రోజుల్లో కూల్చి వేసేందుకే కేంద్రం 130వ రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. అరెస్టులను ఆయుధంగా ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచడమే లక్ష్యంగా బీజేపీ ఈ బిల్లు తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఏదైనా కేసులో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్టు అయ్యి వరుసగా 30 రోజులపాటు జైలులో ఉంటే, వారు పదవి కోల్పోయేలా కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో మూడు బిల్లులు ప్రవేశపెట్టింది. మిగతా..2లో

## సద్దాం హుస్సేన్, పుతిన్? లానే మోదీ ఎన్నికల్లో గెలిచారు

- ప్రధాని మోదీపై శివసేన (యూబీటీ) నేత సంజయ్? రౌత్ తీవ్ర విమర్శలు
- ఓట్ల చోరీతో మోదీ ఎన్నికల్లో గెలిచారని ఆరోపణ



ఢిల్లీ : భారత్? లాంటి గొప్ప దేశంలో నరేంద్ర మోదీ ఓట్లను చోరీ చేసి అధికారంలోకి వచ్చారని, ఇది నేడు ప్రపంచం మొత్తానికి తెలిసిపోయిందని శివసేన (యూబీటీ) నేత సంజయ్? రౌత్? ఆరోపించారు. లిబియాలో గడాఫీ, ఉగాండాలో ఇడి అమీన్?, ఇరాక్?లో సద్దాం హుస్సేన్?, సిరియాలో బషర్ అల్ అసద్?, రష్యాలో పుతిన్? ఎన్నికల్లో ఎలా గెలిచారో భారత్?లో మోదీ కూడా అలానే విజయం సాధించారని ఎద్దేవా చేశారు. వాస్తవానికి పాకిస్థాన్?లో 'లష్కర్ షా' ఎన్నికల్లో గెలిచిన విధంగానే, భారత్?లో మోదీ, అమిత్? షా గెలుపొందారని విమర్శించారు మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ జరిగిందని సంజయ్? రౌత్ ఆరోపించారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, "మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఉద్ధవ్? ఠాక్రే, రాజ్ ఠాక్రే, కాంగ్రెస్?, నేషనలిస్ట్ పార్టీలు తమ ఓట్లు ఎక్కడకు పోయాయని ప్రశ్నించాయి. భారత రాజ్యాంగం రాసిన డాక్టర్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్? అంబేద్కర్ కూడా దీనిపై కోర్టులకు వెళ్లారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్? మిగతా..2లో

విజేత



# మొదటి పేజీ తరువాయి

## ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై చంద్రబాబు సీరియస్..

ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎరువులను పక్కదారి పట్టిస్తే, వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలను ముమ్మరం చేసి, ఎప్పటికప్పుడు యూరియా నిల్వలను పర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రైవేటు డీలర్లకు కేటాయింపులు తగ్గించి, ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరాను గణనీయంగా పెంచాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన పునరుద్ఘాటించారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో ఓటమి భయం మొదలైందని కేటీఆర్ అన్నారు. అందుకే వారు రాజీనామా చేసేందుకు వెనుకాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే 'హైడ్రా' వ్యవస్థ పనిచేస్తోందని, దాని ఆగడాల వల్ల ఒకప్పుడు దేశానికే తలమానికంగా ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కంటే, రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల కాలంలోనే ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని కేటీఆర్ నిలదీశారు. గతంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిందని కేటీఆర్ గుర్తుచేశారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నప్పటికీ, కేసీఆర్ నాయకత్వంలో ఆరు నెలల్లోనే విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. దీంతో నగరంలో ఇన్వర్టర్లు, జనరేటర్ల అవసరమే లేకుండా పోయిందన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేయకుండా హైదరాబాద్‌ను అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండేలా అభివృద్ధి చేశామని చెప్పారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తూ మతసామరస్యాన్ని కాపాడామని అన్నారు. అందుకే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా గులాబీ జెండాకే పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేతో సహా పార్టీ మారిన వారంతా ప్రజల కోసం కాదని, కేవలం తమ స్వార్థ ప్రయోజనాలు, ఆర్థిక లాభాల కోసమే కాంగ్రెస్‌లో చేరారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ప్రజలకు మేలు చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చూపించాలని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం టైంపాస్ మాటలు చెబుతూ, కేసీఆర్‌పైన, తనపైన కేసులు పెడతామని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాయకులు పార్టీని మోసం చేసి వెళ్లినా, బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఉక్రెయిన్ కు అమెరికా భారీగా ఆయుధ సాయం...

అవసరమైన నిధులను యూరోపియన్ దేశాలు సమకూరుస్తుండగా, రాబోయే ఆరు వారాల్లో క్షిపణులు ఉక్రెయిన్‌కు చేరనున్నాయి. 240 నుంచి 450 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఈ క్షిపణులకు ఉంది. అయితే, వీటి వినియోగంపై అమెరికా నియంత్రణ ఉంచడం గమనార్హం. ఇప్పటికే రష్యాలోని లక్ష్యాలపై దాడి చేయడానికి అమెరికా అందించిన లాంగ్-రేంజ్ ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్స్ వాడకాన్ని పెంటగాన్ నిరోధిస్తోందని, ఇది కీవ్ ప్రతిదాడుల సామర్థ్యాన్ని పరిమితం చేస్తోందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. తాజా సాయంలో భాగంగా అమెరికా మొత్తం 32.2 కోట్ల డాలర్ల ప్యాకేజీని ప్రకటించింది. ఇందులో 17.2 కోట్ల డాలర్లను ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థల కోసం, మరో 15 కోట్ల డాలర్లను ఆర్మర్డ్ వాహనాల నిర్వహణ కోసం కేటాయించనున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా దాడులు మళ్లీ తీవ్రతరం కావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు

## ఏపీలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

### కాకినాడ, కోనసీమ,

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు.

## వీడియో కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్న యూట్యూబర్...

స్నేహితుల కళ్ల ముందే అతడు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఈ హృదయ విదారక ఘటన కొరాపుట్ జిల్లాలోని దుడుమా జలపాతం వద్ద జరిగింది. వివరాల్లోకి వెళితే, యూట్యూబర్ సాగర్ తుడు (27) తన స్నేహితులతో కలిసి దుడుమా జలపాతాన్ని సందర్శించాడు. అక్కడి ప్రకృతి అందాలను, ఉద్ధృతంగా ప్రవహిస్తున్న జలపాతాన్ని తన కెమెరాలో బంధించాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం చేతిలో ఫోన్ పట్టుకుని నెమ్మదిగా నీళ్లలోకి దిగాడు. జలపాతం అందాలను వీడియో తీస్తున్న సమయంలో ఊహించని ప్రమాదం జరిగింది. కొద్ది క్షణాల్లోనే ఎగువ నుంచి నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. దీంతో సాగర్ అడుగు తీసి అడుగు వేయలేని స్థితిలో నీటి మధ్యలోనే చిక్కుకుపోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్నేహితులు అతడిని కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. కానీ, వరద తీవ్రత మరింత పెరగడంతో వారి ప్రయత్నాలు ఫలించలేదు. చూస్తుండగానే ఆ యువకుడు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. తమ కళ్ల ముందే స్నేహితుడు గల్లంతు కావడంతో వారు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## ట్రంప్? అభ్యంతరాలను భారత్? సీరియస్ గా తీసుకోవాలి

### భారత్?కు నిక్కీ హేలీ సూచన



భారత్‌కు మంచి మిత్రురాలిగా పేరు ఉన్న అమెరికా రిపబ్లికన్ నిక్కీ హేలీ ఓ సూచన ఇచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాన్ని సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు తాజాగా భారత్?-అమెరికా మధ్య వాణిజ్య విబేధాలను ఉద్దేశించి ఎక్స్?లో పోస్ట్ చేశారు.

### ఒడుదొడుకులను దాటేందుకు!

మాస్కో నుంచి చమురు దిగుమతుల విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాలను భారత్ సీరియస్‌గా తీసుకోవాలని నిక్కీ హేలీ అభిప్రాయపడ్డారు. పరిష్కారం కోసం వీలైనంత త్వరగా అమెరికాతో కలిసి పనిచేయాలని సూచించారు. దశాబ్దాలుగా రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న స్నేహం, విశ్వాసమేనని అన్నారు. ప్రస్తుత ఒడుదొడుకులను దాటేందుకు బలమైన పునాదిగా ఉపయోగపడుతుందని తెలిపారు.

### ఏమాత్రం విస్మరించడకూడదు!

అయితే ఎప్పుడైనా వాణిజ్యంలో రష్యా చమురుపై అభిప్రాయభేదాలు వంటివి పరిష్కరించుకోవడానికి బలమైన చర్చలు, సంప్రదింపులు చాలా అవసరమని నిక్కీ హేలీ తెలిపారు. అయితే చైనా ఎదుర్కోవడానికి అమెరికాకు భారత్?లో మిత్రులు ఉండాలన్న అంశం చాలా ముఖ్యమైనదన్నారు. అందుకే దానిని ఏమాత్రం విస్మరించడకూడదని ఆమె పోస్ట్?లో తెలిపారు.

### ఆరో వంతు జనాభాకు కేంద్రం భారత్!

కాగా, ఇప్పటికే భారత్?, అమెరికా వాణిజ్య యుద్ధంపై నిక్కీ హేలీ స్పందించారు. ఆంక్షలు విధించి న్యూదిల్లీని వాషింగ్టన్? దూరం చేసుకోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. చైనాను ఎదుర్కోవాలన్న వ్యూహాత్మక లక్ష్యాల సాధనకు ట్రంప్ నిర్ణయాలు విపత్కరంగా మారాయని ఆమె తెలిపారు. ఇటీవల ఓ పత్రికకు రాసిన కాలమ్‌లో ఆ విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచంలో ఆరో వంతు జనాభాకు కేంద్రం భారత్ అని, అత్యంత యువ జనాభాతో చైనాను దాటేసిందని గుర్తుచేశారు. మరోవైపు డ్రాగన్ జనాభాలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని, ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్ అని తెలిపారు.

### అప్పుడు పరస్పర సహకారం, గౌరవం ద్వారా జరిగాయ్?!

భారత్ లాంటి మిత్రదేశాలను ట్రంప్ దూరం చేసుకోవడంపై మాజీ విదేశాంగ మంత్రి జాన్ కెర్రీ కూడా ఇటీవల ఆందోళన వ్యక్తం చేశారు. నిజమైన దౌత్య ప్రయత్నాలు జరగకుండా, అల్టిమేటంలు జారీ చేయడం

# సురవరం సుధాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా చేపడతాం

### మొదటి పేజీ తరువాయి

సురవరం కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా మంచి కార్యక్రమం చేపడుతుందని, దీనిపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం గొప్ప నేతల పేర్లను పలు సంస్థలకు పెట్టిందని, సురవరం సుధాకర్‌రెడ్డి సేవలను అందరూ స్మరించుకునేలా చేస్తామని తెలిపారు.

### సురవరం సుధాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా చేపడతాం : సీఎం రేవంత్ రెడ్డి

"పేదలు, బహుజనుల కోసం పోరాడిన గొప్ప నేత సురవరం. రాజీపడని సిద్ధాంతాలతో రాజకీయాల్లో ఎదిగిన నేత సురవరం. విద్యార్థి నేత నుంచి జాతీయ స్థాయి నేతగా ఎదిగారు. పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ స్థాయి నేతగా ఎదగటం గర్వకారణం. పాలమూరు జిల్లాకు వన్నె తెచ్చిన గొప్ప నేతల్లో సురవరం ఒకరు. అధికారం ఉన్నా లేకున్నా తన సిద్ధాంతాలను ఎప్పుడూ వీడలేదు. సురవరం కుటుంబానికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. సురవరం సుధాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా చేపడతాం. ఈ ప్రభుత్వం గొప్ప నేతల పేర్లను పలు సంస్థలకు పెట్టింది. సురవరం సుధాకర్‌రెడ్డి సేవలను



కూడా అందరూ స్మరించుకునేలా చేస్తాం."- రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎం సేవాభావం ఎప్పటికీ గుర్తుంటుంది : అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సుధాకర్‌రెడ్డితో తనకు సుదీర్ఘ రాజకీయ సంబంధాలు ఉన్నాయని అన్నారు. గతంలో కలిసి పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. సురవరం దేశ రాజకీయాల్లోనూ ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా సేవలందించారని తెలిపారు. దిల్లీలో వివిధ ప్రభుత్వాలు ఏర్పాటు చేసినప్పుడు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేసిన ఉద్యమంలో, ఇతర అనేక సందర్భాల్లో కలిసి పోరాడినట్లు వివరించారు. తానంటే సుధాకర్‌రెడ్డికి ప్రత్యేక అభిమానం ఉండేదని, ఆయన్ను జీవితంలో ఎప్పుడూ మరచిపోలేనని అన్నారు. ఆయన సేవాభావం ఎప్పటికీ గుర్తుంటుందని తెలిపారు.

### ఆయన్ను జీవితంలో ఎప్పుడూ మరచిపోలేను : చంద్రబాబు

"సురవరం సుధాకర్‌రెడ్డి మృతి బాధాకరం. సురవరం సుధాకర్‌రెడ్డితో సుదీర్ఘ రాజకీయ సంబంధాలున్నాయి. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాల్లో కలిసి పోరాటాలు చేశాం. దేశ రాజకీయాల్లో సురవరం సుధాకర్‌రెడ్డి ప్రముఖ పాత్ర పోషించారు. సురవరం సుధాకర్‌రెడ్డి మృతి దేశం, రాష్ట్రానికి తీరని నష్టం. సురవరం సుధాకర్‌రెడ్డి సేవాభావం ఎప్పటికీ గుర్తుండిపోతుంది."- చంద్రబాబు నాయుడు, ఏపీ సీఎం సుధాకర్‌రెడ్డి భౌతికకాయం గాంధీ మెడికల్ కళాశాలకు అప్పగింత : కమ్యూనిస్టు దిగ్గజం సురవరం సుధాకర్?రెడ్డి అంతిమయాత్ర ముగిసింది. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంతిమయాత్ర నిర్వహించారు. గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. ముఖ్దూం భవన్? నుంచి గాంధీ మెడికల్ కళాశాల వరకు అంతిమయాత్ర కొనసాగింది. 'కామ్రేడ్? అమర్ రహే' సీపీఐ కార్యకర్తలు, నాయకులు నినదాలు చేశారు. సురవరం సుధాకర్?రెడ్డి భౌతికకాయాన్ని గాంధీ మెడికల్ కళాశాలకు అప్పగించారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సురవరం సుధాకర్?రెడ్డి శుక్రవారం రాత్రి హైదరాబాద్ గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే.

# వరద బీభత్సం- కుంగిన భారీ వంతెన- హిమాచల్‌లో 298 మంది బలి!

### మొదటి పేజీ తరువాయి

వరద చేరగా 45 మంది విద్యార్థులు అక్కడ చిక్కుకున్నారు. హాస్టల్ గ్రౌండ్ ఫ్లోర్ వరదనీటితో మునిగిపోయిందని అధికారులు చెప్పారు. %xxxవీ% వద్దకు చేరుకున్న పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది ఐదు గంటలపాటు శ్రమించి బోట్ల ద్వారా విద్యార్థులందరనీ సురక్షిత ప్రాంతానికి తరలించారు.

### కుంగిన వంతెన

"వర్షాలు పడతాయని ముందే ఊహించాం. వర్షం ప్రారంభమైన వెంటనే శాస్త్రీయ విభాగంలోని నాలుగు బ్లాక్‌ల గ్రౌండ్ ఫ్లోర్ నుంచి విద్యార్థులను ఇప్పటికే తరలించారు. వర్షాలు ఆగకపోవడంతో మొత్తం ప్రాంతం మునిగిపోయింది. వరదలకు కారణం తెలియదు. స్థానికంగా ఉన్న చెరువు కూడా నిండిపోయింది. విద్యార్థుల బస, ఆహారం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం" అని డైరెక్టర్ డా.జబీర్ అహ్మద్ వెల్లడించారు. అయితే ఈ నెల 27 వరకు వాతావరణశాఖ అంచనా వేసింది. అదే సమయంలో జమ్మూకశ్మీర్?లోని వివిధ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సంబంధిత అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆదేశించారు. ఆగస్టు 27 వరకు ఎత్తైన ప్రాంతాలలో మేఘావృతాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే అవకాశంతో పాటు తీవ్రమైన వర్షపాతం ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

### జమ్ముకశ్మీర్‌లో వరదలు

భారీ వర్షాల కారణంగా అనేక నివాస ప్రాంతాలలో వరదలు సంభవించాయని, నదులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయని తెలిపారు. కంట్రోల్ రూమ్‌లు చురుగ్గా పనిచేస్తున్నాయని చెప్పారు. సీఎంవో కార్యాలయం అన్ని విభాగాలతో సంప్రదిస్తోందని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాలలో నీటి సరఫరా, విద్యుత్ వంటి ముఖ్యమైన సేవలను పునరుద్ధరిస్తున్నామని వెల్లడించారు.

### ఇప్పటి వరకు 298 మంది బలి!

మరోవైపు, హిమాచల్ ప్రదేశ్?లో జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 298 మంది ప్రాణాలు కోల్పోయారని రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ఆదివారం తెలిపింది. ఎస్?డీఎంఏ నివేదిక ప్రకారం, 298 మరణాల్లో 152 వర్షాలు, కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, ఇళ్లు కూలిపోవడం, ఇతర వాతావరణ ప్రభావాల వల్ల సంభవించాయి. అదే సమయంలో 146 మరణాలు రోడ్డు ప్రమాదాల్లో సంభవించాయి.

### వరద బీభత్సం

### వరదల్లో చిక్కుకున్న 500 మంది!



రాజస్థాన్‌లో కొన్ని ప్రాంతాల్లో 24 గంటల వ్యవధిలోనే 50 సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైనట్లు వాతావరణ విభాగం అధికారులు తెలిపారు. కుండపోత కారణంగా ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. తూర్పు రాజస్థాన్‌లోని లోతట్టు ప్రాంతాలు నీటమునిగి చెరువులను తలిపిస్తున్నాయి. వరద ఉధృతికి పలుచోట్ల రహదారులు, వంతెనలు ధ్వంసమయ్యాయి. బుండి జిల్లాలో డజన్ల కొద్ది ఇళ్లు కులిపోయాయని కలెక్టర్ తెలిపారు. వరదల్లో చిక్కుకున్న 500 మందిని తరలించేందుకు సహాయక బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. సవాయ్ మాధోపూర్, రణథంబోర్‌లోని ప్రాంతాల్లో నడుముల్లోతు నీళ్లు చేరడంతో జనజీవనం స్తంభించింది. మాధోపూర్‌లో కుండపోత కారణంగా భూమి కుంగి అక్కడ వరద నీరు ప్రవహించడంతో ఆ ప్రాంతం చిన్నసైజు జలపాతంలా కనిపిస్తోంది.

# సద్దాం హుస్సేన్, పుతిన్? లానే మోదీ ఎన్నికల్లో గెలిచారు

### మొదటి పేజీ తరువాయి

ఈ సమస్యపై మాట్లాడారు. మన రాష్ట్రంలోని అన్ని ప్రతిపక్షాలు ఈ ప్రశ్నను తీవ్రంగా పరిగణిస్తున్నాయి. మహారాష్ట్ర ప్రజలు కూడా గత ఎనిమిది నెలలుగా దీని గురించి ఆలోచిస్తున్నారు. మరోవైపు దేవేంద్ర ఫడణవీస్?, అయన ముఠా ప్రజలు తమకు అనుకూలంగా ఓట్లు వేశారని అబద్ధాలు చెబుతున్నారు" అని సంజయ్ రౌత్ పేర్కొన్నారు.

### 'ఫడణవీస్? తెలివి తక్కువ మూరు?డు'

బాలాసాహెబ్? ఠాక్రే ఉన్న సమయంలో (40 ఏళ్ల క్రితం) పాకిస్థాన్?కు చెందిన జావేద్ మియాందాద్?ను వెంగ్?సర్కార్? మాతోశ్రీకి తీసుకువచ్చాడు. దీనిపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్? విమర్శలు గుప్పించారు. పాక్? క్రికెటర్?ను మాతోశ్రీకి ఎవరు ఆహ్వానించారు? అని ఆయన ప్రశ్నించారు. దీనిపై సంజయ్ రౌత్ మాట్లాడుతూ, "దేవేంద్ర ఫడణవీస్? ఒక తెలివితక్కువ మూరు?డు. బీజేపీ కూడా అలాంటిదే. కొంత మందికి మోకాళ్లలో



మెదడు ఉంటుంది. కానీ ఈ మూరు?లకు మోకాళ్లలో కూడా మెదడు ఉండదు. శివసేన అధినేత బాలాసాహెబ్? ఠాక్రేపై నేను తీసిన సినిమా వారు చూడాలి. ఆ సమయంలో బాలాసాహెబ్ ఠాక్రే ఇంటర్వ్యూలను కూడా వారు చూడాలి. బాలాసాహెబ్? రాసిన 'ఏక్? వచన్?' పుస్తకంలో తన భావాల గురించి స్పష్టంగా చెప్పారు. ఆ సమయంలో ఇండియా-పాక్ మ్యాచ్?ను వ్యతిరేకించవద్దని బాలాసాహెబ్? ఠాక్రేను అభ్యర్థించడానికి మియాందాద్? వచ్చాడు. కానీ బాలాసాహెబ్ అందుకు ఒప్పుకోలేదు. 'రక్తం, నీరు ఒకేసారి ప్రవహించవు. అలాంటిది భారత్?, పాక్? మధ్య క్రికెట్? జరుగుతుందా? మీరు అతిథిగా వచ్చారు. టీ తాగి వెళ్లిపోండి' అని మియాందాద్? ముఖం మీదే బాలాసాహెబ్ అన్నారు. దీనికి వెంగ్?సర్కార్ సాక్షి. ఆయననే మీరు అడగండి. మీ నరేంద్ర మోదీలా అమెరికా అధ్యక్షుడు ట్రంప్? ముందు, పాకిస్థాన్, చైనాల ముందు తన తోకను చూపించలేదు" అని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. వారి భర్యల కుంకుమ తుడిచిపెట్టుకపోయింది. బాధిత మహిళలు మీకు సోదరీమణులు కాదా? ఇలాంటి తరుణంలో మీరు భారత్?-పాక్ మ్యాచ్?ల జరపడానికి మీరు సుముఖంగా ఉన్నారా? అని బీజేపీకి సూటి ప్రశ్న వేశారు సంజయ్? రౌత్?. అలాగే మహారాష్ట్రలో ప్రజలు ఎలాంటి ఆహారం తినాలో బీజేపీ చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. అలాగే బాలాసాహెబ్ థోరట్?? గురించి సంగ్రామ్ బాపు చేసిన ప్రకటనను సంజయ్ రౌత్? తీవ్రంగా ఖండించారు. ప్రస్తుతం ఆధ్యాత్మికతలో మాఫియా ప్రమేయం పెరిగిపోయింది. కొంత మంది గూండాలు కూడా ఆధ్యాత్మిక ముసుగు వేసుకున్నారు. ఇది మహారాష్ట్ర సంప్రదాయం కాదు. ముఖ్యమంత్రి దీనిని ఖండించాలి అని ఆయన అన్నారు.

# ఓట్ల చోరీ' తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ ఉంది

### మొదటి పేజీ తరువాయి



వాటిని ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ, 'ఈ బిల్లులు పౌరులు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి ఈడీ, సీబీఐ లాంటి సంస్థలకు అవకాశం కల్పిస్తాయి. ఇది ప్రజాస్వామ్యంపై బుల్డోజర్ నడపడం లాంటిది' అని పేర్కొన్నారు. హరియాణా, మధ్యప్రదేశ్‌లో నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు దిల్లీలోని ఇందిరా భవన్‌లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖర్గే బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓటు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్?ఐఆర్?) ద్వారా ఓట్లను తొలగించే ప్రక్రియను బీజేపీ ముమ్ముందు కొనసాగిస్తుందని, వాటి పట్ల జిల్లా అధ్యక్షులు అప్రమత్తంగా ఉండాలని ఖర్గే సూచించారు. రాహుల్ గాంధీ చేపడుతున్న 'ఓటు అధికార్ యాత్ర' నుంచి ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ప్రధాని మోదీ చొరబాటుదారుల అంశాన్ని లేవనెత్తారని మండిపడ్డారు. అవినీతి గురించి మాట్లాడుతున్న ప్రధాని అక్రమాలు చేసిన వారందరినీ పార్టీలో చేర్చుకొని మంత్రులు చేశారని ఖర్గే ఆరోపించారు.

### 'కాంగ్రెస్?ను బలోపేతం చేయాలి'


ఈ సందర్భంగా, సంస్థాగతంగా కాంగ్రెస్?ను బలోపేతం చేయాలని ఖర్గే డీసీసీ అధ్యక్షులకు సూచించారు. బూత్?, మండల్ కమిటీలను ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ ప్యానెల్?లోని వ్యక్తులు పార్టీకి విధేయులుగా ఉండేలా, కాంగ్రెస్ సిద్ధాంతం నుంచి చలించకుండా చూసుకోవాలని ఖర్గే సూచించారు. ఎవరు ప్రలోభపెట్టినా, కాంగ్రెస్?కు విధేయులుగా ఉండే వ్యక్తులు పార్టీకి అవసరం అని నొక్కి చెప్పారు. అంతేకాదు, 'జిల్లా అధ్యక్షులకు ప్రాధాన్యం ఇవ్వకుండా పార్టీని తిరిగి అధికారంలోకి తేలేమని నేను, రాహుల్ గాంధీ గ్రహించాము. అందుకే డీసీసీలకు ప్రాధాన్యం కల్పిస్తున్నాం' అని ఖర్గే తెలిపారు.

### 'ఓట్ల చోరీని 6నెలల తర్వాత గుర్తించాం'

"కర్ణాటకలోని మహాదేవపురలో ఓట్ల చోరీ గురించి మాకు ఆరు నెలల పరిశోధన తర్వాత తెలిసింది. దీని గురించే రాహుల్ గాంధీ వివరణాత్మకంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పుడు బిహార్?లో బీజేపీ, ఈసీ కలిసి ఎస్?ఐఆర్ అనే కొత్త ఎత్తుగడను వేశాయి. అయితే దీనికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పార్లమెంట్?లో ఈ అంశంపై చర్చించాలని మేము కోరాం. కానీ ఓటు చోరీ చర్చ జరగకుండా బీజేపీ జాగ్రత్తపడింది. ఇకపై ఎస్?ఐఆర్ వంటి స్కీమ్?లతో బీజేపీ మన ప్రజల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తూనే ఉంటుంది. కనుక కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దీనిపై చాలా అప్రమత్తంగా ఉండాలి. బీజేపీ వ్యక్తులు, బీఎల్?ఓలు మన ప్రజల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగిస్తే, వెంటనే వారిని పట్టుకోవాలి. ఈ దేశంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కాంగ్రెస్ ఇచ్చిన గిఫ్ట్ అని చెప్పాలి. ఎందుకంటే రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. దీని ద్వారా ప్రజాస్వామ్యంలో యువత పాల్గొనేలా చేశారు" అని మల్లికార్జున ఖర్గే చెప్పారు.

### 'ప్రతిపక్ష నేతలను తొలగించే కుట్ర'

"మన దేశంలో ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐలు 193 కేసులు పెట్టాయి. కానీ వాటిలో కేవలం రెండు కేసుల్లో మాత్రమే నిందితులు దోషులుగా తేలారు. సీబీఐ చాలా మంది ముఖ్యంత్రులు, మంత్రులను అరెస్ట్ చేసి నెలల తరబడి జైలులో ఉంచింది. కానీ ఇప్పుడు తన వద్ద ఎలాంటి ఆధారాలు లేవని చెబుతోంది. ఒక వేళ కేంద్రం తెచ్చిన బిల్లులు పార్లమెంట్?లో పాస్? అయితే, విపక్ష నేతలను అరెస్టులు అనే ఆయుధంతో బీజేపీ తొలగించే ప్రయత్నం చేస్తుంది" అని ఖర్గే ఆరోపించారు. కేంద్రం తెచ్చిన బిల్లుల ప్రకారం, కనీసం ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించదగిన నేరాలపై ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్ట్ అయితే, వారు వరుసగా 30 రోజులు కస్టడీలో ఉంటే, వారు 31వ రోజున తమ పదవులు కోల్పోతారు.



# యూరియాతో రాజకీయమా?

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా కొరతతో ప్రతి పక్షాలకు అధికార పక్షానికి మాటల యుద్ధం మొదలైంది. రైతుల ఇబ్బందులను కూడా రాజకీయానికి ముడిపెట్టి రాజకీయ నాయకులు వారి స్వలాభం ఉపయోగిస్తున్నారు. ఏ పంటకైనా యూరియా సరైన సమయంలో అందకపోతే పంట దిగుబడి తగ్గుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వ్యవసాయాధారితమైన భారతదేశంలో పంటలకు అనుగుణంగా ఏ పరిస్థితులలో ఏ ఎరువులు కావాలో రైతులకు ప్రభుత్వాలు అందించాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుతం అందుకు విరుద్ధంగా యూరియా విషయంలో జరుగుతుంది. రైతులు యూరియా కోసం క్యూ లైన్‌లలో చెప్పులు పెట్టి మరి యూరియా తీసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నవి. ఈ కొరతతో ప్రైవేట్ మార్కెట్‌లో యూరియా ధర ప్రభుత్వం ప్రకటించిన దాని కన్నా ఎక్కువ చేసి విక్రయిస్తున్నారు. దీనిని అధిగమించే దిశగా కేంద్ర ప్రభుత్వం నానో యూరియా లిక్విడ్‌ను ప్రవేశపెట్టింది. కానీ రైతులు నానో యూరియా వైపు మొగ్గుచూపడం లేదు. నానో యూరియాను స్ప్రే చేయాల్సి ఉండగా రైతులు స్ప్రే చేయడానికి ఖర్చు అధికమవుతుందని అందువలన దానిని వినియోగించడం లేదని తెలుస్తోంది. ఈ యూరియా కొరతతో రాష్ట్రంలో రాజకీయాలు మొదలయ్యాయి. అధికార పక్షం, ప్రతిపక్షాలలో యూరియా రాజకీయాలు నడుస్తున్నాయి. ఓ వైపు యూరియా సరఫరా బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే అని, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాష్ట్రానికి యూరియా సరఫరా కావడం లేదని రాష్ట్ర ప్రభుత్వం బహిరంగంగానే విమర్శలు చేస్తోంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం మాత్రం రాష్ట్రానికి ఎంత అవసరమో.. అంత ఇవ్వడానికి సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం కావాలని యూరియా కొరత సృష్టిస్తోందని విమర్శిస్తోంది. మధ్యలో బీఆర్ఎస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతుల సంక్షేమం గురించి పట్టింపు లేదని విమర్శిస్తోంది. ఏది ఏమైనా ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంటకు యూరియా వేసే సమయం దాటిపోతే పంట దిగుబడి చాలా తగ్గుతుంది. అందుకే రైతులందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో యూరియా అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# వేములవాడలో 6.50 కోట్లతో మెయిన్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**అక్షర విజేత వేములవాడ :** వేములవాడ పట్టణంలో ములవాగు బ్రిడ్జి నుండి రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులు రూ.6 కోట్లు 50 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేయబడ్డాయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, ఆలయ ఈవో రాధ భాయి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలకల తిరుపతి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేములవాడ రోడ్డు వెడల్పు పనుల కోసం భక్తులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం పనులను వేగవంతంగా పూర్తి చేస్తోందని అన్నారు. భక్తుల త్యాగాన్ని గుర్తిస్తూ, రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించామని తెలిపారు. రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ, ఆధునిక లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇకపై రాజన్న ఆలయం అభివృద్ధికి 76 కోట్లతో మొదటి దశ పనులు, 35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణం త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. "వేములవాడ పట్టణం, రాజన్న ఆలయం రెండింటినీ సమాంతరంగా అభివృద్ధి చేస్తూ, వేములవాడను టెంపుల్ సిటీగా తీర్చిదిద్దుతాం" అని ఆయన హామీ ఇచ్చారు

# శివారు ప్రాంతాలు, మున్సిపాలిటీ విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి రెడ్డి

గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని శివారు ప్రాంతాలు

ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి దశలవారీగా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని 14వ వార్డు స్నేహ నగర్ కాలనీలో పర్యటించిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పోతు భాస్కర్ మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శివారు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా వర్షం నీరు ఖాళీ స్థలాలలో నిల్చుడటం వలన దోమలు వస్తుండటంతో, పిల్లలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మెయిన్ సమస్యను కు పరిష్కరిస్తానని, తాత్కాలికంగా నీటి నిలువ ఉండకుండా ఇరిగేషన్ వారితో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని తెలిపారు. ఖాళీ స్థలం యజమానులకు సమాచారం ఇచ్చి నీళ్లు నిలువ ఉండకుండా శుభ్రం చేసుకోవాలి తెలిపారు. స్నేహ నగర్ కాలనీ వాసుల సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పి ఎం జి యువసేన ఆధ్వర్యంలో పబ్బ ఆరాధ్య గుప్త జన్మదిన వేడుక!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండలఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా కుమార్తె పబ్బ ఆరాధ్య గుప్తా జన్మదినం సందర్భంగా పి ఎం జి యువసేన ఆధ్వర్యంలో శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో మరియు ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం పబ్బమహేష్ గుప్తా యువసేన కార్యాలయంలో పీఎంజి యువసేన సభ్యుల అందరి సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా పీఎంజి యువసేన సభ్యులు మాట్లాడుతూ శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దయతో ఉమామహేశ్వరి దేవుని ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య ముదిరాజ్, గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ వెంకట్రావమ్మ మృతి పట్ల ఎంపీ నామ సంతాపం



**అక్షర విజేత ఖమ్మం:-** ఎర్రుపాలెం మండలం, సఖినవీడు గ్రామ మాజీ సర్పంచ్ సూరనేని వెంకట్రావమ్మ ఆదివారం ఉదయం కన్నుమూశారు. ఆమె మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే వారి భర్త, మాజీ వైస్ ఎంపీపీ రామకోటేశ్వరరావుకు నామ ఫోన్ చేసి పరామర్శించారు. గ్రామ అభివృద్ధి కోసం సూరనేని వెంకటరావమ్మ చేసిన కృషి, సామాజిక సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె మరణం గ్రామానికి, కుటుంబ సభ్యులకు తీరని లోటు అని నామ పేర్కొన్నారు. ఈ సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో పేరుకుపోయిన ప్రజా సమస్యలు..

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి.

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు పెరిగిపోతున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్ డిమాండ్ చేశారు. ఆదివారం సీతారాంపురంలోని25వ వార్డులో జరిగినసిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో రోడ్లను విచ్చల విడిగా తువ్వినారని వాటిపై వెంటనే సిసి రోడ్లు నిర్మించాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం వార్డుల విభజన శాస్త్రీయ పద్ధతులలో ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే వార్డులను శాస్త్రీయ పద్ధతులలో ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీకి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని సమస్యలను ఎవరికి చెప్పాలో అర్థం గాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. షేక్ సైదులు అధ్యక్షతన జరిగినఈ సమావేశంలో సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్, మామిడి పుల్లయ్య, కప్పల సత్యం, భాగ్యమ్మ,వట్టే ఎర్రయ్య, శశిరేఖ, పిట్టల రాణి, జయమ్మ, ఎల్లమ్మ, నాయకులు మల్లయ్య, బుద్ధ సంతోష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# వారెవ్వా ఎంత గొప్ప మార్పు తెచ్చింది కాంగ్రెస్ సర్కార్ అంటున్న రైతన్నలు.!








## రైతులము పొలం చూసుకోవాలా రోడ్డెక్కాలా !!

**అక్షర విజేత ,శివంపేట :** వరి పంటలకు యూరియా వేస్తేనే పంటలు దిగుబడులకు భరోసాలు.. ప్రాణం పెట్టి పంటలను పండించడానికి అష్ట కష్టాలు పడుతున్న భూమిపుత్రులు ఇప్పుడు రోడ్లపై, యూరియా దుకాణాల ముందు బారులు తీరి యూరియా కోసం ఎదురుచూస్తున్న పరిస్థితులు. ఇల్లు వదిలి పొలం వదిలి యూరియా కోసం చలిని వానను ఆకలిని లెక్కచేయకుండా గంటల తరబడి ఒక యూరియా బస్తా అయినా లభిస్తుందననే గంపెడు ఆశతో రైతులు రోడ్డున పడ్డారు. శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఫర్టిలైజర్ షాప్ ముందు ఆదివారం సుమారు కిలోమీటర్ మేర చెప్పులను వరసలో పెట్టి యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతుల దుస్థితి యూరియా కొరతను రైతుల వ్యా దను ప్రతిబింబిస్తుంది. పంటలు మొలకెత్తుతున్న దశలో యూరియా వేయడం అనివర్యం. ఈ క్రమంలో నెల నుంచి రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో యూరియా అవసరం మరింత పెరిగింది. దీంతో గత వారం నుంచి రైతులు క్యూలో నిలబడుతున్నారు. శివంపేట ప్రాథమిక సహకార సంఘం కార్యాలయమునకు యూరియా లారీ వస్తుందని సమాచారం రైతులకు అందింది. వెంటనే మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఆదివారం తెల్లవారుజామున 5 గంటల నుంచి కార్యాలయంముందు బారులు తీరారు. గంటలు గడిచినప్పటికీ యూరియా రాకపోవడంతో చెప్పులను వరుసగా ఏర్పాటు చేసి పక్కకు నిలుచున్నారు. క్రమక్రమంగా చెప్పుల వరుస కిలోమీటర్ వరకు సాగింది. చివరకి బస్తాల యూరియా లారీ వచ్చింది. వ్యవసాయ అధికారులు యూరియా పంపిణీ పక్కాగా జరగడానికి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు రక్షణగా పోలీసులు నిలబడ్డారు. వ్యవసాయ అధికారులు మరియు ప్రాథమిక వ్యవసాయక సహకార సంఘం సిబ్బంది.ఒక్కొక్క రైతుకు ఒక్క బస్తా తీసుకోవడానికి టోకెన్లు అందించారు. ఒక లారీబస్తాల యూరియా మాకు అందుతుందో లేదో అని నిరాశగా ఎదురు చూశారు. అక్కడ ఉన్న రైతులు కొంతమంది మాట్లాడుతూ 15 రోజుల నుంచి యూరియా కోసం మండలంలోని ప్రాథమిక సహకార సంఘానికి రావడం జరిగింది కానీ నాకు ఒక బస్తా కూడా యూరియా దొరకలేదు అని అన్నారు. యూరియా వస్తుందని తెలిసి మబ్బుల్ని వచ్చి కూసుంటే టోకెన్ దొరికింది కానీ యూరియా బస్తా దొరకలేదు. గింత గోస నేను ఎప్పుడు చూడలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వాళ్లు గిప్పుడు యూరియా ఇవ్వకపోతే పంటలు ఆగమయితాయి దిగుబడి తక్కువగా వస్తుందని రైతులు నిరాశగా అన్నారు. ప్రభుత్వం ఎట్లైనా చేసి రైతులకు యూరియా అందేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రైతులకు యూరియా కష్టాలు

కొరత లేకుండా యూరియా ను రైతులకు అందించాలి.

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ,సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ప్రభుత్వానికి డిమాండ్.



**అక్షర విజేత వైరా:-** సిపిఎం వైరా మండల కమిటీ సభ్యులు మరియు గ్రామ శాఖ కార్యదర్శిల సంయుక్త సమావేశం మాగంటి తిరుమలరావు అధ్యక్షతన ఆదివారం సిపిఎం కార్యాలయం బోడెపూడి భవన్ నందు జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ , వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. ఉదయం నుండి సాయంకాలం వరకు యూరియా కోసం ముమ్మరంగా పొలం పనులుఉన్నాయని పనులు వదులుకొని యూరియా కోసం క్యూలో నిలబడ్డా గాని యూరియా దొరకడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వైరా మండలంలో వైరా ప్రాజెక్టు ప్రాజెక్టు కింద వరి సాగు ఎక్కువగా ఉందని వరి పంటకు మొదటి రెండు ద పాలు యూరియా అవసరం ఎక్కువగా ఉంటుందని అవసరానికి సరిపడా యూరియాను రైతులకు వెంటనే అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా వ్యవసాయ అవసరాలకు సరిపడా యూరియాను రైతులకు అందించడంలో వారు విఫలం చెందారని అన్నారు. ఎప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియాను వెంటనే అందించాలని వారు కోరారు. అదేవిధంగా మండలంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు రాజకీయాలకు అతీతంగా మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమస్యలపై సర్వే చేయడం జరిగిందని ఈ సర్వేలో ఇందిరఇళ్ల, డ్రైనేజీ పారిశుద్ధ్య సమస్యలు , మిషన్ భగీరథ మంచినీరు వారం రోజులుగా సరఫరా కానందున తీవ్ర మంచినీటి సమస్య ఉందని అన్నారు. మరెన్నో సమస్యలు సర్వేలో వెలుగులోకి వచ్చాయని ఈ సమస్యల పరిష్కారం ప్రభుత్వం వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, మండల కమిటీ సభ్యులు మేడా శరాబంది, బాజోజి రమణ, అమర్ నేని వెంకటేశ్వరరావు, బాణాల వెంకట్రావమ్మ, శీలం వెంకటరెడ్డి, కారుమంచి జయరావు, శాఖా కార్యదర్శులు బాణాల కృష్ణమాచారి, తాళ్లూరి నాగేశ్వరరావు, వెంపటి రాజా, గరిడేపల్లి సుబ్బారావు, షేక్ కాజా, నర్వ లేని చిన్న సత్యనారాయణ తాళ్లూరి నాగేశ్వరావు, షేక్ కాశీం,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కుల సాధనకు సెప్టెంబర్ 1న విద్రోహ దినంగా జరుపుకోవాలి

రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఉద్యోగుల హక్కుల సాధన కొరకై జంగ్ సైరన్ మోగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అందుకు ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా భావించి, ఆరోజు ఆయా జిల్లాల ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లోని జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు, నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని, అనంతరం హైదరాబాద్ లలిత కళాతోరణం నందు రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిపిఎస్ అంతం కొరకు ఏర్పాటుచేసిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తరలి రావాలని రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ కోరారు. ఆదివారం భీంగల్ యూనిట్ కార్యవర్గ సమావేశము ఆర్మూర్ యూనిట్ కార్యాలయం నందు, ఇరు యూనిట్ల అధ్యక్షులు ప్రవీణ్ రాజ్, సృజన్ కుమార్ అధ్యక్షతన, నిర్వహించిన ఉమ్మడి యూనిట్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరు కాగా, ముఖ్య అతిథుల సమక్షంలో ఇరు యూనిట్ల కార్యవర్గ సభ్యులు అధ్యక్ష, కార్యదర్శులు హాజరై ఎజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధన కొరకై రాష్ట్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరిపినప్పటికీ సమస్యల పరిష్కారానికి ఏర్పడినటువంటి జాప్యం, అనిచ్చితిని తొలగించుటకు 206 సంఘాల భాగస్వామ్య సంఘాలతో ఏర్పడిన ఉద్యోగ జేఏసి సమక్షంలో 19న టీఎన్జీవో కేంద్ర కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నందు అఖిలభారత ఉద్యోగుల సమైక్య జాతీయ అధ్యక్షులు, ఎంప్లాయిస్ జెఎసి రాష్ట్ర చైర్మన్ హాజరవుతారని తెలిపారు. అనంతరం హైదరాబాద్ లలిత కళాతోరణం నందు రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిపిఎస్ అంతం కొరకు ఏర్పాటుచేసిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తరలి రావాలని జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ కోరారు. ఉద్యోగుల హక్కుల సాధన కొరకు జిల్లాల పర్యటనలో భాగంగా బస్సు యాత్ర గా సెప్టెంబర్ 11వ తేదీన జిల్లా కేంద్రానికి విచ్చేయుచున్న జేఏసీ రాష్ట్ర నాయకులను సాధారణ ఆహ్వానించి, అనంతరం ఎంప్లాయిస్ జేఏసీ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభకు ప్రతి ఉద్యోగి ఉద్యమ కార్యాచరణను అమలు చేయుటకు కార్యోన్ముఖులై ఉద్యోగుల హక్కుల సాధనకై పోరాడదాంని ఉద్యోగులను సమాయత్తపరిచారు. అనంతరం ఇరు యూనిట్ల పక్షాన ముఖ్య అతిథులను సన్మానించారు. ఈ సమావేశంలో మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్ ఎం హుస్సేని (ముజీబ్), ఇతర రాష్ట్ర జెఏసి నాయకుల సమక్షంలో రాష్ట్ర జేఏసీ సమావేశం నందు సుదీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం ఉద్యోగుల హక్కుల సాధన కొరకు జిల్లాల పర్యటనలో భాగంగా బస్సు యాత్ర గా సెప్టెంబర్ 11వ తేదీన జిల్లా కేంద్రానికి విచ్చేయుచున్నజేఏసీ రాష్ట్ర నాయకులను సాధారణ ఆహ్వానించి, అనంతరం ఎంప్లాయిస్ జేఏసీ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో, నిర్వహించ తలపెట్టిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభకు ప్రతి ఉద్యోగి ఉద్యమ కార్యాచరణను అమలు చేయుటకు కార్యోన్ముఖులై ఉద్యోగుల హక్కుల సాధనకై పోరాడదామని అందరూ తరలిరావాలని కోరారు. సమావేశానంతరం ఇరు యూనిట్ల పక్షాన ముఖ్య అతిథులను సన్మానించి, ధన్యవాదాలు తెలిపి, రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు జిల్లా నాయకత్వం చేపట్టబోయే ఇట్టి ఉద్యమ కార్యాచరణకు మేము సైతం ముందుంటామని చేయి,చేయి కలిపి ఆవాజ్ దియో హమ్ ఏక్ హై ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలతో సమావేశ మందిరాన్ని ఇరు యూనిట్ల అధ్యక్ష కార్యవర్గ బృందం హోరెత్తించారు. ఈ సమావేశానికి టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, ఎస్ ఆర్ ఎస్ పి యూనిట్ కార్యదర్శి సాయి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, ఇరు యూనిట్ల కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# దిమ్మదుర్తి లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు...



**అక్షరవిజేత మామడ:** మండలంలోని దిమ్మదుర్తి గ్రామంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సబ్బండ వర్గాలకు కృషి చేసిన వ్యక్తి సర్వాయి పాపన్న అని, ఆయన జీవిత చరిత్ర నేటి సమాజానికి ఆదర్శమని గౌడ సంఘ నాయకులు అన్నారు. పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు సురేందర్ గౌడ్, గంగా గౌడ్, రమణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చిన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పారిశుద్ధ్యం పడ కేసింది




డెంగ్యూతో మరణించిన మహేష్, శ్రావణ్ మరణాలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే.

ప్రభుత్వ వైఫల్యం వల్లే గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది.

గ్రామపంచాయతీలో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి డబ్బులు లేవు.

ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవు. చెత్త సేకరణ చేసే దిక్కులేదు.లి

ముఖ్యమంత్రి ఒకనాడు అయినా పారిశుధ్యంపై సమీక్ష చేయలేదు.

విష జ్వరాల బారిన పడి ప్రజలు లక్షల రూపాయలు అప్పుల పాలవుతున్నారు.

ప్రభుత్వ ఇంటిలిజెన్స్ వ్యవస్థ వైఫల్యం చెందింది.

గ్రామాల్లో యూరియా నిల్లు. బెల్టు షాపుల ద్వారా మందు ఫుల్లు.

మాజీ మంత్రి హరీష్ రావు.

**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఇద్దరు యువకులు డెంగ్యూతో మరణించిన నేపథ్యంలో వారి కుటుంబాలను మాజీ మంత్రి హరీష్ రావు. పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ తిమ్మాపూర్ గ్రామంలో కొతం మహేష్ 34 సంవత్సరాలు న్యాయని శ్రావణ్ కుమార్ 16 సంవత్సరాలు డెంగ్యూతో మరణించడం బాధాకరం.ఈ గ్రామంలో దాదాపు 60 కుటుంబాలు డెంగ్యూతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.అనేక మంది ప్రైవేట్ ఆస్పత్రిలో డబ్బులు పెట్టి వైద్యం చేసుకునే పరిస్థితి వచ్చింది. కేసీఆర్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి కార్యక్రమం చేసి ఊరురా ట్రాక్టర్ ట్రాలీ ఇచ్చి ప్రతి నెల గ్రామపంచాయతీకి నిధులు ఇచ్చేది.నేడు పంచాయతీ సెక్రెటరీలు అప్పుల పాలై సమ్మె ప్రకటించే పరిస్థితి వచ్చింది. గ్రామపంచాయతీ వర్కర్లకు జీతాలు రావడం లేదు. గ్రామ పంచాయతీలో దోమలకు స్ప్రే చేద్దామన్నా బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నా డబ్బులు లేవు. ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవు.చెత్త సేకరణ జరగడం లేదు. గ్రామాలంతా అయోమయం గందరగోళం అయిపోయాయి. ఊర్లకు ఊర్లు మంచాన పడుతున్నాయి. వైరల్ ఫీవర్ లకే అప్పుల పాలయి లక్షల రూపాయలను ప్రజలు ఖర్చు చేసే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పోయి వైద్యం కరువైపోయి ప్రైవేట్ లో లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ చేతలు తక్కువ ఎక్కడైనా ముఖ్యమంత్రి పర్యటించారా కనీసం పారిశుద్ధ్యంపై సమీక్ష నిర్వహించారా అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దోమలు రాకుండా రాష్ట్రమంతా స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. కాంగ్రెస్ ప్రభుత్వం లో పల్లెల్లో ప్రజలు హాస్టళ్లలో విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారు. రైతులు రోడ్లపై పడ్డారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే మేల్కొని గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలి. గ్రామపంచాయతీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి విష జ్వరాలు రాకుండా కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పట్టణాల్లో, గ్రామాల్లో కనీసం మోరీలు బాగుచేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. గ్రామ పంచాయతీల నిర్వహణపై చర్చకు ప్రభుత్వం సిద్ధమా అని నేను అడుగుతున్నాను.కేసీఆర్ ఉన్నప్పుడు నెలకి 300 కోట్లు గ్రామపంచాయతీలకు ఇచ్చేవారు. రేవంత్ రెడ్డి కనీసం పది పైసలైన ఇచ్చాడాఅని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.మీ ఇంటలిజెన్స్ నెట్వర్క్ ఏం చేస్తున్నది.ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టడమే తప్ప ప్రజల ఇబ్బందులను మీకు చెప్పడం లేదా నీ పాలన ఎంతసేపు ప్రతిపక్షాలపై కుట్రలు,కేసీఆర్ ని ఇబ్బందులు పెట్టడమే తప్ప నువ్వు చేసింది ఏముంది. యూరియా బస్తాల కోసం రైతులు మబ్బుల మూడు గంటలకు క్యూ లో నిలబడే పరిస్థితి వచ్చింది.యూరియా బస్తాలు దొరకడం లేదు కానీ ఏ ఊరికి పోయినా బెల్ట్ షాపులు మస్తు ఉన్నాయి. మందు మాత్రం ఫుల్లు యూరియా మాత్రం నిల్లు. మండలంకు వైన్ షాపు బార్ షాపు పెడతాడట కానీ దావఖానలో ప్రజలకు మందులు లేవు రైతులకు యూరియా సంచులు లేవు. తులం బంగారం దేవుడెరుగు కానీ యూరియా బస్తాలే బంగారం అయ్యాయి. ఒకప్పుడు కేసీఆర్ ప్రభుత్వంలో 26వేల మెట్రిక్ టన్నుల యూరియాను తెచ్చి స్టాక్ పెట్టాం. ఇప్పుడు కనీసం 3,000 మెట్రిక్ టన్నులు కూడా రాలేదు. కేసీఆర్ ఉన్నప్పుడు ఊరికే లారీలు వచ్చేది. యూరియాని అక్కడే అందించే వాళ్ళం. రేవంత్ పాలన రైతులకు కాలరాత్రులను మిగిల్చింది. యూరియా కోసం జాగారాలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఒక యూరియా బస్తా దొరికితే లాటరీ దొరికినట్టు అనుకునే పరిస్థితి వచ్చింది.డెంగ్యూ తో మరణించిన యువకుల తల్లిదండ్రుల కడుపుకోతకు ఎవరు బాధ్యులు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే యువకులైన మహేష్, శ్రావణ్ చనిపోయారు. శ్రావణ్ మహేష్ మరణాలు ఈ ప్రభుత్వ హత్యలు. ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యం వల్లే చనిపోయారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చెప్పాడు రేవంత్ రెడ్డికి తిట్లు తప్ప పరిపాలన చాతకావడం లేదు అని. తిట్టుడు బందు పెట్టి పాలనపై దృష్టి పెట్టు రేవంత్ రెడ్డి. లేకపోతే జనాలు తిరగబడతారు జాగ్రత్త రేవంత్ సర్కార్ పై హరీష్ రావు ఫైర్ అయ్యారు.రేవంత్ ది అసమర్ధ పాలన అంటూ విమర్శించారు.

# మహమ్మద్ అలీ షబ్బీర్ 45 ఏళ్ల రాజకీయ జీవన ప్రస్థానం - పుస్తక ఆవిష్కరణ

## గాంధీభవన్ లో పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ముఖ్య అతిథులుగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మహమ్మద్ అలీ షబ్బీర్ 45 సంవత్సరాల రాజకీయ జీవన ప్రస్థానం పుస్తకాన్ని గాంధీభవన్ లో ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ముఖ్య అతిథులుగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కల సమక్షంలో ఈ పుస్తకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్యాబినెట్ మంత్రులు ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకుల మధ్య మొదలైన రాజకీయ ప్రస్థానం ఒకే పార్టీలో 45 సంవత్సరాలు ఎన్ ఎస్ యుఐ యూత్ కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఉమ్మడి రాష్ట్రంలో రెండుసార్లు మంత్రి, ఎంఎల్సిగా, శాసనమండలి ప్రతిపక్ష నేత ప్రభుత్వ సలహాదారుగా నేటి వరకు ప్రయాణం సాగుతోందని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ మార్గదర్శిగా నిలిచిన నేత జీవితాన్ని, ఆయన దూరదృష్టిని ఆవిష్కరించే ఒక ప్రత్యేక పుస్తకం వెలుగులోకి రావడం ఎంతో హర్షణీయమని అన్నారు. షబ్బీర్ అలీ జీవితం, రాజకీయ ప్రయాణం, ఆయన విజనరీ భావనను చక్కగా వివరించేలా ఈ పుస్తకం చదివే ప్రతి పాఠకుడికి ఆయన జీవన గమనం స్పష్టంగా అర్థమయ్యేలా, స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. బాల్యం నుంచి మంత్రి, మండలి ప్రతిపక్ష నాయకుడు, ప్రభుత్వ సలహాదారు, పదవివరకూ %-% పూర్తి కథనం ఎంతోఆసక్తిని కలిగిస్తుందని అన్నారు. షబ్బీర్ అలీ బాల్యం, విద్యాభ్యాసం మొదలుకొని, విద్యార్థి నాయకుడిగా ఆయన పోషించిన పాత్రను ఈ పుస్తకంలో ప్రస్తావించారు. విద్యార్థిగా ఉన్నప్పటికీ, ప్రజల సమస్యల పట్ల చూపిన చొరవను ఫోటోలతో కలిపి వివరించారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సమయంలో ఎదుర్కొన్న కష్టాలు, ఎమ్మెల్యేగా చేసిన సేవలు, మంత్రిగా పోషించిన బాధ్యతలు కూడా ఈ పుస్తకంలో చోటు చేసుకున్నాయి. తొలిసారిగా మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి దాకా ఆయన పోరాటాలు, తన పనితీరుతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన షబ్బీర్అలీ, ఆ దశల్లో ఎలా వ్యవహరించారన్నది ఈ పుస్తకం చెప్పే కథనమని పేర్కొన్నారు. మావోయిస్టుల బాంబుదాడి ఘటన నుంచి ప్రభుత్వ సలహాదారుదాకా ఉగ్రవాయి శివారులో జరిగిన బాంబు దాడి అనంతరం ఆయన చూపిన ధైర్యం, పట్టుదల,ఆయన ప్రజలతో కలిసే తీరు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న విధానం హృదయాన్ని హత్తుకునేలా ఉంటుంది. ఆయన తీసుకున్న విధానాలు, ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేకంగా రైతులకు, లోవోల్టేజ్ సమస్య తీర్చడం వందలాది సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేయడం, సాగునీటి ప్రాజెక్టు కోసం పోరాటం, 110 కిలోమీటర్ల నుండి తాగునీరు అందించి గొంతు నింపడం, యువతకు, మహిళలకు ఎంతో ఉపయోగ పడే ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. కామారెడ్డి అభివృద్ధికై ప్రత్యేక దృష్టితో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరిగే విద్యార్థి పోరుబాట ను జయప్రదం చేయండి

## విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థులు గళం విప్పాలి.

## ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** విద్యారంగ సమస్యల పరిష్కారానికై పిడిఎస్యు అధ్వర్యంలో ఆగష్టు 25నుండి 31వరకు జరిగే విద్యార్థి పోరుబాట లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ గళం విప్పాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ రోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎసు) అధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లెనిన్ నగర్లో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న ,ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నది అన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 7 శాతానికి మించి బడ్జెట్ కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పింది అన్నారు. వెంటనే విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ,28 డిఇఓ పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు.అలాగే విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయి అని అన్నారు. రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికై పిడిఎస్యు అధ్వర్యంలో జరిగే విద్యార్థి పోరు బాట ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు భీమనపల్లి ప్రకాష్, ఐతరాజు నవీన్, ఉత్తరాది నితిన్, పవన్, పేర్ల మనీషా తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ నామ్ చోర్ చేసింది సోనియా కుటుంబం

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాహుల్ గాంధీ ఓటు చోర్ అంటూ డ్రామాలు చేస్తుండని ఓటు చోర్ కాదు అసలు ఇటలీ నుండి వచ్చి గాంధీ పేరును చోర్ చేసింది మీరు కాదా అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాహుల్, ప్రియాంక లు ఎంపిలుగా రేవంత్ ముఖ్యమంత్రిగా గెలిచారు ఓటు చోర్ జరిగి ఉందని కాంగ్రెస్ భావిస్తే తక్షణమే రాజీనామా చేసి గెలిసి వాళ్ళ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు. దేశంలో బిజెపి మోదీ 11 ఏండ్ల సూపరిపాలన భరించలేక రాహుల్ గాంధీ రాష్ట్రంలో ఇచ్చిన గ్యారంటీలు, హామీలు అమలు చేయ చేతకాక రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుతోవ పట్టించడానికి కేంద్ర ప్రభుత్వాన్ని బద్నామ్ చేయాలనీ చూస్తున్నాయని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ఓటు చోర్ అని డ్రామాలు చేస్తుండని ఓటు చోర్ కాదు ఇటలీ నుండి వచ్చి గాంధీ పేరును చోర్ చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. రాహుల్, ప్రియాంక లు ఎంపిలుగా రేవంత్ ముఖ్యమంత్రిగా గెలిసారు ఓటు చోర్ జరిగిఉందని కాంగ్రెస్ భావిస్తే తక్షణమే రాజీనామా చేసి గెలిసి వాళ్ళ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు. మన ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడితే ఎన్నికల ముందు దేశంలోనే అతిపెద్ద కుంభకోణం కాళేశ్వరం అని గగ్గోలు పెట్టి ఇప్పుడు దోషులను ఎందుకు ఇంతవరకు శిక్షించలేదని ప్రశ్నించారు. కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతి నాయకులను కాపాడటానికి రేవంత్ ప్రయత్నం చేస్తున్నాడని తెలంగాణ సమాజానికి అర్థం ఐతుందని అన్నారు. ఫోన్ టాపింగ్, కరెంటు కొనుగోలు కుంభకోణం, కాళేశ్వరం కుంభకోణంలో దోషులను శిక్షించడం ప్రభుత్వానికి చేత కాకపోతే సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేసారు. బీసీ సమాజం పైన తెగ ప్రేమ ఉన్నట్లు నటిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎన్నికలో ఒక బీసీ బిడ్డను ఎందుకు నిలబెట్టలేకపోయిందో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. తెలంగాణలో కొత్తగా మార్వాడి గో బ్యాక్ అని అల్లర్లు చేసే కుట్ర జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే వెనుక కాంగ్రెస్ హస్తం ఉన్నట్లు ప్రజలకు అనుమానం వస్తుందని అన్నారు. హిందువులను విడతీసె కుట్ర జరుగుతుందని దీనికి హిందులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సెక్యూలర్ వాదులకు దమ్ముంటే రోహింగ్యల గో బ్యాక్ కు ఉద్యమం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన విశ్వసం కోల్పోయిన తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధం అవుతున్నారని తెలియజేసారు. బిజెపి కార్యకర్తల్లో, నాయకుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడానికి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు రేపు ఇందూర్ జిల్లాకు విచేస్తున్నారని కావున బిజెపి కార్యకర్త కుటుంబ సభ్యులు అందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పోతంకర్ లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీఏ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం





Daripally Anantha Ramulu College of Engineering & Technology

**అక్షర విజేత ఖమ్మం రూరల్:-** దరిపల్లి అనంత రాములు ఎంబీఏ కళాశాలలో ఎంబీఏ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కిరణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసెట్-2025 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ నెల 25న ప్రారంభమయ్యే వెబ్ ఆప్షన్స్‌లో కళాశాల కోడ్( '%ణూా=జు%)' 'డి ఏ ఆర్ ఈ 'ను మొదటి ప్రాధాన్యతగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 96420 96424, 88866 67138 నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# కామ్రేడ్ చిలుమూల కిషన్ రెడ్డి సేవలు మర్చిపోలేనివి!!





**అక్షర విజేత ,శివంపేట :** చిలుముల సువాసిని రెడ్డి భర్త చిలుముల శేష సాయి రెడ్డి తండ్రి కీర్తిశేషులు చిలుముల కిషన్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. అనంతరం భవన కార్మికులకు బోర్ వేయించారు. గౌతాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చిరస్థాయిగా ఉండే విధంగా వాటర్ ప్లాంట్ ను డొనేట్ చేశారు.కీర్తిశేషులు కిషన్ రెడ్డి జ్ఞాపకార్థం చిరస్థాయిగా ఉండే విధంగా పలు సేవా కార్యక్రమాలు చేశారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి , వైయస్సార్సీపి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ , శివంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ మాజీ జెడ్పిటిసి జంగం వెంకటేష్ , బండారి నగేష్. పెద్ద నరసన్న. బండారి సాయి కిరణ్. కుమ్మరి నాగరాజు. పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు.

# టి జి ఓ భవనం నందు క స్తాల సత్యనారాయణ అధ్యక్షతన జేఏసీ కార్యాచరణ ప్రకటన

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, ఖమ్మం






**అక్షర విజేత ఖమ్మం:-** టీజీవో జిల్లా కార్యవర్గ సమావేశం టీజీవో భవన్ నందు కస్తాల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది.ఈ సమావేశంలోరాష్ట్ర టీ జి జే ఏ సి ప్రకటించిన కార్యచరణ ప్రకారం సెప్టెంబర్ ఒకటవ.తారీఖున పెన్షన్ విద్రోహదినాన్ని నిర్వహించాలని దీనిలో భాగంగా జిల్లా ఐడిఓసి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నల్ల బ్యాడ్జీలు నల్ల డ్రస్సులతో నిరసన కార్యక్రమా లను నిర్వహించాలని, అనంతరం హైదరాబాదులో పబ్లిక్.గార్డెన్లో జరిగే కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని... అదేవిధంగా సెప్టెంబర్ 18 వ తారీకున ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగే బస్సు యాత్రలలో ఉద్యోగులు అత్యధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని.అదేవిధంగా అక్టోబర్ 12 న జరిగే చలోహైదరాబాద్. కార్యక్రమంలో సకల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తీర్మానించడం జరిగింది. ఈ నెలలో టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ .మరియు కార్యవర్గ సభ్యుల పదవీ విరమణ గురించి చర్చించడమైనది. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కు వారు చేసిన కృషి ఉన్నతమైనదని వారి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది పీజీ హైట్స్ లో గెజిటెడ్ అధికారుల భాగస్వామ్యానికి అందరూ కృషి చేయాలని నిర్ణయించడమైనది. ఈ సమావేశానికి కార్యదర్శి మోదుగు వేలాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి శ్రీనివాస్ అసోసియేట్ అధ్యక్షులు, కొండపల్లి శేష ప్రసాద్ ట్రెజరర్ , టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రెటరీ డాక్టర్ పి విజయ్ కుమార్, టీజీవో మహిళా అధ్యక్షురాలు, . జి . ఉషశ్రీ కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్ పుష్పరాజ్ వై మంజుల, తమ్మిశెట్టి శ్రీనివాస్, గోపాలకృష్ణ, కనపర్తి వెంకటేశ్వర్లు, జి రమేష్, మోదుగు వెంకటేశ్వర్లు, తాజుద్దీన్, చంద్రకళ, ఎస్ నరేందర్ రావు తదితరులు హాజరైనారు .

# బిఆర్ఎస్ గ్రామ సన్నాహక సమావేశాలు




**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** బిఆర్ఎస్ గ్రామ సన్నాహక సమావేశాలు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారంమండల అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పరకాల మండలంలోని లక్ష్మీపురం, వెంకటాపురం, హైబోత్ పల్లి గ్రామాలలో బిఆర్ఎస్ సమన్వయ కమిటీ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజలలో బిఆర్ఎస్ కున్న అభిమానాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి మనలో మనకు పోటీ లేకుండా ఒకరిని ఏకగ్రీవంగా ఎన్నుకొని అతడికి ప్రతి ఒక్కరం సహకరించాలని పేర్కొన్నారు. అదేవిధంగా లక్ష్మీపురంలో యువ నాయకుడు పల్లె బోయిన రాజును గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టాలని తీర్మానించారు. యువ నాయకుడిని సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించడంతో మండల యూత్ అధ్యక్షుడు సనత్ కుమార్ పటేల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పరకాల పిఎసిఎస్ చైర్మన్ నాగయ్య, సమన్వయ కమిటీ సభ్యులు ఆముదలపెల్లి పెల్లి అశోక్ , గురిజపల్లి ప్రకాష్ రావు, గంట సమ్మిరెడ్డి ,కోరే రమేష్, రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శాతరాశి సనత్ పటేల్ ,మండల యూత్ ప్రధానకార్యదర్శి పల్లెబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** హిమేశ్వర గణేష్ మండలి వారు పులాంగ్ చౌరస్తాలో నిర్వహించిన గణపతి ఆగమానం కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బ్రిటిష్ పాలకుల బానిస సంకెళ్లు తెంచడానికి హిందువులు అంత ఏకం కావాలని, భారతీయుల్లో జాతీయ వాదాన్ని రగిలించడానికి ఆనాడు బలగంగాధర్ తిలక్ వినాయకచవితిని ప్రారంభించడం జరిగిందని అన్నారు. అనంతరం మొఘలుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హిందూ ధర్మాన్ని రక్షించడానికి హిందువులను ఒకటి చేయడానికి ఛత్రపతి శివాజీ మహారాజ్ గణపతి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారాని పేర్కొన్నారు. బలగంగాధర్ తిలక్ అయినా ఛత్రపతి శివాజీ మహారాజ్ కోరుకున్నట్లుగా హిందువులు అంత ఒకటి కావాలని,మన దేశం మీద, మన ధర్మం మీద దాడి జరిగితే హిందువులు అంత సంఘటీతంగా ఒక్కటై తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇప్పటికి నిజాం వారసులు కొంత మంది మన ధర్మం పైన, మన గుడుల పైన, మన ఆడబిడ్డల పైన దాడులు చేస్తున్నారని, హిందువులు చూస్తూ ఊరుకోకుండా అందరం ఒక్కటై వారికీ తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. మన ఐక్యత హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయాలను బావి తరాలకు అందించాల్సిన బాధ్యత యువతపైన ఉందన్నారు కాబట్టి మన పండుగలను భక్తి శ్రద్దలతో నియమనిష్ఠలతో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేసారు. గణపతి ప్రతిష్టపన నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మండపం నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ఇందూరు సుధా, మఠం పవన్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ, గణేష్ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ఎ రాష్ట్ర కమిటీ కార్యవర్గం ఎన్నిక




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (టిఎస్ఎ) రాష్ట్ర కమిటీని నిజామాబాద్ నగరంల రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల రాష్ట్ర కార్యకర్తల, నాయకుల సమావేశం నిర్వహించి రాష్ట్ర కమిటీని 21మందితో ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన కిరణ్ కుమార్ (నిజామాబాద్) తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అల్లి సాగర్ (వరంగల్), రాష్ట్ర ఉపాధ్యక్షునిగా క్రాంతి కుమార్ ( కరీంనగర్) , రాష్ట్ర సహాయ కార్యదర్శి, జ్వాల (నిజామాబాద్), రాష్ట్ర కోశాధికారిగా శేఖర్ , రాష్ట్ర కమిటీ సభ్యులుగా ప్రశాంత్, రాజు (మంచిర్యాల), వెంకటేష్ (కరీంనగర్), శ్యామ్ (ములుగు), కుమార్ (ఖమ్మం) మేఘన, మౌనిక, అపూర్వ (నిజామాబాద్) కార్తీక్ (హుస్నాబాద్), గణేష్ (భద్రాద్రి కొత్తగూడెం), అజయ్ ,గణేష్ (మెదక్), వరుణ్ , అన్వేష్ (హైదరాబాద్), నరేష్ (పెద్దపల్లి)తో కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.



**అక్షర విజేత ఖమ్మం:** సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తో తో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సుధాకర్ రెడ్డి నిబద్ధత క్రమశిక్షణ పట్టుదల గల నాయకుడని విద్యార్థి దశ నుండే ప్రజా సంక్షేమం కోసం పరితపించిన యోధుడని అన్నారు. తుది శ్వాస వరకు విలువలకు కట్టుబడి జీవించిన మహానీయుడని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని శోకతప్త హృదయంతో భగవంతుని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ , పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు,పుచ్చకాయల వీరభద్రం తదితర నాయకులు పాల్గొన్నారు.

# అర్చరీలో బంగారు పథకం సాధించిన క్రీడాకారిణి చికితను అభినందించిన ఈగ సంజీవరెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కెనడాలో జరుగుతున్న అంతర్జాతీయ విలువిద్య పోటీల్లో బంగారు పతకం సాధించిన క్రీడాకారిణి చికితను అర్చరి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి, రాష్ట్ర అర్చరి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ లు అభినందించారు. తెలంగాణలోని కరీంనగర్ కు చెందినటువంటి చికిత అండర్- 21 కాంపౌండ్ విభాగంలొ బంగారు పథకం సాధించడం పట్ల అభినందనలు తెలియజేస్తూ ఆమె మునుముందు భారతదేశ తరపున పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. అలాగే కోచ్ క్రాంతి కుమార్ కు కూడా అభినందనలు తెలిపారు. చికితకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తరపున తెలంగాణ అర్చరి అసోసియేషన్ నుండి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని వారు తెలిపారు.

# నిబద్ధతతో పనిచేసే నాయకుడు సురవరం

## సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళి.

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం సురవరం సుధాకర్ రెడ్డి కి భౌతికఖాయం వద్ద నివాళు లు అర్పించారు హైదరాబాద్ హిమయత్ నగర్ లో మఖ్దుమ్ భవన్ లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయం వద్ద వారు పుష్పాంజలి ఘటించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నిబద్ధతతో పనిచేసే నాయకులు కొందరే ఉంటారని అలాంటి నిబద్ధతగల నాయకులలో ఒకడైన సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.

# ఉమ్మడి జిల్లాకు రెండు సీఓఈ మైనార్టీ కళాశాలలు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధది :** మైనారిటీ గురుకులాల విద్యాసంస్థలు(టెమ్రిస్) ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ (సీఓఈ) కళాశాలలు రెండు మంజూరయ్యాయి. ఈ మేరకు టెమ్రిస్ సెక్రటరీ షఫియుల్లా ఉత్తర్వులు జారీచే శారు. సీఓఈ కళాశాలల్లో నాగారంలో బాలుర, బాలికల కోసం ధర్మపురి హిల్స్ లో గల మదీనా ఈద్గాలోగల గర్ల్స్ 3 లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టెమ్రిస్ ఉమ్మడి జిల్లా ఆర్ ఎల్ సి బషీర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా మైనారిటీ కేటగిరీకి చెందిన (ముస్లింలు, క్రిస్టియన్లు, పార్శీలు, జైనులు, సిక్కులు) వారితోపాటు నాన్ మైనారిటీ కోటా కింద (ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ) అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు అర్హులన్నారు. దరఖాస్తులు సమర్పించడానికి ఈనెల 29 వరకు గడువు ఉందన్నారు. మరిన్ని వివరాలకు మైనారిటీ గురుకులాల ప్రిన్సిపాల్ సయ్యద్ హైదర్ 8985783112, ఆయేషా 8555030851 ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయాధికారి కార్యాలయం లేదా 9849419469 నంబర్లలో సంప్రదించాలన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:** ఆర్య వైశ్యులు అంటేనే సమాజంలో సేవకు మారు పేరుగా నిలిచిన ఆర్యవైశ్యులు రాజకీయంగా కూడా తమ సత్తాను చాటుకుని చట్టసభల్లోనూ ప్రజాప్రతినిధులుగా ఎదగాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్లో మహాలక్ష్మి నగర్ వాసవి హై స్కూల్ బెల్దే భవన్ లో నిర్వహించిన వాసవి యువజన సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పెద్దలు, అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్మెల్యేను ఘన స్వాగతం పలికి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు ఆర్య వైశ్యులు అంటేనే సమాజంలో సేవకు మారు పేరుగా అన్నదాన కార్యక్రమాల నుండి విద్య, వైద్యం, ఆధ్యాత్మికంగా అన్ని రంగాలలో సేవలందించడంలో ముందుంటారన్నారు. సంపద సృష్టించడంలోకూడా ముందుంటూ 80 శాతం పన్నులను ప్రభుత్వలకు చెల్లిస్తున్నారని, ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల్లో కూడా మన సేవ ఉన్నందుకు గర్వాంగా ఉందన్నారు. అన్ని రంగాలలో ముందున్న మనం ఒక రాజకీయ రంగంలో వెనుకపడిపోతున్నామని, రాజకీయంగా కూడా ఆర్యవైశ్యులు ఎదగాలి ప్రభుత్వ ఏర్పాటులో మనం కీలక పాత్ర పోషించాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 76 ఏళు ్ళ అయినా అగ్రవర్ణాల పేదల అభివృద్ధి గురించి ఏ నాయకుడు ఆలోచించలేదని బిజెపి మోదీ గారు అధికారంలోకి వచ్చాక అగ్రవర్ణంలో ఉన్న పేదల గురించి ఆలోచించి ఈడబ్బుఎస్ రిజర్వేషన్ 10శాతం కల్పించిన ఘనత మోదీకే బిజెపి పార్టీకి దక్కుతుందని అన్నారు. యువజన సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైన వారందరిని అభినందిస్తూ ఈ గెలుపుతో తమ బాధ్యత మరింత పెరిగిందనే విషయం నూతన అధ్యక్ష, కార్యవర్గం గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సంఘ అభివృద్ధిలో కృషి చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా నూతనంగా ఎన్నికైన యువజన సంఘంలో అధ్యక్షుడిగా తోడుపునూరి అంజయ్య గుప్తా, ప్రధాన కార్యదర్శి కొండ నర్సింగ్ రావు గుప్తా, కోశాధికారి పసుపునూరి రఘునాథ్ గుప్తా, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతుల పంపిణిలో రామకోటి రామరాజు కృషి అమోఘం

## 21 సంవత్సరాల నుండి పంపిణి రామకోటి సంస్థ ఘనత

## మట్టి గణపతులనే వాడాలని కరపత్రాలు ఆవిష్కరణ

## నాడు 20 నుండి నేడు 2000 గణపతుల పంపిణి అమోఘం

## మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి




**అక్షర విజేత గజ్వేల్:** మట్టి గణపతులనే వాడాలని గత 21 సంవత్సరాలనుండి ప్రచారాన్ని నిర్వహించి గణపతులను అందజేస్తున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు. ఆదివారం రోజు మట్టి గణపతులకు సంబంధించిన కరపత్రాలను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టరప్ ప్యారీస్ గణపతుల వల్ల జీవరాసులకు హాని కల్గుతుందన్నారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గత 21 సంవత్సరాలనుండి మట్టి గణపతులను భక్తులకు అందించడం అన్నది అయన అపారమైన భక్తి అమోఘం అన్నారు. గజ్వేల్ లో ఎవరు పంపిణి చేయని సమయంలోనే రామకోటి రామరాజు పంపిణి చేశారన్నారు. మొదటిగా నాడు 20 గణపతుల నుండి మొదలు కొని నేడు 2000 మట్టి గణపతులను అందిస్తున్నాడంటే ఆయన నిస్వార్ధ రామభక్తి అభినందనీయమని మాటలకు అందనిదన్నారు. రాముని కోసమే జీవితాన్ని అంకితం చేసి నేడు మరో రామదాసుగా ప్రజలు నాలుకల్లో నిలిచారన్నారు. 500కోట్ల రామనామాలను పూర్తి చేయించి 1000కోట్లకు శ్రీకారం చుట్టడం భక్తి రంగానికే గర్వకారణం అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ భగవంతుని సేవలో ప్రతిరోజు గడపడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే అతని తపన ఆరాటం 21 సంవత్సరాలనుండి మట్టి విగ్రహాల పంపిణిలో కనబడుతుందన్నారు. సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ ఎన్నో ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తుల్లో చైతన్యాన్ని తీసుకురావడం రామకోటి రామరాజుకె సాధ్యం అన్నారు. మట్టి విగ్రహాలను 21 సంవత్సరాలనుండి ఉచితంగా పంపిణి చేయడం అన్నది రామ భక్తికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ కనకాచారి, రాళ్లబండి లక్ష్మణ్ చారి, నిమ్మ రమేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలి

## వైద్య విషయంలో ప్రజలు నిర్లక్ష్యం వహించవద్దు

## జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**అక్షర విజేత గజ్వేల్ :** తిమ్మపూర్ గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి ఫీవర్ వచ్చిన వారికి డెంగ్యూ పరీక్ష నిర్వహించాలని వైద్యాధికారులకు గ్రామస్తులు అధికారులు తెలియజేసినట్లు పారిశుధ్య కార్యక్రమాలు అలాగే వైద్య సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. ఆదివారం జగదేవ్ పూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్, వైద్య, గ్రామపంచాయతీ ఇతర అధికారులతో కలిసి డెంగ్యూ నివారణ చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలో ఫీవర్ సర్వే,డెంగ్యూ పరీక్షలు నిర్వహించే హెల్త్ క్యాంపును పరీక్షించి గ్రామం మొత్తం ఫీవర్ సర్వే నిర్వహించాలని ఫీవర్ ఏలాంటి సిమ్టమ్స్ ఉన్న డెంగ్యూ పరీక్ష నిర్వహించి వెంటనే టీ హబ్కు పంపించి రిజల్ట్ తీసుకోవాలని వైద్య అధికారులకు ఆదేశించారు. ప్రతి ఇంటికి తిరిగి నీటి నిల్వలు ఉండకుండా బయట చెత్తాచెదారం టైర్లు ఇతర పాత్రల్లో నీరు చేరి అందులో దోమలు లార్వా అధిక మొత్తంలో దోమల వలన రోగాల బారిన పడకుండా గ్రామపంచాయతీ అధికారులు ప్రజల్లో అవేర్నెస్ కల్పించాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో అసాధారణ వైద్యం చేస్తున్న అర్ఎంపి రమేశ్ క్లినిక్ సీజ్ చేయాలనీ అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిఎం అండ్ హెచ్ఓ ను ఆదేశించారు. డెంగ్యూ బారిన పడి మరణించిన శ్రావణ్, మహేష్ గృహాలకు వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇతర కుటుంబ సభ్యులకు ఎలాంటి సింటమ్స్ ఉన్న తెలపాలని వైద్య విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో ని డెంగ్యూ లక్షణాలు ఉండి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని సైతం ఎల్లప్పుడూ మానిటరింగ్ చేయాలని వారి కుటుంబ సభ్యులను సైతం పరీక్షల నిర్వహించాలని వైద్యాధికారులకు తెలిపారు. రోడ్ల వెంబడి వర్షపు నీరు నిల్వ ఉండకుండా, డ్రైనేజీలలో క్లీన్ చేయాలని తరచూ డ్రైడే పాటించాలని ఫగింగ్, బ్లీచింగ్ చేయాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ప్రతి ఇంట్లో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎలాంటి సింటమ్స్ కనిపించిన వెంటనే అధికారులకు తెలుపాలని ఆర్ఎంపీల వద్దకు వెళ్లి వైద్యం చేయించుకోవద్దని ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, రోజు కాచి చల్లార్చిన నీటిని తాగాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే జిల్లా ప్రజలు జలుబు, దగ్గు, జ్వరం బారినా పడిన వారు ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యం చేయించుకోవాలని డెంగ్యూ మహమ్మారిని తరిమి వేయడానికి వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిపిఓ దేవకిదేవి, డిఎం అండ్ హెచ్ఓ ధనరాజ్, ఎంపీడీవో రామ్ రెడ్డి ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# నాటి రోజులను మళ్లీ తెస్తామని చెప్పి మరి... కాంగ్రెస్ పార్టీ దాని నిజం చేసింది.!

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.!!




**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని మబ్బుల నుంచి యూరియా కోసం ఇటుకలు, క్యూ లైన్ లో పెట్టి అనేక ఇబ్బందులు పడుతున్న విషయం ను స్థానిక రైతుల ద్వారా తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శివంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం వద్దకు చేరుకున్నారు. రైతులతో మాట్లాడుతూ నాటి రోజులను మళ్లీ తెస్తామని చెప్పి మరి కాంగ్రెస్ పార్టీ దాన్ని నిజం చేసిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. అనంతరం రైతులతో కలిసి అక్కడే నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై శివంపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల సహకారంతో ప్రధాన రహదారిపై ధర్నా ను చేపట్టారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక రైతుకు ఒక యూరియా సంచి ఇస్తే పంట దిగుబడి ఏ విధంగా వస్తుందని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో రైతులకు సరియైన సమయానికి ఎరువులు యూరియాను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేక కేంద్ర ప్రభుత్వం మీద నెట్టివేయడం బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం మీద నెట్టివేయడం వారికి పరిపాటిగా మారిపోయిందన్నారు. అంతకుముందు అధికారులతో మాట్లాడి మరో రెండు లారీలలోడ్ల యూరియా ను అందుబాటులోకి తీసుకురావాలని లేని పక్షంలో యూరియా వచ్చేవరకు రైతుల పక్షాన టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల రైతులు తదితరులు రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ.7 కోట్ల విలువైన ప్రామిసరీ నోట్లు స్వాధీనం



**అక్షర విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్నారనే సమాచారం మేరకు శనివారం సోదాలు నిర్వహించినట్లు సీఐ సత్య నారాయణ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన ఆర్మూర్లో మీడియాతో మాట్లాడారు. అధిక వడ్డీ వసూలు చేస్తున్న వారి నుంచి రూ.13లక్షల 97,600 నగదు, రూ.7 కోట్ల విలువైన ప్రామిసరీ నోట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

# హనుమాన్ ఆలయంలో స్వచ్ఛ కార్యక్రమం



**అక్షర విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్టు కాలనీలోని హనుమాన్ ఆలయంలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఆదివారం ఒక గంట నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా 185 వారం జర్నలిస్టు కాలనీలోని హనుమాన్ ఆలయంలో నిర్వహించిన స్వచ్ఛ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను, చెట్ల కొమ్మలను తొలగించి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎల్టి కుమార్, కొక్కెర భూమన్న, సంస్థ అధ్యక్షులు సుంకె శ్రీనివాస్, సభ్యులు సుంకె నిశాంత్, ప్రశాంత్,వేద రాజ్ కుమార్, గణేష్, ముధుసుధన్, నరేంధర్, బాశెట్టి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నయా ట్రెండ్ సృష్టిస్తున్న మహిళలు.. అదేంటో తెలిస్తే షాక్...



**అక్షర విజేత, నందిపేట్ :** గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవలి కాలంలో వినూత్నంగా ఆరంభమైన స్నేహితుల గాజుల' ఉత్సవం ఇప్పుడు కొత్త ఉత్సాహాన్ని సంతరించుకుంది. చిన్నా- పెద్దా తేడా లేకుండా మహిళలు, యువతీ యువకులు, చిన్నారులు అందరూ ఒకచోట చేరి ఈ వేడుకను పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారు. ఉదయాన్నే స్నేహితుల గుంపులు సమూహంగా బయలుదేరి ఒకే చోట చేరి, అందరూ కలిసి వంట చేసుకుంటూ వంటింటి వాతావరణాన్ని మళ్లీ గుర్తు చేసుకుంటున్నారు. ఆ వంటకాలను పరస్పరం పంచుకొని ఆనందంగా తింటారు. మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకుని, రంగురంగుల గాజులు వేసుకుని స్నేహితులతో కలిసి ఆటలు, పాటలు, నృత్యాలతో రోజంతా సేదతీరుతున్నారు. పిల్లలు, యువతులు కూడా వినోదభరితమైన ఆటలతో సందడి చేస్తూ పెద్దలతో కలిసి ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా చాలా మంది సోషల్ మీడియా కోసం ప్రత్యేకంగా ఫొటోలు, వీడియోలు, రీల్స్ తీశారు. ఒకేసారి యాత్ర, వినోదం, స్నేహబంధం కలిసిన ఈ వేడుకలో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అందరూ ఉల్లాసంగా గడిపారు. గ్రామాల్లో ఇలాంటి వేడుకలు జరుపుకోవడం ఇప్పుడు ఒక కొత్త ట్రెండ్ గా మారిపోతోంది. పల్లెల్లో కొత్త తరహా సామాజిక సాంప్రదాయాలకు నాంది పలుకుతున్న ఈ ఉత్సవం, స్నేహబంధాలను మరింత బలపరుస్తోందని అభిప్రాయపడుతున్నారు.

# అర్హత లేకున్నా అరకొత వైద్యం


### తమ వైపుకు ఎవరూరారనే ధీమాలో ఆర్ఎంపీలు, నకిలీ వైద్యులు



**అక్షర విజేత గజ్వేల్:** సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో తెలిసీ తెలియని, అవగాహన లేని, అశాస్త్రీయ విధానంలో వైద్యం చేస్తూ పేదల ప్రాణాలతో ఆడుకుంటున్న ఆర్ఎంపీలు, నకిలీ వైద్యులపై చర్యలు తీసుకోవడంలో వైద్యశాఖ విఫలమైంది. సిద్ధిపేట జిల్లా వైద్యారోగ్య శాఖ పనితీరుపై విమర్శల వెల్లువ. పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీలు.తెలిసీ తెలియని, అవగాహన లేని, అశాస్త్రీయ విధానంలో వైద్యం చేస్తూ పేదల ప్రాణాలతో ఆడుకుంటున్న ఆర్ఎంపీలు, నకిలీ వైద్యులపై చర్యలు తీసుకోవడంలో వైద్యారోగ్యశాఖ అధికారులు విఫలమయ్యారనే విమర్శలున్నాయి. ఎప్పుడో ఒకసారి తప్పని పరిస్థితుల్లో వైద్యారోగ్య శాఖ అధికారులు తనిఖీలు చేసి ఒకటి రెండు ఆర్ఎంపీల క్లినిక్‌లను సీజ్ చేసినా పక్షం రోజుల్లోనే అవి మళ్లీ కొనసాగడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీజ్ చేసిన క్లినిక్‌లను తెరవాలంటే అనుమతి పత్రాలు, ఇతర వాటిని సమర్పించాల్సి ఉండగా ఇవేవీ లేకుండానే అడ్డదారిలో మళ్లీ యథేచ్ఛగా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయఅర్హత లేకుండా కొనసాగుతున్న క్లినిక్‌లను సీజ్ చేయాల్సిందిగా డీఎంహెచ్‌వోకు నివేదిస్తామన్నారు. అల్లోపతి వైద్యానికి అనర్హులు.. ఆర్ఎంపీలు అల్లోపతి వైద్యం చేయరాదు, కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే అందించాలి. ఏ చిన్న రోగమైనా ఇంజెక్షన్లూ ఇవ్వరాదు. ఇదిలావుండగా ఆర్ఎంపీలు డాక్టర్లమంటూ బోర్డులు వేలాడదీసేవారు.. బీఆర్ఎస్ హయాంలో ఉన్నతాధికారుల చర్యలతో కేవలం ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు అని బోర్డులు ఏర్పాటు చేసుకున్నారు. మిడిమిడి జ్ఞానంతో మందులు రాస్తూ, ఇంజెక్షన్ చేస్తూ రోగుల నుంచి అం దినకాడికి దండుకుంటున్నారు. క్లినిక్‌ల్లోనే నాలుగైదు గదులను ఏర్పాటు చేసి రోగులకు సైలైన్లు పెడుతున్నారు. ఆర్ఎంపీలు హైడోస్ ఇంజెక్షన్లు, మందులు ఇచ్చి రోగం త్వరగా నయమయ్యేలా చేస్తుండడంతో ప్రజలు ఎంబీబీఎస్ డాక్టర్ల కంటే ఆర్ఎంపీల వద్దకే వైద్యం కోసం వెళ్తుండడం గమనార్హం. కొందరు ఇష్టానుసారంగా యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తున్నట్లు టీఎంపీ డాక్టర్ల బృందం గుర్తించింది. అడ్డూఅదుపు లేకుండా.. వైద్యారోగ్యశాఖ పనితీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలున్నాయి. అధికారుల తీరుతో ప్రైవేట్ దవాఖానల అక్రమ సంపాదనకు అడ్డూఅదుపు లేకుండాపోతున్నది. మరోవైపు ఆర్ఎంపీలు మిడిమిడి జ్ఞానంతో వైద్యం చేస్తూ పేదల ప్రాణాలతో ఆడుకుంటు న్నా వారిని అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలున్నాయి. అధికారుల అవినీతి ఈ పరిస్థితికి కారణం అని కొందరు ఆరోపిస్తుండగా, రాజకీయ నాయకుల ఒత్తిడితోనే తాము అటు వైపు నకు వెళ్లడం లేదని అధికారులు తప్పించుకుంటున్నట్లు సమాచారం. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి నకిలీ వైద్యులు, ఆర్ఎంపీల అశాస్త్రీయ వైద్యంపై కఠినచర్యలు తీసుకోవాలని జగదేవపూర్ మండల వాసులు కోరుతున్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను

# తప్పనిసరిగా పాటించాలిజిల్లా ఎస్ఐ యయాతి రాజు




**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెంజిల్లా అశ్వారావుపేట మండలంలో.గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్. https://policeportal.tspolice.gov.in/ నందు ధరఖాస్తు చేసుకోవాలని.ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని,ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని.అశ్వారావుపేట ఎస్ఐ యయాతి రాజు తెలిపారు.పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని. సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే. ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి.గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో మరియు శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు.మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం,పేకాట ఆడటం,అసభ్యకరమైన నృత్యాలు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు.పాటలు పూర్తిగా నిషేధం. మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు,వస్తువులు,వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని,ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా డయల్ 100 నంబర్‌ను సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# వామపక్షానికి 'వరం'-సురవరం










### ఒక జాతీయ పార్టీని నడిపిస్తున్న తెలుగువాడు – విశాలాంధ్ర విలేఖరి (జర్నలిస్ట్ )

### సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు,సురవరం సుధాకర్ రెడ్డి

### హైదరాబాద్లో ఆదివారం అంతిమ వీడ్కోలు.

**అక్షర విజేత ఖమ్మం:-** సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి శుక్రవారం పది గంటల ప్రాంతంలో కన్నుమూశారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. ఆయనకు భార్య డాకర్ బివి విజయలక్ష్మి, కుమారులు నిఖిల్, కపిల్ ఉన్నారు. విజయలక్ష్మి ఎఐటియుసి నాయకురాలుగా పనిచేస్తున్నారు. సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని స్కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హృదయం స్పందన నిలిచిపోవడంతో మృతి చెందారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కమ్యూనిస్టు శ్రేణుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరణ వార్త తెలిసిన వెంటనే సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె. నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటి. నరసింహ, కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, పల్లా నర్సింహారెడ్డి, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి సురవరం భౌతిక కాయానికి నివాళి అర్పించారు. సురవరం మరణ సమాచారం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ప్రతిపక్షనేత కె. చంద్రశేఖర్‌రావు, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పలువురు ప్రముఖ నేతలు సంతాపం ప్రకటించారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ జనరల్ మేనేజర్ మనోహర్ నాయుడు, సినీ నటుడు, నిర్మాత, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మాదాల రవి ఒంగోలు నుంచి సంతాపం తెలియజేశారు. ఆదివారం అంతిమ యాత్ర సురవరం పెద్దకుమారుడు అమెరికా నుంచి రావాల్సి ఉండడంతో ఆయన అంతిమయాత్రను ఆదివారం నిర్వహించనున్నారు. అదే రోజు ఉదయం పదిగంటలకు ప్రజల సందర్శనార్థం సురవరం భౌతికకాయాన్ని సిపిఐ రాష్ట్ర కార్యాలయమైన మగ్దూంభవన్‌కు ఉదయం 10 గంటలకు తరలించనున్నారు. మధ్యాహ్నం అంతిమ యాత్ర నిర్వహించి సాయంత్రం సురవరం సుధాకర్‌రెడ్డి భౌతిక కాయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం గాంధీ బోధానాసుపత్రికి అప్పగించనున్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్‌రెడ్డికి పెదనాన అవుతారు. వారి కుటుంబం కంచుపాడు గ్రామానికి వలస వెళ్లింది. బాల్యంలో అక్కడే విద్యాభ్యాసం చేసి ఉన్నత పాఠశాల కోసం కర్నూలులోని కోల్స్ హైస్కూల్‌లో చదువుకున్నారు. కర్నూల్‌లోనే ఉస్మానియా డిగ్రీ కాలేజీలో బిఎ చదివారు. అదే సమయంలో ఆయనకు విద్యార్థి ఉద్యమాలతో సంబంధాలు ఏర్పడగా, ఎఐఎస్ఎఫ్‌లో చేరారు. ఆయన హాస్టల్ విద్యార్థుల సమస్యలపై తీవ్ర పోరాటాలు చేసి రాటుదేలారు. అనంతరం పార్టీ ఆదేశాల మేరకు విశాలంధ్ర విలేకరిగా హైదరాబాద్‌కు వచ్చారు. వెంటనే ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీలో ఎల్ఎల్‌బి అడ్మిషన్ లభించింది. ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా, అనంతరం కాలంలో ఎస్ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన అనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారు.

**జీవిత సంగ్రహం:**

ఎఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకత్వం స్థానం నుండి అఖిల భారత స్థాయి విద్యార్థి, యువజన సమాఖ్యల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల బాధ్యతల్లో రాణించిన నాయకుడు సురవరం సుధాకరరెడ్డి. ఆయన చక్కని వాగ్ధాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్. సిపిఐ 9వ ప్రధాన కార్యదర్శి. 1942, మార్చి 25న మహబూబ్‌నగర్ జిల్లా (ప్రస్తుతం గద్వాల జిల్లా) కొండ్రావ్‌పల్లి గ్రామంలో జన్మించారు. కర్నూలులో హైస్కూలు విద్య పూర్తి చేశారు. 1964లో కర్నూలులోని ఉస్మానియా కాలేజీలో చరిత్రలో బి.ఎ. ఉత్తీర్ణులైనారు. హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్శిటీ లా కాలేజి నుండి ఎల్ఎల్‌బి పూర్తి చేశారు. కర్నూలు కాలేజీలో విద్యార్థి యూనియన్ అధ్యక్షులుగా, ఉస్మానియా లా కాలేజీలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. విజయవాడలో జరిగిన ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలో సి.రాఘవాచారి అధ్యక్షునిగా, సుధాకరరెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై కామ్రేడ్ చంద్రప్పన్, డి.రాజాలతో కలిసి ఉద్యమ నిర్మాణానికి కృషి చేశారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుండి అనేక ఉద్యమాల్లో పోరాటాల్లో పాల్గొన్నారు. అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసినప్పుడు కలకత్తా, ఢిల్లీ, లక్నో, తదితర జైళ్లలో శిక్షలనుభవించారు.రాష్ట్రానికి తిరిగి వచ్చి పార్టీ నిర్మాణంలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేస్తూ కర్నూలు జిల్లా, నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలో, మహబూబ్‌నగర్ జిల్లా పెద్దకొత్త పల్లి మండలంలో, మెదక్ జిల్లా సంగారెడ్డిలో పాటియాల రాజా భూముల ఆక్రమణ పోరాటాల్లో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపుదల వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఆ సమయంలో పోలీసు కాల్పులు జరిగాయి. ముగ్గురు యువకులు మరణించారు. గుర్రాలతో తొక్కించడంతో ఆయన గాయపడ్డారు. హత్యానేరం పేర కామ్రేడ్ సుధాకరరెడ్డితోపాటు ఇంకా అనేకమందిపై తప్పుడు కేసులు పెట్టారు. ప్రాజెక్టుల కోసం పదిరోజులు పాదయాత్ర నిర్వహించారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి గవర్నింగ్‌బాడీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకవర్గ సభ్యులుగా, 'యువజన' మాసపత్రిక, 'యూత్ లైఫ్' మాసపత్రిక, 'న్యూ జనరేషన్' వారపత్రికలకు సంపాదకునిగా వ్యవహరించారు. 'ఆంధ్రప్రదేశ్ దర్శిని' ఎడిటోరియల్ బోర్డ్ సభ్యునిగా పనిచేశారు. 1995 ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శిగా, 1997 కార్యదర్శిగా పనిచేశారు. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గం నుండి 1998 తిరిగి 2004 సంవత్సరాల్లో ఎంపిగా పనిచేశారు. 2004 యుపిఎ ప్రభుత్వ హయాంలో కార్మిక శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం చైర్మన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా అసంఘటిత కార్మికుల సంక్షేమ ముసాయిదా బిల్లును రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అలాగే ఐక్యరాజ్యసభ సాధారణ సమితి సమావేశాల్లో భారత పార్లమెంట్ తరుపున ప్రతినిధిగా వెళ్లారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయినారు.

# ప్రతి గ్రామానికి నాణ్యమైన వైద్య సేవలు చేరవేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం


### పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో వైద్య శిబిరం నిర్వహించిన దొమ్మాటి కుటుంబ సభ్యులను అభినందించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



**అక్షరవిజేత,పరకాల టౌన్ :** పరకాల మండలం మల్లక్క పేట గ్రామంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకముందు మల్లక్కపేట ఆర్చ్ నుండి ప్రభుత్వ పాఠశాల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. వైద్య సిబ్బందిని శాలువాతో ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని,ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సమాజానికి మేలు చేస్తుంది" అన్నారు.పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో వైద్య శిబిరం నిర్వహించిన దొమ్మాటి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.వైద్యులు,సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ, రోగులకు అవసరమైన మందులు, పరీక్షలు, వైద్య సలహాలు సమగ్రంగా అందించాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తాయని, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగివ్వడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొని వైద్య సేవలను పొందారు. ఈ శిబిరంలో వివిధ విభాగాల నిపుణ వైద్యులు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.మల్లక్కపేట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# నేడు జరిగే ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ ఆరోవవార్షికోత్సవ వేడుకను విజయవంతం చేయండి.!





**అక్షర విజేత ,శివంపేట :** ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నా శ్రీ ఎస్ ఎల్ ఎన్ పండుగ రానే వచ్చేసింది. ఈనెల 25న సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్న వేడుకలకు కొంపల్లిలోని ఎస్ఎన్ఆర్ గార్డెన్ ముస్తాబ్ అవుతున్నది. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా ఫోక్ సింగర్ మంగ్లీ హాజరై తన ఆట పాటలతో అల్లరించనున్నారు. ఇంటర్నేషనల్ మోటివేషన్ స్పీకర్ శ్రీపాదరం తన మోటివేషన్తో సభకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి బిజినెస్ లో మెలకువలు అందించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూరు మల్లారెడ్డి, కేపీ వివేకానంద, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, కూన శ్రీశైలం గౌడ్, సీనియర్ నాయకులు కొలను హనుమంత రెడ్డి, హరివర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు , మున్సిపల్ చైర్మన్లు తదితరులు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ సిఎండి కిరణ్మయి మాట్లాడుతూ వార్షికోత్సవానికి ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు. ఎండి రాకేష్ మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ అంటేనే మనందరి ఫ్యామిలీ . ఈ పండుగ మన అందరి పండుగగా జరుపుకోవాలని అన్నారు.

# అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

### రక్త దానం మహా దానం

### బ్రహ్మ కుమారీస్ శోభ నాగమణి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిది :** అన్ని దానాల కన్న రక్తదానం మహా గొప్పదని బ్రహ్మ కుమారిస్ శోభ నాగమణి అన్నారు. ఆదివారం బ్రహ్మ కుమారి రాజ యోగ సేవా కేంద్రం వనపర్తి శాఖ ఆధ్వర్యంలో విశ్వ బంధుత్వ దినోత్సవం, రాజ యోగిని ప్రకాశమని దాది 18వ స్మృతి దినాన్ని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా రక్త దాన శిబిరం నిర్వహించగా వనపర్తి కేంద్రం లో దాతలు పది మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధర్మం ఎక్కువ అయినప్పుడు ఒక మానవ రూపంలో భగవంతుడు ప్రవేశిస్తాడన్నారు. అతని ద్వారా జ్ఞాన రాజయోగ విధానాలను భోదింపడుతాయి. ప్రస్తుతం ప్రజలు భయబ్రాంతులతో జీవిస్తున్నారు ప్రకృతి ఆపదలు అదికమయ్యాయి. కుటుంబబందాల లో స్వార్థం పెరిగిపోయింది, మానవులలో కోరికలు అంతులేకుండా పోతున్నాయి, వికారి గుణాలు విజృంభింస్తున్నాయి ఎటు చూసినా దుఃఖం – అశాంతి, నిరాశ నిస్పృహ, భయం ఆందోళనలు, రోగాలు శోఖాలు అదికమయ్యాయి. ఇది కలియుగ అంతానికి నిదర్శనమని, సరిగ్గా ఇటువంటి సమయంలోనే భగవంతుడు అవతరిస్తారని తెలిపారు. ఆయా కాలాల్లో క్రీస్తు, బుద్ధుడు గురునానక్, ప్రవక్త వంటి వారు దర్మ ప్రబోధకులుగా అవతరించారు అన్నారు. అనంతరం రక్త దానం చేసిన వారికి సర్టిఫికెట్ తో పాటు ప్రత్యేక కానుకలను అందజేశారు. ఈ శిబిరంలో సీనియర్ జర్నలిస్ట్ గంధం భక్త రాజు, రాజ యోగ కేంద్రం భక్తులు సతీష్, రాజు, వై.వెంకటేష్,కృష్ణ కుమార్, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ గ్రాండ్ ప్రారంభోత్సవం

### పరమేశ్వర్ రెడ్డి పిలుపుతో ఉప్పల్ నుండి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు..





**అక్షర విజేత,ఉప్పల్:** మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా జరిగింది. ఆదివారం జరిగిన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి మేడ్చల్ కు వెళ్లారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులు ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ , టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర రవాణాశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మాజీ ఏమ్మెల్యే లు మలిపెద్ది సుధీర్రెడ్డి ,కూనశ్రీశైలంగౌడ్ ,మేడ్చల్,కూకట్పల్లి,కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ లు వజ్రేష్ యాదవ్ ,బండి రమేష్ ,కోలన్ హనుమంత్ రెడ్డి,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి పాల్గొన్నారు.

# ఉప్పల్లోముదిరాజ్ భవన్ కు మహార్దశలి

### పూర్తి స్థాయి అభివృద్ధికి కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి హామీ..





**అక్షర విజేత,ఉప్పల్:** మేడ్చల్ జిల్లా ఉప్పల్ లోని ముదిరాజ్ భవన్ కు మంచి రోజులు రాబోతున్నాయి. ఆధునిక హంగులతో భవనం అందుబాటులోకి రానుంది.ఉప్పల్ ముదిరాజ్ భవన్ ను గతంలో కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ నిధులతో నిర్మించారు. ఆ తర్వాత మిగతా పనులన్నీ కూడా పెండింగ్ లోనే ఉన్నాయి.ఈ నేపథ్యంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి,ముదిరాజ్ భవనాన్ని పరిశీలించారు. ముదిరాజ్ భవన్ పూర్తి స్థాయిలో నిర్మాణానికి, ఇతర సౌకర్యాలను కూడా కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్ ,మహంకాళి కృష్ణ,మామిళ్ళ బాలరాజు,ఈగ బాలయ్య,ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్,ఈగ అంజయ్య,ఈగ శ్రీనివాస్,మహంకాళి రాజు,సల్లా ప్రభాకర్ రెడ్డి,తలారి జహంగీర్, కావలి రాము తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే నగల దుకాణంలో చోరీ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణం లోని ఒక నగల దుకాణంలో ఆదివారం నలుగురు యువతులు చోరీకి పాల్పడినట్లు సమాచారం. పట్టె గొలుసులు కొనే నెపంతో లోపలికి వచ్చిన యువతులు చాకచక్యంగా తమ చేతివాటం చూపించి సుమారు లక్ష యాభై వేల రూపాయల విలువ గల వెండి నగలు అపహరించుకుని పోయారని యజమాని ఆరోపిస్తున్నారు. సిసి ఫుటేజ్లో దొంగతనం రికార్డను తీసుకుని పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సెప్టెంబర్ 19, 20 మున్సిపల్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

చేవెళ్ల మున్సిపల్ నూతన కమిటీ ఎన్నిక

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**అక్షర విజేత, చేవెళ్ల :** ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించి నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్, గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా కల్పించాలని మున్సిపల్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు వచ్చేనెల 19, 20 తేదీలలో రంగారెడ్డి జిల్లాలోని తుర్కయంజాల్ లో జరగనున్న మున్సిపల్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం నూతన మున్సిపల్ కమిటీ ఎన్నుకున్నారు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు చేవెళ్ల మున్సిపల్ కమిటీ అధ్యక్షులుగా గంగారం నరేష్, ప్రధాన కార్యదర్శిగా చాకలి నరేష్ కోశాధికారిగా సిద్ధమ్మ ఉపాధ్యక్షులుగా దస్తగిరి, భాస్కర్, నరసింహులు సహాయ కార్యదర్శులుగా జనార్ధన్,అఫ్జల్, మహేందర్, కిష్టయ్య కమిటీ సభ్యులుగా మాణిక్యం, మల్లమ్మ, జంగమ్మ,అడివమ్మా, శివయ్య, శ్రీనివాస్ తదితరులను ఎన్నుకున్నారు. చేవెళ్ల మున్సిపల్ కార్మికులకు ఏ సమస్య ఉన్న సిఐటియు ఎర్రజెండా ముందుంటుందని ఆ సమస్య పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధంగా ఉంటుందని అన్నారు

# మట్టి వినాయకుని నిలబెడదాం పర్యావరణాన్ని కాపాడుదాం

హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి



**అక్షరవిజేత, హైద్రాబాద్ :** తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర స్థాయి కార్యకర్తల సమావేశంలో తెలంగాణ సామాజిక చైతన్యత రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ భారతదేశానికి యువత పట్టుకొమ్మలాంటివారు. రాబోయేటటువంటి వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని వాడి పకృతి దేవతను పరిరక్షిద్దామని సూచించారు హిందూ సంప్రదాయంలో ప్రకృతికి విశేషమైన ప్రాముఖ్యత ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు కొల్ల మహేష్ ముదిరాజ్, దువ్వ నవీన్, కట్టెల గణేష్, సింగం కృష్ణ, పల్లె వెంకటరెడ్డి, సాగర్ నాయక్, ఈసం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర మహెూత్సవాలను విజయవంతం చేయాలి

సినీ నటుడు ఇంజపెల్లి శ్రీనివాస్



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలం తెలంగాణ మూవీ టివి డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ అసోసియేషన్. స్థాపించి 12సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా నేడు సోమవారం నుండి ప్రారంభం కానున్న పుష్కరమహెూత్సవాలను విజయవంతం చేయాలని సినీనటుడు ఇంజపెల్లి శ్రీనివాస్ ఆదివారం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్రవీంద్రభారతిలోఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పుష్కర మహెూత్సవం ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనియన్ సభ్యులు. ఉమ్మడి వరంగల్ జిల్లా లోని నటీ నటులు అధిక సంఖ్యలో హాజరై పుష్కర మహెూత్సవమ్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో నియామకాలు

కొల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గా బోయ మహేష్



**అక్షరవిజేత.దేవరకొండ :** సమాచార హక్కు చట్టం 2005 ఆధ్వర్యంలో ఆదివారం నాడు అచ్చంపేట పట్టణంలో నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గా బోయ మహేష్ ను నియామిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ ఆర్టీఐ చట్టం పట్ల అవగాహన ఉండాలని, ఈ చట్టం ప్రజల కోసం రూపొందించడం జరిగింది అని వారు తెలిపారు.మండలాలలో ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని , ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు బాధ్యతలు చేపట్టినప్పుడు వారి పేర్లను నమోదు చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. గ్రామస్థాయి సెక్రెటరీ నుండి రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించి బాధ్యతాయుతంగా సమాచారం కోరితే సమాచారం ఇవ్వవలసిందిగా చట్ట ప్రకారం కోరిన వారికి తప్పక సమాచారం ఇచ్చే విధంగా అధికారులకు అవగాహన కల్పించాలని వారు కోరారు. వారితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి ఆనంద్, కార్యవర్గ సభ్యులు మొయినుద్దీన్, ప్రకాశ్ పాల్గొన్నారు

# భజన సమాప్తిలో బిఎస్ఆర్





**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పోట్లీ మహారాజ్ దేవాలయంలో ఆదివారం వైభవంగా శ్రావణమాస భజన సమాప్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు ఆర్బిఓఎల్ బుయ్యన్ని శ్రీనివాస్ రెడ్డి (బిఎస్ఆర్) హాజరయ్యారు దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ నిర్వాకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కి సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందువులకు ప్రత్యేకమైన మాసం శ్రావణమాసం అని భక్తి భావంతో నెల రోజులపాటు ఆధ్యాత్మిక చింతనతో ప్రతి ఒక్కరూ దేవాలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించడం హిందూధర్మానికి సంకేతం అని అన్నారు. ఆచరించడం మన సంస్కృతి సాంప్రదాయాలు రాబోయే తరాలకు దిక్సూచి అని అన్నారు. అంతకుముందు దేవాలయ ఆవరణలో పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భజన మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# ఆదివారం రోజు తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ సీజ్ చేయాలి

శ్రీ చైతన్య పాఠశాలపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు

ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్




**అక్షర విజేత, చేవెళ్ల :** ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం రోజు తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను సందర్శించి తరగతులు బహిష్కరించి పాఠశాల ముందు ఆందోళన చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ రోజురోజుకు పెరిగి పోతుందని టీవీ, పేపర్స్ లలో భారీ యాడ్స్ ద్వారా అమాయక తల్లిదండ్రుల నుంచి అడ్మిషన్లు తీసుకొని లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు ఆదివారం రోజు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారని అన్నారు కార్పొరేట్ విద్యాసంస్థల ఒత్తిడి వేధింపులు తట్టుకోలేక రాష్ట్రంలో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారని అయినా విద్యాశాఖ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు చేవెళ్ల శ్రీ చైతన్య పాఠశాలలో విద్యా అర్హత బీఈడీ చేసినటువంటి టీచర్లు లేరని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూం లు మూత్రశాలలు లేవని అన్నారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ సెల్లార్లో తరగతులు నిర్వహిస్తున్నారని వెంటనే డి ఈ ఓ, ఎంఈఓ పాఠశాలను సందర్శించి శ్రీ చైతన్య స్కూలు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్పొరేట్ విద్యా సంస్థ అయిన శ్రీ చైతన్య పాఠశాలకు వ్యతిరేకంగా ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ నాయకులు మాల చందు, రిషికిరణ్, అల్తాఫ్, జుబేర్, కైఫ్, శివ కుమార్, శ్రీనివాస్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలు అమలు







రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.

57వ డివిజన్ లో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల.

**అక్షర విజేత ఖమ్మం:** రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి, ఆదివారం ఖమ్మం 57వ డివిజన్ రమణ గుట్ట ప్రాంతంలో 2 కోట్ల 36 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 57వ డివిజన్ ప్రాంతంలో పేదలు ఎక్కువ ఉన్నారని స్థానిక నాయకులు కోరగా ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను అధికంగా ఇక్కడ కేటాయించడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో 2000 ఇండ్లు మంజూరు చేస్తే కేవలం 57వ డివిజన్ పరిధిలో 200 పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ సాధ్యం ఉన్నంత వరకు కృషి చేస్తామని అన్నారు. రాజకీయాలకతీతంగా నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా చూడాలని, డివిజన్ లో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, ఒకసారి చేసిన అభివృద్ధి పని పది కాలాల పాటు నిలిచి పోవాలని అన్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని, వర్షాకాలం ముగిసిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలను పేదల ఇంటి వద్దకు వెళ్లి అందించాలని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ పేదల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి తుమ్మల కృషి ఫలితంగా 230 మంది లబ్ధిదారులకు 57వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా, రేషన్ కార్డులను జారీ చేశామని అన్నారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, ఇండోర్ పట్టణంలో పాటిస్తున్న పారిశుధ్య చర్యలను మన ఖమ్మం నగరంలో కూడా అమలు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. మురుగు కాల్వలలో ప్లాస్టిక్ కవర్లు పడేయవద్దని అన్నారు. అనంతరం మంత్రి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం - రక్షణ నుండి దుర్వినియోగం దిశగా




**(సి. హెచ్.ప్రతాప్) :** చిన్నారులపై లైంగిక నేరాలను అరికట్టడం, వారికి భద్రతా వాతావరణాన్ని కల్పించడం కోసం 2012లో అమల్లోకి వచ్చిన పోక్సో చట్టం దేశంలో ఒక మైలురాయి. లైంగిక దాడులు, వేధింపులు, అశ్లీల ప్రదర్శనలు వంటి నేరాలకు కఠినమైన శిక్షలు విధించడం ద్వారా ఇది చిన్నారుల రక్షణలో బలమైన ఆయుధంగా నిలిచింది. అయితే, కాలక్రమేణా ఈ చట్టం యొక్క పవిత్రతను కొందరు వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ కక్షలు, ఆర్థిక లాభాల కోసం వక్రీకరిస్తుండటం ఆందోళన కలిగించే వాస్తవం.భూమి, ఆస్తి వివాదాల సందర్భాల్లో పిల్లలను వాడుకొని తప్పుడు ఆరోపణలు మోపడం, పెళ్లి సంబంధిత విభేదాల్లో భార్యభర్తల మధ్య వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడానికి పిల్లల పేరుతో కేసులు పెట్టడం తరచుగా కనిపిస్తోంది. అలాగే, కౌమార వయసులో ఉన్న యువతీయువకుల ప్రేమ సంబంధాలను కూడా లైంగిక దాడులుగా చూపించి కేసులు నమోదు చేయడం ఒక కొత్త సమస్యగా మారింది. దీనివల్ల అసలు లక్ష్యం అయిన చిన్నారుల రక్షణ పక్కన పడిపోతోంది. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి కూడా ఈ చట్టం వాడబడుతోంది. ప్రత్యర్థులపై చిన్నారుల పేరుతో తప్పుడు ఆరోపణలు మోపడం ద్వారా ఒకవైపు రాజకీయ లాభం పొందాలనుకోవడం, మరోవైపు చట్టాన్ని బలహీనపరచడం జరుగుతోంది. అంతేకాదు, ఆర్థిక లాభం కోసం కూడా ఈ చట్టాన్ని వాడిన ఉదాహరణలు ఉన్నాయి. కన్పూర్‌లో ఒక న్యాయవాది పై పెట్టిన కేసును ఉపసంహరించుకోవడానికి 50 లక్షల రూపాయలు డిమాండ్ చేసిన సంఘటన దుర్వినియోగం ఎంత వరకు వెళ్ళిందో చూపిస్తుంది.తాజాగా వెలుగుచూసిన సంఘటనలు ఈ దుర్వినియోగాన్ని మరింత బలంగా చాటుతున్నాయి. మలయాళ నటి మిను కురియన్‌పై 2014లో నమోదు చేసిన పోక్సో కేసు ఆధారంగా ఇటీవల ఆమెను అదుపులోకి తీసుకున్నారు. 16 ఏళ్ల బాలికను హెూటల్‌కు తీసుకెళ్లి నలుగురు వ్యక్తులను పరిచయం చేసిందన్న ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనలో వాస్తవాలు వెలుగులోకి రాకముందే చట్టం వాడుకపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. అలాగే గురుగ్రామ్‌లో ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిపై 9వ తరగతి విద్యార్థినులు లైంగిక దుర్వినియోగ ఆరోపణలు చేశాయి. కానీ తర్వాత అవి తప్పుడు ఆరోపణలేనని బయటపడింది. వ్యక్తిగత విభేదాల కారణంగా చిన్నారులను వాడుకోవడం ఈ సంఘటనలో స్పష్టమైంది. మరోవైపు నాగ్‌పూర్‌లో వెలుగులోకి వచ్చిన భారీ ఆర్ టి యూ మోసం కేసులో కూడా పోక్సో సెక్షన్లు వాడబడ్డాయి. 13,000 పేజీల చార్జ్‌షీట్‌లో లైంగిక నేరాల లింకులు చూపించినా, అనేక అంశాలు వాస్తవానికి తప్పుడు ఆరోపణలేనని వెల్లడైంది.ఈ విధమైన దుర్వినియోగం వల్ల నేరం చేయని నిర్దోషులు జైల్లోకి వెళ్ళి సమాజంలో అవమానం ఎదుర్కొంటున్నారు. పిల్లలే మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. తప్పుడు కేసుల భారంతో చట్టం అసలు బాధితులకు న్యాయం అందించడంలో వెనుకబడిపోతోంది. పైగా, చట్టం మీద సమాజం నమ్మకం తగ్గిపోవడం ఒక పెద్ద ముప్పు. అందువల్ల తప్పుడు కేసులు పెట్టినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పోలీసు విచారణను వేగవంతం చేసి నిజం%-%అబద్ధం తేడా తొందరగా బయటపెట్టాలి. చిన్నారుల భద్రత కోసం ఈ చట్టం అనివార్యం కాబట్టి దాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను అరికట్టాలి. ప్రజల్లో అవగాహన పెంపొందించి, వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడానికి పిల్లలను వాడకూడదని స్పష్టంగా తెలియజేయాలి.పోక్సో చట్టం నిజమైన బాధితులకు రక్షణ కల్పించడమే అసలు ఉద్దేశ్యం. కానీ అది తప్పుడు ఆరోపణలు, ప్రతీకారం, ఆర్థిక%-%రాజకీయ లాభాల కోసం వాడబడితే నిర్దోషులే బలి అవుతారు. చట్టం మీద నమ్మకం కోల్పోతే సమాజం మొత్తం నష్టపోతుంది. అందువల్ల ప్రభుత్వం, న్యాయవ్యవస్థ, సమాజం ౦ మూడూ కలసి పోక్సో దుర్వినియోగాన్ని అరికట్టాలి. అప్పుడే చిన్నారుల రక్షణ అనే పవిత్ర లక్ష్యం సఫలమవుతుంది.

# రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు విక్రయం







ఉద్యోగ, సహకార సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలకు చక్కటి అవకాశం.

అందుబాటులోని ధరల్లో మధ్యతరగతి ప్రజలకు ఇంటి వసతి.

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ పోలేపల్లిలోని అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును ఉన్నది ఉన్నట్లుగా ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో జలజ టౌన్ షిప్ పేరుతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. నిర్మాణానికి అయిన ఖర్చుతోనే ఈ బహుళ అంతస్తుల సముదాయంతో ఉన్న ప్రాజెక్టు మొత్తాన్ని లాటరీ ద్వారా కేటాయించనున్నారు. వివిధ సహకార సంఘాలు, ఉద్యోగ సంఘాలు, బిల్డర్లు, డెవలపర్లు, జాయింట్ వెంచర్లు ఇలా గ్రూప్ హౌసింగ్ పథకాలపై ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఇందుకోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ జూలై 22 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబరు 8 వ తేదీన లాటరీ విధానంలో కేటాయించనున్నారు. దీంతో ఈ ప్రాజెక్టును గురించి తెలుసుకునేందుకు పలు సంఘాల ప్రతినిధులు ఇతరులు అనేక మంది వస్తున్నారు. సుమారు 9.22 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టులో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించిన ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు ఉన్నాయి. ఒక్కో ఫ్లోర్ లో 8 ఫ్లాట్లతో ప్రాజెక్టు మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నాయి. వీటి పనులు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయి. ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా 60 అడుగుల అప్రోచ్ రోడ్డు మంజూరై పనులు కొనసాగతుండటమే కాకుండా, మున్నేరు నదికి సమీపంలో ఉండటం ప్రత్యక ఆకర్షణతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ప్రాజెక్టు ప్రత్యేకతలని అధికారులు వివరించారు. మంచి వసతులతో మధ్యతరగతి ప్రజలకు, ముఖ్యంగా వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో, నిర్మాణానికి అయిన ఖర్చును మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటూ చదరపు అడుగు ధరను రూ.1150 మాత్రమే నిర్ణయించామని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు. ఖమ్మం నగరానికి పశ్చిమ వైపున ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని, అంతే కాకుండా కొత్తగా ఏదులాపురం మున్సిపాలిటీగా మారడంతో, పురోభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఖమ్మం లోని వివిధ ఉద్యోగ సంఘాలు, సహకార సంఘాలు, ఇతరత్రా స్వచ్ఛంధ సంస్థలు ప్రభుత్వం నామమాత్రపు ధరతోనే అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ టౌన్ షిప్ లో మౌళిక వసతుల కల్పన కూడా జరుగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వీటిపై ఆసక్తి కనపరుస్తూ ప్రాజెక్టు ప్రాంగణంలోనే సమావేశం కూడా నిర్వహించుకున్నారని తెలిపారు. ఇక్కడి భూములు, నిర్మించిన భవనాలపై ఎటువంటి అపోహలు వద్దని మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పూర్తి పారదర్శకంగా లాటరీ ద్వారానే కేటాయింపులు చేస్తామన్నారు.

# ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా వేదాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 33 జిల్లాల నుంచి ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు రాష్ట్రస్థాయి పురస్కారాలు అందజేశారు. అనంతరం జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ జస్టిస్ చంద్రకుమార్ హాజరై 65 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 5న జాతీయస్థాయిలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ఎలా జరుపుకుంటామో, అదే విధంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 6న ఆచార్య జయశంకర్ జయంతిని రాష్ట్ర ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న ప్రతి ఒక్కరిపై మరింత బాధ్యత పెరిగిందని, విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే కృషి చేయాలని సూచించారు. అలాగే, జయశంకర్ సార్ బోధించిన మార్గంలో నడుస్తూ సంఘం ఐక్యమత్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు విశ్వ బ్రాహ్మణులకు రాజకీయ, ఆర్థిక రంగాల్లో సహకారం అందించాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేదాస్ అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి తూముల నాగ చారి, కోశాధికారి వడ్ల నరసింహ చారి, కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి ప్రజల పక్షపాతి సురవరం సుధాకర్ రెడ్డి నివాళులర్పించిన

### ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దత్తు నాయక్

**అక్షర విజేత మహేశ్వరం :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, మాజీ నల్గొండ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి ఆగస్టు 22 శుక్రవారం రాత్రి 9.30 కు తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా అంతిమయాత్రలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్ వారి భౌతిక దయాన్ని నివాళులు అర్పించి అంతిమయాత్ర లో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సురవరం సుధాకర్ రెడ్డి, తన జీవితాంతం ప్రజల కోసం కార్మికుల కోసం బడుగు జీవుల హక్కుల కోసం ముందుండి పోరాటం చేసిన నడిపించినటువంటి త్యాగధనుడు సుధాకర్ రెడ్డి . వామపక్ష పార్టీలను ఐక్యం చేసి



విద్యుత్తు ఉద్యమాన్ని నడిపించిన ముఖ్య నాయకుడు . ప్రజల కోసం ప్రజల హక్కుల కోసం పార్లమెంట్ లో ప్రజావాణిగా నిలబడ్డారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష ఐడియాలజీలో ప్రయాణం చేసి చివరి వరకు అదే ప్రయాణంలో నడిచారు. చివరికి వారి నేత్రాలను ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ లో దానం చేసి భౌతికయానికి కూడా వైద్య విద్యార్థులకు దానం ఇచ్చినటువంటి గొప్ప కమ్యూనిస్టు నాయకుడు. ఇలాంటి త్యాగం కేవలం కమ్యూనిస్టులకే చెందుతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో కందుకూరు మండల కార్యదర్శి కొమగల రాజు , బ్రహ్మచారి, దేవేందర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించి మానవతా దృక్పథం చాటుకున్న కోడూరి బ్రదర్స్




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** అకాల మరణం చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి కోడూరి బ్రదర్స్ మానవతా దృక్పథం చాటుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తులేకలన్ (పేత్తుల్ల) గ్రామానికి చెందిన కోడూరి బాషా అకాల మరణంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక పోవడంతో ఆ నిరుపేద కుటుంబానికి కోడూరి బ్రదర్స్ 93,000/- (తొంబై వేల రూపాయలు) ఆదివారం ఆర్థిక సహాయం అందించారు.

## కిస్మత్పూర్ లో ఘనంగా మల్లన్న స్వామి బోనాల జాతర





**అక్షర విజేత రాజేంద్రనగర్ :** గండిపేట్ మండలం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ గ్రామంలో మల్లన్న స్వామి బోనాల జాతర కన్నుల పండువగా జరిగింది. శివసత్తుల పూనకాలు డప్పు దరువుల మధ్య మల్లన్న స్వామికి బోనాలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్న భక్తులు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నర్కూడ గ్రామ వాసి నర్సింగ్ యాదవ్ బోనం. రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జాగీర్ మాజీ మేయర్ బోర్ర మహేందర్ గౌడ్ మాజీ ఎంపిపి సత్యనారాయణ, మాజీ ఎంపిపి మామిళ్ళ దశరథ, గడ్డం ముత్యాలు, మల్లేష్ యాదవ్, ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. శాలువాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించిన కమిటీ సభ్యులు. పలు రాజకీయ పార్టీల నేతలు గ్రామస్తులు యాదవ సంఘం సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

## గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థినిలు




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం తాటిపెల్లి గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థినిలు జిల్లాస్థాయి యోగా బర్త్ ఛాంపియన్షిప్ 2025 సబ్ జూనియర్ మరియు జూనియర్ విభాగాలలో 14 మంది గోల్డ్ మెడల్స్ సాధించారని పిఈటి మధులిక తెలిపారు. విద్యార్థినిలను ప్రిన్సిపాల్ మానస మరియు ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థులు అభినందించారు.

## క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని స్నేహభావాన్ని పెంచుతాయి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ళ మండలం తంగడ పల్లీ గ్రామంలో సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా హాజరై విన్నర్ , రన్నర్ లకి బహుమతులు అందజేసిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ యువత క్రీడలలో పాల్గొనడం సమాజానికి ఎంతో మేలుకలిగించే విషయం. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు స్నేహభావాన్ని పెంచుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు గా పాల్గొన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, ఆయా గ్రామ నాయకులు రాజేందర్ రెడ్డి, శ్రీశైలం, మల్లేష్, అంజద్, జగన్, సల్మాన్, ఇలియాస్, అసిఫ్, శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్, అమీర్, సైఫ్, ప్రశాంత్ రెడ్డి, నరేందర్ గౌడ్, సద్దాం, నదీం, ప్రవీణ్, ఎర్ర రాజు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులుగా కరణ్ కోట్ మల్లికార్జున్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ అధ్యక్షులు గా కరన్ కోట్ మల్లికార్జున్ ఎన్నుకోబడిన జరిగినది ఆదివారం శ్రీ వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలో పెద్దల సమక్షంలో ,ప్రధాన కార్యదర్శిగా ఆవుల అశోక్,కోశాధికారిగా బస్వా యాదయ్య గౌడ్, నిర్ణయించడం అయినది ,ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,ఆవుల యాదయ్య మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మరియు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ మాజీ వార్డ్ మెంబర్స్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు,

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేత



**అక్షర విజేత, మాసాయిపేట:-** మెదక్ జిల్లా మాసాయి పేట మండల కేంద్రంలో ఈరోజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. చిట్టి మిల్ల యాదగిరికి 50వేల రూపాయల చెక్కును మరియు మసీదు పల్లి అర్చనకు 45 వేల రూపాయల చెక్కులు మంజూరు కాగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ ఊదండపురం నర్సింలు బాధితులకు చెక్కులు అందజేశారు.

## విద్యాసంస్థల్లో రాగింగ్ నేరం కఠిన చర్యలు తప్పవు

### కె నరసింహా ఎస్పి ఐపీఎస్




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** విద్యాసంస్థల్లో రాగింగ్ చేసే విద్యార్థులపై చట్టపరంగా చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని స్పష్టం చేశారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో రాగింగ్ ఒక తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. ర్యాగింగ్ కు పాల్పడితే కాలేజీ నుండి బహిష్కరణకు గురవుతారు. క్రిమినల్ కేసులు నమోదై వారి విద్య, ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలు ప్రభావితమవుతాయని హెచ్చరించారు. ప్రతి ఉన్నత విద్యాసంస్థలో యాంటీ రాగింగ్ కమిటీలు, స్క్వాడ్లు ఏర్పాటు చేయాలి. కొత్త విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి. అవగాహన కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్షాప్లు నిరంతరంగా నిర్వహించాలి అని విద్యాసంస్థలు చర్యలు తీసుకోవాలని, పోలీసు అధికారులు అందుబాటులో ఉంటారు అని తెలిపినారు. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, అనుచిత ప్రవర్తనలు చేయకూడదని సూచించారు. రాగింగ్ ఘటనలు ఎదురైతే బాధితులు తక్షణమే ప్రిన్సిపాల్, కళాశాల యాజమాన్యం లేదా పోలీసులను సంప్రదించాలని కోరారు, పిర్యాదు చేయడంతోనే ర్యాగింగ్ ను అరికట్టవచ్చు అన్నారు. ర్యాగింగ్ సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసులు కలిసి రాగింగ్ను పూర్తిగా నిర్మూలించడానికి కృషి చేయాలని కోరారు.

## బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఊరేగింపు రథం పంపిణీ చేసిన బూడిద రాంరెడ్డి





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో పోచారం, శేరిగుడా, ఇబ్రహీంపట్నం, దండుమైలారం గ్రామాలలోని ప్రధాన ఆలయాలకు ఊరేగింపు రథలను ఉప్పరిగుడ మాజీ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, భగీరథ సాగర్, సామల శ్రీనివాస రెడ్డి, గోరిగే రమేష్, మంగ ఐలేష్, శేఖర్, దండే నరసింహ, బోసుపల్లి చంద్రశేఖర్, మడుపు గోపాల్, గారిగే రమేష్, పోరెడ్డి సురేందర్ రెడ్డి, ఆర్మీ మోహన్, హ్యూమన్ రైట్స్ కమిషన్ ఉపాధ్యక్షులు నరాల వెంకటేష్, అజయ్, వెంకటేష్ ఓరుగంటి నరసింహ గౌడ్, వట్టిపల్లి రాంరెడ్డి, బత్తుల వెంకటేష్, ఎల్లాపల్లి రాములు నల్లోళ్ల వినయ్ కుమార్, మడుపు శ్రీశైలం, పోరెడ్డి దేవేందర్ రెడ్డి, భీమ అర్జున్ రెడ్డి, జన్మన్ రెడ్డి, ఓరుగంటి నగేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర' ని చంపిన నిందితుడని కఠినంగా శిక్షించాలి

### నిర్భయ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు, న్యాయవాది మల్లెల ఉషారాణి.



**అక్షర విజేత ఖమ్మం:-** కూకట్పల్లి లో జరిగిన సహస్ర అనే 10 సంవత్సరాల చిన్నారిని అత్యంత పాశవికంగా చంపిన బాలుడిని కఠినంగా శిక్షించాలని,, ముఖ్యంగా తెలంగాణ ప్రజలను ఐదు రోజులుగా నిద్ర పట్టకుండా చేసి పసిపాపను ఇంత దారుణంగా చంపడం ఏంటి అని అందరూ బాధాకరంగా ఉంటే బ్యాట్ కోసం వెళ్లాను అని స్టోరీలు చెప్తూ, పోలీస్ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ క్రిమినల్ ని కఠినంగా శిక్షించి రాష్ట్రంలో ఇంతకు ముందుకు ఇటువంటి కేసులలో ఏ రకంగా అయితే తక్షణమే శిక్షించి, బాధితులకు న్యాయం చేసినట్లుగా,, ఇంకొకరు ఇటువంటి వాటికి పాల్పడకుండా,, పోలీస్ వారు చర్య తీసుకోవాలని తల్లిదండ్రులు ,తమ పిల్లలు ప్రవర్తన ఏ రకంగా ఉంటుంది సెల్ఫోన్లను ఏరకంగా ఉపయోగిస్తున్నారు స్కూల్లో సమాజంలో ఏరకంగా ప్రవర్తిస్తున్నారు అని వారిని చిన్నతనం నుండి గమనిస్తూ, ఉండాలని లేకపోతే, ఇటువంటి, సంఘటనలు పాల్పడతారని వారిని కష్టపడి చదివించి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకో అనే విధంగా తీర్చిదిద్దుకోవాలని,, నిర్భయ ఆర్గనైజేషన్ , అధ్యక్షురాలు న్యాయవాది, మల్లెల ఉషారాణి, పిలుపునిచ్చారు,

## ఘనంగా దేశ ఇన్ఫ్రా డెవలపర్స్ వెంచర్ ప్రారంభోత్సవం




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శేరిగూడ వద్ద దెశ ఇన్ఫ్రా డెవలపర్స్ వారి శ్రీ వారాహి హోమ్స్ హెచ్ఎండిఏ అనుమతులతో నూతన వెంచర్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వెంచర్ యజమాని గుత్తుల మూర్తి మాట్లాడుతూ సాగర్ రహదారిపై ఆహ్లాదకరమైన వాతావరణంలో వెంచర్ ఏర్పాటు చేయడం జరిగిందని, కష్టమర్లకు అందుబాటు ధరలో బ్యాంకు లోన్ సదుపాయంతో విల్లాలు కూడా నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, ఆకుల యాదగిరి, పాండు రంగారెడ్డి, కె.భూపతి రాజు, సామ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన విలేకరని పరామర్శించిన టి డబ్లు జే ఎఫ్ నాయకులు



**అక్షర విజేత, చేవెళ :** టిడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల నియోజకవర్గ ప్రచార కార్యదర్శి నేటిధాత్రి దినపత్రిక విలేకర్ శివగల్ల శేఖర్ రెండు రోజులక్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న టి డబ్ల్యూ జే ఎఫ్ రాజేంద్రనగర్ డివిజన్ కమిటీ జనరల్ సెక్రెటరీ పాత్రికేయులు బుచ్చన్న, చేవెళ్ల డివిజన్ టిడబ్ల్యూజేఎఫ్ కమిటీ సభ్యులు గిరిగల్ల లోకరాజ్ ( అక్షర విజేత ),నారాయణ ( కలం తీర్పు )ఆదివారం చేవెళ్లలో శేఖర్ నివాసంలో ఆయనను కలిసి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారికీ మనో ధైర్యం ఇచ్చారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** గంగాధర మండలంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ జనహిత పాదయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల భారత రాష్ట్ర సమితి నాయకులను పోలీసులు ఉదయం ముందస్తు అరెస్టు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ మాజీ సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి,రౌతు రవి,బుచ్చన్న,మల్లారెడ్డి, నగేష్,బద్దం తిరుపతిరెడ్డి రాంపూర్ నాయకులు గడ్డం రాజేశం,దశరథం,దొంతర వేణి శేఖర్,అరుణ్ సంఘ సత్తన్న తదితరులు ఉన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం గ్రామం లోని ఖానాపురం మానెమ్మ,కి సీఎంర్ఫ్ నిధుల నుండి 60000 వేల రూపాయలు చెక్కును మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, సహకారంతో కర్రోళ్ల చంద్రయ్య,చేతులమీదుగా అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ స్వర్ణ గంటి ఆనందం,. సీనియర్ నాయకులు మునగాపాటి నవీన్ . మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దుద్దు క్రిష్ణ యాదవ్ . కె రాజేష్ . టీ శ్రీశైలం యాదవ్ . ఏపూరి వెంకటేష్ . సంజయ్ . తదితరులు పాల్గొన్నారు,

# నాగారం ప్రశాంత్ నగర్ సమస్య పై ముప్పు శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం

### ప్రశాంత్ నగర్ నూతన కార్యవర్గం ఎన్నిక..



**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధి లోని 15 వార్డు ప్రశాంత్ నగర్ కాలనీలో నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గం కాలనీ అధ్యక్షుడు ఎర్రబోయిన కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ కార్యవర్గ సభ్యులు తమ కాలనీలో ఉన్న సమస్యలు పై ముప్పు శ్రీనివాస్ రెడ్డి తో చర్చించి రోడ్లు, డ్రైనేజీల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో ఇప్పటివరకు పూర్తికానటువంటి డ్రైనేజీ మరియు రోడ్ల పనుల నిమిత్తం కాలనీకి నూతనంగా ఎన్నికైన కమిటీ కాలనీ సభ్యుల తరపున మీ దృష్టికి తీసుకు వస్తున్నాం. దయచేసి డ్రైనేజీ మరియు రోడ్డు సబ్ రోడ్ లను త్వరగా పరిష్కారం చేయాలని రోడ్ నెంబర్ వన్ లో సబ్ రోడ్డు లైన్ నెంబర్ వన్ రోడ్ నెంబర్ మూడు లో సబ్ రోడ్డు లైన్ నెంబర్ ఫోర్ లో డ్రైనేజీ సౌకర్యం లేదు రోడ్ నెంబర్ వన్ లో సబ్ రోడ్డు లైన్ నెంబర్ వన్ టూ రోడ్ నెంబర్ 3 లోని సబ్ రోడ్లు రోడ్ నెంబర్ 4,1 లలో సిసి రోడ్లు లేవు మీ సమర్థవంతమైన నాయకత్వంలోని పైన తెలిపిన పనులను త్వరగా పూర్తి చేయాలని అభ్యర్థిస్తున్నాం.


PRASHANTH NAGAR WELFARE ASSOCIATION

# జవహర్ నగర్ లో దొంగల హల్ చల్

### అతి త్వరగా దొంగల ను పట్టుకున్న పోలీసులు..




**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్:** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదిలో మోటార్ వెహికల్స్ దొంగతనాలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులు అయిన మహమ్మద్ అబ్దుల్ కలాం, జూలు వెంకటేష్ మరియు సాయిని రామ్ ప్రసాద్ లను జవహర్ నగర్ పోలీస్ సిబ్బంది పట్టుకొని వారి వద్ద నుండి 13 మోటార్ వెహికల్స్ ని స్వాదినపరుచుకున్నారు. వివారాలలోకి వెళ్ళగా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదిలో అధిక సంఖ్యలో మోటార్ వెహికల్స్ దొంగతనాలకి గురి అవుతున్నాయి అనే సమాచారంతో బరిలోకి దిగిన జవహర్ నగర్ క్రైమ్ పోలీస్ వారు డి ఐ శ్రీనివాస్ గారి ఆద్వర్యంలో క్రైమ్ స్టాఫ్ విచారణ చేపట్టగా , మంచిర్యాల జిల్లా దండిపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు చెడు వ్యాసనాలకి బానిసై వారి విలాసాల కొరకు మోటార్ వెహికల్స్ దొంగతనలకి పాల్పడుతున్నట్టు తెలిసినది. ఈ విచారణలో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ తో పాటు చుట్టూ పక్కల ఉండే పోలీస్ స్టేషన్ పరిదుల్లో కూడా ఈ ముగ్గురు వ్యక్తులు దొంగతనాలకి పాల్పడుతున్నట్టు తెలిసినది. అలా వారు దొంగతనం చేసిన మొత్తం పదమూడు మోటార్ వెహికల్స్ ని పోలీస్ వారు స్వాదీన పరుచుకొని పిర్యాదు దారులకి అప్పగించడం జరిగినది. జవహర్ నగర్ పోలీస్ వారు చేసిన ఈ పనికి గాను కుషాయిగూడ ఏసీబీ వారు అయిన %-% వెంకట్ రెడ్డి గారు, జవహర్ నగర్ క్రైమ్ డి ఐ- శ్రీనివాస్ గారు, డి ఎస్ ఐ %-% భాస్కర్ రెడ్డి మరియు తోటి సిబ్బందినందరినీ ప్రశంసించినారు.

# మాజీ సర్పంచ్ భూదేవికి కన్నీటి వీడ్కోలు

### అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

**అక్షరవిజేత, పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని నాగుసాన్ పల్లి మాజీ సర్పంచ్ కరచర్ల భూదేవికి కన్నీటి వీడ్కోలు పలికారు. ఆదివారం మాజీ సర్పంచ్ భూదేవి అంత్యక్రియలు వారి స్వగ్రామమైన నాగసాని పల్లిలో జరిగాయి. భూదేవి ఆకస్మిక మృతి పట్ల మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి తెలిపారు. శనివారం సాయంత్రం ఏడుపాయల మాజీ చైర్మన్ నరసింహులు గౌడ్ మాతృమూర్తి కరచర్ల భూదేవి ఆకస్మికంగా మరణించారు. రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబంలో భూదేవి మరణించడంతో బారీ సంఖ్యలో నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి హయాంలో వారి భర్త కర్చర్ల దుర్గా గౌడ్ జడ్పిటిసిగా గెలపొందిన తర్వాత అనారోగ్యంతో దుర్గా గౌడ్ మరణించారు. ఉప ఎన్నికలలో కర్చుల భూదేవి జడ్పిటిసిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. వారి తనయుడు కరచర్ల నర్సింలు గౌడ్ ను ఏడుపాయల చైర్మన్ గా పట్లోళ్ల శశిధర్ రెడ్డి అప్పట్లో ప్రభుత్వంతో నామినేట్ చేయించారు.అంత్యక్రియలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్, మాజీ జెడ్పిటిసి లింగన్నగారి మల్లప్ప, మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు డి మధుసూదన్ రెడ్డి, రైతు సేవా సమితి మాజీ అధ్యక్షులు తాడేపు సోములు,తాజా మాజీ సర్పంచ్ లు టి గురుమూర్తి గౌడ్, మాజీ సర్పంచులు పంతులు భూమయ్య, రాజేందర్ రావు, నాయకులు వేంకోబా,పంతులు కిషన్, ప్రముఖ డాక్టర్ పెంటాగౌడ్, నాగసాని పల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైన పిల్లలను పరామర్శించినఆర్జెడి ఝాన్సీ!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపెట్ మండలంలోని రత్నాపూర్ అంగన్వాడి కేంద్రంలో శనివారం రోజు తాగునీటి బిందెలో ఎలుక పడటం వల్ల ఆ నీటిని తాగి 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు . ఆ విషయం తెలుసుకున్న వరంగల్ ఆర్జెడి జాన్సి ,మెదక్ జిల్లా సంక్షేమ అధికారి హైమవతి, నర్సాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి చిన్నారులకు పరామర్శించడం జరిగింది.ఆసుపత్రిలోని పిల్లల ఆరోగ్య పరిస్థితి ఏరియా ఆసుపత్రి సుపరింటెంట్ అడిగి తెలుసుకోవడం జరిగింది. పిల్లలకు ఎలాంటి సమస్య లేదని కానీ మరో 24 గంటలు ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉంచి తర్వాత వారిని డిశ్చార్జి చేస్తామని వైద్యాధి కారి చెప్పడం జరిగింది. ఆర్జెడి ఝాన్సీ డిడబ్ల్యూ హైమావతి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తెలియజేయాలని అందరూ అందుబాటులో ఉంటామని తెలియజేశారు

# విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడి సస్పెన్షన్...




**అక్షర విజేత, నందిపేట్ :** నందిపేట మండలం కొద్వాన్పూర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం జరిగిన ఘటనపై విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించారు.నందిపేట్ ఎంఈవో విచారణ చేపట్టిన అనంతరం నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ సమర్పించారు. రెండో తరగతి విద్యార్థులను చితకబాది.. వారి కళ్లల్లో కారం చల్లినట్లు తేలడంతో ఆదివారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యాయుడు శంకర్ నందిపేట్ మండలంలోని మాయాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పోస్టింగ్, కానీ కుద్వాన్పూర్లో డిప్యూటేషన్పై విధులు నిర్వహిస్తున్నారు.విద్యాబుద్ధులు నేర్పాల్సిన టీచర్ సైకోలా మారి.. నందిపేట మండలం కుద్వాన్ పూర్ ప్రాథమిక పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు విచక్షణరహితంగా వ్యవహరించారు. చిన్నారులని కూడా చూడకుండా కంట్లో కారం కొట్టి చిత్రహింసలు పెట్టాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పాఠశాలలోని రెండు, మూడో తరగతి చదువుతున్న 10 మంది విద్యార్థులను సదరు ఉపాధ్యాయుడు ఇష్టం వచ్చినట్లు కొట్టాడు. అల్లరి చేస్తున్నారనే కారణంతో వారిని కొట్టడంతో పాటు కంట్లో కారం పోశాడు. ఇటీవల ఈ ఘటన జరగ్గా మరుసటి రోజు నుంచి ఆయన బడికి రావడం మానేశాడు.తల్లిదండ్రులు రావడంతో.. పిల్లలను కొట్టిన తర్వాత బడికి రావడం మానేసిన ఉపాధ్యాయులు శనివారం తిరిగి హాజరయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని అతడిపై దాడికి యత్నించారు. దీంతో సదరు ఉపాధ్యాయుడు పారిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, ఎంఈవో పాఠశాలకు చేరుకొని వివరాలు సేకరించారుఘటనపై నందిపేట ఎంఈవో గంగాధర్ విచారణ చేపట్టారు. ఈ ఘటనపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆయమ్మ నుంచి వివరాలను సేకరించారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు డీఈవోకు అందజేశారు. దీంతో డీఈవో చివరకు ఉపాధ్యాయుడు శంకర్ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# శోభన్ మృతి ఆదివాసి గిరిజన ప్రజలకు తీరని లోటు

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ములుగు మండల కమిటీ సభ్యులు ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కామ్రేడ్ దబ్బాగట్ల శోభన్ మృతి ఆదివాసి గిరిజన ప్రజలకు మరియు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పార్టీకి తీరని లోటు అని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంక రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు జగ్గన్న గూడెం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకులు రత్నం ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించిన శోభన్ సంతాప సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి మరియు రత్నం రాజేందర్ లు మాట్లాడుతూ, ఈ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసి గిరిజనుల సమస్యల పైన నిరంతరం అధ్యయనం చేస్తూ ఆయా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అధికారుల దృష్టికి తీసుకుపోతూ ఆదివాసి గిరిజన ప్రజలకు జరుగుతున్న అన్యాయాల పైన నిరంతరం అధికార యంత్రాంగాన్ని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ పనిచేసిన కామ్రేడ్ దబ్బాగట్ల శోభన్ గారి మృతి చాలా బాధాకరమని నిరంతరం ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల పోడు భూముల కోసం బొగ్గుల వాగు పై వంతెన నిర్మించాలని అంకన్న గూడెం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని ట్రైకర్ రుణాలు విడుదల చేయాలని గిరిజన ప్రజల హక్కుల కోసం నిరంతరం పనిచేసేవాడని గతంలో జగ్గన్నగూడెం ఏజెన్సీ ప్రాంతంలో పోడు రైతుల హక్కుల కోసం 2006 లో మీడియం బాబురావు గారి ఆధ్వర్యంలో జగ్గన్నగూడెం లో నిర్వహించిన పోడు యాత్రలో భాగంగా ఆకర్షితుడైన శోభన్ అప్పటినుండి ఇప్పటివరకు పార్టీ అడుగుజాడల్లో నడుస్తూ పోడు భూములకు హక్కుపత్రాలు సాధించడంలో తునికాకు కూలీల డబ్బులు మంజూరు చేయించడంలో ఇతర సమస్యలను పరిష్కరించడంలో చాలా కృషి చేశాడని కొనియాడారు ఈ క్రమం లో నే ప్రమాదవశాత్తు జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందడం జీర్ణించుకోలేక పోతున్నామని ఆయన లేకపోవడం ఆదివాసి గిరిజన ప్రజలకు మరియు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కు తీరని లోటు అని అన్నారు. ఆయా ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది ప్రజలు యువకుల సమస్యల పైన ఉద్యమాలు చేసిన శోభన్ బాబు ను ఆదర్శంగా తీసుకొని ప్రజలు యువకులు ఆయన బాటలో గిరిజన ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) %జూవీ% తో కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుండెబోయిన రవి గౌడ్ రత్నం ప్రవీణ్ రూపు సింగ్ కొండల్ రావు పాణి సునీల్ సంతోష్ తదితరుల తో పాటు 200 ల మంది పాల్గొన్నారు.

# ఘనంగా బాదం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు

### సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

### శుభాకాంక్షలు తెలియజేసి అభిమానం చాటుకున్న నాయకులు, కార్యకర్తలు



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. బాదం ప్రవీణ్ పుట్టినరోజును పురస్కరించుకొని మంత్రి సీతక్క ఆయనకు శాలువా కప్పి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ ములుగు అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ములుగు జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో బాదం ప్రవీణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా జిల్లాలోని కళాకారులు సైతం బాదం ప్రవీణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం పాటు ప్రతినిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న బాదం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు శనివారం ములుగు లో ఘనంగా జరిగాయి. రైస్ మిల్లర్ల అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ జిల్లా రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న బాదం ప్రవీణ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా ప్రజానికం పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపి తమతమ అభిమానాన్ని తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తన పుట్టినరోజు వేడుకలు ఈ ఏడాది అంగరంగ వైభవంగా జరిగాయని, తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా బాదం ప్రవీణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాపన్నపేట నుండి కొంపల్లి వరకు డబుల్ రోడ్డు విస్తరణ కోసం ఎమ్మెల్యే కు వినతి

### కొత్తపల్లి రోడ్డును పూర్తి చేయాలి

### సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



**అక్షరవిజేత, పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట నుండి కొంపల్లి వరకు డబుల్ రోడ్డు విస్తరణ, కొత్తపల్లి వంతెన వద్ద పెండింగ్ లో ఉన్న రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ పాపన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావుకు వినతి పత్రం అందజేశారు. పాపన్నపేట నుంచి కొంపల్లి వరకు పది కిలోమీటర్ల సింగిల్ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, అనేక మూలమలుపులు ఉండడం వలన మండల కేంద్రానికి రాకపోకలు సాగించే ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. కొత్తపల్లి వంతెన వద్ద పెండింగ్ లో ఉన్న రోడ్డు నిర్మాణానికి సైతం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లన్నగారి ప్రశాంత్ రెడ్డి, పార్టీ నాయకులు బాబర్, డీలర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# దేవాలయంలో ఘనంగా భజన సమాప్తి







**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ పట్టణ సమీపంలోని శరీరంటేశ్వర ఈశ్వర దేవాలయంలో ఘనంగా భజన సమప్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వాలి శాంత్ కుమార్ అధ్యక్షతన భజన కార్యక్రమం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి హిందువుల పండుగ రోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు మహిళా భారీ ఎత్తున పాల్గొన్నారు

# అసలు జంక్ ఫుడ్ అంటే ఏమిటి..? దీన్ని తింటే ఎలాంటి దుష్పరిణామాలు కలుగుతాయి..?



సాయంత్రం అయిందంటే చాలు.. చాలా మంది జంక్ ఫుడ్ తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. వేడి వేడిగా నూనెలో వేయించి తీసే పకోడీలు, పునుగులు, బజ్జీల వంటి వాటితోపాటు పిజ్జాలు, బర్గర్స్, చాట్, చిప్స్ వంటివి తినేందుకు ఇష్టపడుతుంటారు. సాయంత్రం సమయంలో సహజంగానే చాలా మందికి కాస్త ఆకలిగా అనిపిస్తుంది. దీంతో జంక్ ఫుడ్ను తిని పొట్ట నింపుకుంటారు. అయితే వాస్తవానికి ఇలా జంక్ ఫుడ్ను తరచూ తినడం అసలు ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. జంక్ ఫుడ్ అంటే.. అత్యధికంగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు అని అర్థం. ఇవి క్యాలరీలను అధికంగా ఇస్తాయి. పోషకాలు అసలు ఏమాత్రం ఉండవు. విటమిన్లు, మినరల్స్, ఫైబర్ వంటి పోషకాలు ఈ పదార్థాల్లో ఉండవు.

**తీవ్రమైన అలసట, నీరసం..**

జంక్ ఫుడ్ అంటే యువతకు పిజ్జాలు, బర్గలు, ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్, శీతల పానీయాలు, చాక్లెట్లు, కేకులు గుర్తుకు వస్తాయి. కానీ బజ్జీలు, సమోసాలు వంటివి కూడా జంక్ ఫుడ్ కిందకే వస్తాయి. అవేమో విదేశీ జంక్ ఫుడ్, ఇవి స్వదేశీ జంక్ ఫుడ్ అన్నమాట. వాటికి, వీటికి పెద్ద తేడా ఉండదు. వేటిని తిన్నా కూడా ఆరోగ్యానికి హానికరమే. జంక్ ఫుడ్ వాస్తవానికి చాలా రుచిగా ఉంటుంది. కనుకనే చాలా మంది ఆ రుచికి దాసోహం అంటారు. తిన్న కొద్దీ తినాలపిస్తుంది. అందుకు కారణం వాటిల్లో వాడే పదార్థాలే అని చెప్పవచ్చు. వాటి వల్ల ఆరోగ్యంపై తీవ్ర దుష్పరిణామాలు ఏర్పడుతాయి. జంక్ ఫుడ్లో రిఫైన్ చేయబడిన పిండి పదార్థాలు, చక్కెరలు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్ను అమాంతం పెంచేస్తాయి. దీని వల్ల కణాలకు త్వరగా గ్లూకోజ్ లభించదు. దీర్ఘకాలంలో ఇది డయాబెటిస్కు దారి తీస్తుంది. తీవ్రమైన అలసట, నీరసం, బద్దకం కూడా ఉంటాయి. అందుకనే కొందరు జంక్ ఫుడ్ తిన్న వెంటనే బద్దకంగా కనిపిస్తారు.

**జీర్ణ సమస్యలు..**

జంక్ ఫుడ్లో ఫైబర్ అసలే ఉండదు. ఉన్నా చాలా తక్కువ మొత్తంలో ఉంటుంది. అందువల్ల అలాంటి ఫుడ్స్ను తింటే జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. దీంతో కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. జంక్ ఫుడ్లో కొవ్వులు అత్యధిక స్థాయిలో ఉంటాయి. ఇవి జీర్ణం అయ్యేందుకు చాలా సమయం పడుతుంది. దీంతో అజీర్తి వస్తుంది. పైగా ఈ కొవ్వులు శరీరంలో అధికంగా చేరితే క్యాలరీలు చేరి బరువు పెరుగుతారు. జంక్ ఫుడ్ను తినడం వల్ల రక్తంలో షుగర్ స్థాయిలు అసాధారణ రీతిలో ఉంటాయి. దీంతో అది మూడ్పై కూడా ప్రభావం చూపిస్తుంది. ఏకాగ్రత దెబ్బ తింటుంది. ఏ పనిపై దృష్టి పెట్టలేకపోతారు. జ్ఞాపకశక్తి సైతం నశిస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం జంక్ ఫుడ్ను తినడం వల్ల తీవ్రమైన డిప్రెషన్, ఆందోళన బారిన పడతారని తేలింది. ఇది మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది.

**డయాబెటిస్, హార్ట్ ఎటాక్..**

జంక్ ఫుడ్ను తింటే వాటిల్లో ఉండే చక్కెర, పిండి పదార్థాల కారణంగా రక్తంలో ఇన్సులిన్ స్థాయిలు అమాంతం పెరుగుతాయి. దీంతో హార్మోన్లలో తీవ్రమైన మార్పులు వస్తాయి. ఇది శరీరంలో అంతర్గతంగా వాపులకు దారి తీస్తుంది. మొటిమలకు సైతం కారణమవుతుంది. మీకు సడెన్గా మొటిమలు వస్తున్నాయంటే మీరు జంక్ ఫుడ్ను అధికంగా తింటున్నారేమో చెక్ చేసుకోండి. ఈ ఫుడ్ను ఎక్కువగా తింటుంటే ఆ అలవాటును మానే ప్రయత్నం చేయండి. దీంతో మొటిమలు వాటంతట అవే తగ్గిపోతాయి. అలాగే జంక్ ఫుడ్ను తరచూ అధికంగా తినడం వల్ల బరువు పెరిగి టైప్ 2 డయాబెటిస్ బారిన పడే అవకాశాలు ఉంటాయి. ఈ ఫుడ్లో సోడియం అధికంగా ఉంటుంది కనుక ఇది కిడ్నీలపై ప్రభావం చూపిస్తుంది. దీంతో దీర్ఘకాలంలో కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంటుంది. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్ అధికంగా చేరి రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడుతాయి. ఇది గుండె పోటుకు కారణమవుతుంది. కనుక జంక్ ఫుడ్ను తింటున్నవారు ఇప్పటికైనా ఆ ఆహారాలను తినడం తగ్గించాలి.

## మీరు జుట్టుకు ఏ హెయిర్ ఆయిల్‌ను వాడుతున్నారు..? జుట్టు స్థితిని బట్టి ఎలాంటి ఆయిల్‌ను వాడితే మంచిది..?



శిరోజాల సంరక్షణకు ప్రస్తుతం అందరూ ప్రాధాన్యతను ఇస్తున్నారు. స్త్రీలే కాదు పురుషులు కూడా తమ కురులను అందంగా మార్చుకుంటున్నారు. అయితే అన్నీ బాగానే పాటిస్తుంటారు కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనే సరైన జాగ్రత్తలు తీసుకోరు. దీంతో జుట్టు సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. అలాగే ఈ ఆయిల్ వల్ల చర్మం కూడా జిడ్డుగా మారుతుంది. ఇక కొందరు ఎప్పుడు పడితే అప్పుడే హెయిర్ ఆయిల్‌ను అప్లై చేస్తుంటారు. కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. అప్పుడే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. మన జుట్టుకు అన్ని ఆయిల్స్ సరిపోవు. ఎలాంటి హెయిర్ ఆయిల్ ఎవరికి మేలు చేస్తుంది.. అన్న వివరాలను తెలుసుకుని అప్పుడు ఆయిల్‌ను ఉపయోగించాలి. దీంతో మంచి ఫలితాలు రాబట్టవచ్చని బ్యూటిషియన్లు చెబుతున్నారు. ఇక ఎలాంటి ఆయిల్‌ను జుట్టుకు వాడితే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### కొబ్బరినూనె..

సాధారణంగా కొబ్బరినూనెను అధిక శాతం మంది జుట్టుకు వాడుతుంటారు. ఇది జుట్టు కుదుళ్ల లోపలికి కూడా వెళ్లగలదు. దీంతో శిరోజాలకు పోషణ లభిస్తుంది. కొబ్బరినూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. దీని వల్ల తలలో ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ కారణంగా చుండ్రు సమస్యతో బాధపడేవారు కొబ్బరినూనెను వాడితే మంచి ఫలితం ఉంటుంది. ఈ నూనెలో మన జుట్టుకు అవసరం అయ్యే ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. అలాగే విటమిన్లు ఇ, కెలతోపాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవన్నీ జుట్టుకు పోషణను అందిస్తాయి. కొబ్బరినూనెను జుట్టుకు వాడుతుంటే శిరోజాలు సుతి మెత్తగా మారుతాయి. శిరోజాల ఎదుగుదలకు కొబ్బరినూనె ఎంతో సహాయం చేస్తుంది.

### జొజొబా ఆయిల్..

మార్కెట్‌లో మనకు జొజొబా ఆయిల్ కూడా లభిస్తుంది. జొజొబా అనే మొక్కకు చెందిన గింజల నుంచి ఈ నూనెను తీస్తారు. ఈ మొక్కలు అమెరికాలోని ఎడారుల్లో పెరుగుతాయి. ఈ విత్తనాలను డీర్ నట్స్‌అని కూడా పిలుస్తారు. అమెరికన్లు తమ జుట్టుకు ఎక్కువగా జొజొబా ఆయిల్‌ను ఉపయోగిస్తుంటారు. జుట్టు బాగా పొడిగా మారిన వారు, తరచూ తలంతా పొడిగా మారుతున్న వారు ఈ నూనెను వాడాలి. జిడ్డు చర్మం అయ్యే వారు ఈ నూనెను వాడకూడదు. ఇక శిరోజాల సంరక్షణకు ఆలివ్ ఆయిల్ కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది జుట్టును మంచి కండిషనింగ్‌లో ఉంచుతుంది. గ్రీకులు ఆలివ్ ఆయిల్‌ను అధికంగా ఉపయోగిస్తారు. జుట్టు బాగా పలుచగా ఉన్నవారు, జుట్టు బాగా రాలిపోతున్న వారు ఆలివ్ ఆయిల్‌ను వాడితే మేలు జరుగుతుంది. ఇది శిరోజాల పెరుగుదలకు కావల్సిన పోషణను అందిస్తుంది.

### ఆముదం..

మన పెద్దలు ఎంతో పూర్వం కాలం నుంచి ఆముదాన్ని జుట్టుకు ఉపయోగిస్తున్నారు. దీని వాసన కారణంగా చాలా మంది దీన్ని జుట్టుకు ఉపయోగించరు. కానీ దీన్ని తలకు మర్దనా చేసి 2 గంటల పాటు ఉండి తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే శిరోజాలు నల్లగా మారుతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా ఉంటుంది. ఆముదంతో ఇలా మసాజ్ చేస్తుంటే తలపై ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఆముదం జుట్టుకు పెట్టడం ఇష్టం లేని వారు ఇలా మసాజ్ చేస్తే చాలు. ఎంతో ప్రయోజనం పొందవచ్చు. అలాగే బాదం నూనె కూడా జుట్టుకు ఎంతో మేలు చేస్తుంది. ఇది జిడ్డు లేని నూనె. జిడ్డు చర్మం ఉన్నవారు ఈ నూనెను తలకు వాడాలి. ఇది జుట్టుకు అవసరం అయిన పోషకాలను అందిస్తుంది. ఈ ఆయిల్‌ల ఓలిక్ యాసిడ్, లినోలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి శిరోజాలను సంరక్షిస్తాయి. జుట్టును ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షిస్తాయి. ఇలా జుట్టు రకం, చర్మాన్ని బట్టి ఎవరికి తగిన హెయిర్ ఆయిల్‌ను వారు వాడితే అన్ని రకాలుగా ప్రయోజనాలను పొందవచ్చు.

## క్షయను జయిద్దాం

క్షయ అనుక్షణం భయపెట్టించే అంటువ్యాధి. నాలుగు వేల సంవత్సరాలుగా మానవ మనుగడను శాసిస్తున్న మహమ్మారి. భూమ్మీద క్షయ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నది భారతదేశంలోనే. ప్రపంచవ్యాప్తంగా సుమారు కోటి ఎనభై లక్షల మంది టీబీతో బాధపడుతుండగా, అందులో నాలుగో వంతు మనదేశంలోనే ఉండటం ఆందోళనకరం. ప్రతి మూడు నిమిషాలకు ఒక రోగి క్షయతో మరణిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ దుస్థితికి కారణం ఈ వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం. నిర్లక్ష్యం. క్షయ ప్రధానంగా ఊపిరితిత్తులకు సోకినప్పటికీ, ఇతర అవయవాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి, రోగులను దీర్ఘకాలం పాటు పీడించే ఈ ప్రాణాంతకమైన వ్యాధి పూర్వాపరాలను తెలుసుకోవడం తప్పనిసరి. మనదేశంలో రోజుకు ఎంతోమంది క్షయతో మరణిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ ముఖ్యంగా హెచ్‌ఐవీ, క్యాన్సర్ రోగులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే రోగులు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇలా ఉంటే 1882 మార్చి 24న క్షయవ్యాధికి కారణమయ్యే సూక్ష్మజీవిని జర్మనీ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ కోచ్ కనుక్కొన్నాడు. వ్యాధి నివారణకు శ్రీకారం చుట్టాడు. దీనికి గుర్తుగా వందేండ్ల తర్వాత నుంచి ఏటా మార్చి 24ను ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినంగా జరుపుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి గురించి అవగాహన చేసుకుందాం.

**ఎలా వస్తుంది?**

ఈ వ్యాధి 'మైకోబ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. దీన్ని ట్యూబర్క్యులోసిస్ (టీబీ) అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధిగ్రస్తులు మాట్లాడినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసిన సందర్భాల్లో గాలిలోకి విడుదల అయ్యే తుంపర్ల వల్ల చుట్టుపక్కల వారికి క్షయ సోకుతుంది. ఈ వ్యాధి రెండు రకాలు. మొదటిది ఊపిరితిత్తుల క్షయ, రెండోది ఇతర అవయవాల క్షయ. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించేది ఊపిరితిత్తుల క్షయ.

**వ్యాధి లక్షణాలు**

2 వారాలు లేదా అంతకంటే ఎక్కువ రోజులు దగ్గు రావడం.
సాయంత్రం, రాత్రి సమయాల్లో జ్వరం, చెమటలు పట్టడం.
అవాంఛనీయంగా బరువు తగ్గడం.
ఆకలి మందగించడం.
ఆయాసం, నీరసించిపోవడం.
దగ్గుతోపాటు తెమడలో రక్తం పడటం.

ఎలా నిర్ధారిస్తారు?

తెమడ పరీక్ష ద్వారా వ్యాధిని గుర్తిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో డీఎన్ఏ పరీక్ష ద్వారా కూడా బ్యాక్టీరియాను గుర్తిస్తారు.

**నివారణ సాధ్యమేనా?**


క్షయను వందశాతం నివారించవచ్చు. అయితే, వ్యాధిని సకాలంలో గుర్తిస్తేనే ఇది సాధ్యమవుతుంది. ఈ దిశగా ముందుగా క్షయ వ్యాధిపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉండాలి. వ్యాధి లక్షణాలు కనిపించగానే, లేదంటే రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి ఉన్నట్టు తేలితే వెంటనే మందులు వాడటం మొదలుపెట్టాలి. వైద్యులు సూచించిన మందులను రోగి తు.చ. తప్పకుండా ఆరు నెలలు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుంది. కానీ, కొంతమంది దగ్గు, జ్వరం తగ్గగానే నెల రోజుల్లోనే మందులు మానేస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరం. దీనివల్ల రెండో రకం క్షయ, అంటే మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ ఎండీఆర్ టీబీ వస్తుంది. దీని చికిత్స కాలం 9 నెలల నుంచి ఏడాది కాలం దాక ఉంటుంది. ఈ రకం క్షయకు చికిత్స వ్యయం కూడా ఎక్కువే. పైగా దుష్ప్రభావాలూ అధికంగా ఉంటాయి. ఈ దశలో కూడా మందులు వాడటం నిర్లక్ష్యం చేస్తే వ్యాధి మరింత ముదురుతుంది. ఎక్స్‌టెన్సివ్‌లీ డ్రగ్ రెసిస్టెంట్ ఎక్స్‌డీఆర్ టీబీగా రూపాంతరం చెందుతుంది. ఈ దశలో చికిత్స అందించినా పెద్దగా ప్రయోజనం ఉండదు! ఈ మధ్యకాలంలో ఎండీఆర్, ఎక్స్‌డీఆర్ కేసుల సంఖ్య పెరుగుతుండటం బాధాకరం. కాబట్టి, క్షయ గురించి అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రజలు కూడా క్షయ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 40 శాతం కన్నా ఎక్కువ మంది వరకు టీబీ ఇన్ఫెక్షన్‌కు లోనైన వాళ్లు ఉంటారు. అయితే, ఇన్ఫెక్షన్‌కు గురైన వాళ్లందరికీ క్షయ రాదు. వాళ్లలో రోగ నిరోధక శక్తి తగ్గడం, తగిన పోషకాహారం తీసుకోని సందర్భంలో ఇన్ఫెక్షన్ వ్యాధిగా మారే ప్రమాదం ఉంది. హ్యూమన్ ఇమ్యూనో వైరస్ (హెచ్‌ఐవీ), క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధి బాధితుల్లో టీబీ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. సకాలంలో వ్యాధిని నిర్ధారించి, కచ్చితమైన మోతాదులో, పూర్తికాలం మందులు వాడితే టీబీని 6 నెలల్లో వంద శాతం నివారించవచ్చు.

**డ్రగ్ రెసిస్టెంట్ కేసులకూ మందులు**



డ్రగ్ రెసిస్టెంట్ కేసులకు అంటే మందులు వాడిన తర్వాత, వివిధ కారణాల వల్ల రెండోసారి టీబీ బారినపడిన రోగులకు ప్రస్తుతం మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. గతంలో డ్రగ్ రెసిస్టెంట్ కేసుల్లో కేవలం 30 శాతం మాత్రమే ఫలితాలు ఉండేవి. ఇప్పుడు 60 నుంచి 65 శాతం వరకు ఫలితాలు కనిపిస్తున్నాయి.

# వంతారా ఎంతో వింతేరా..!


















చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు. అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'! అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%ొ%అని అడిగింది తల్లి. 'అవునమ్మా నేను దాన్ని బాగా చూసుకుంటాను' అని చెప్పాడా పిల్లవాడు. అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి. మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది' అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్ అడవి చుక్క అని అర్థం! వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలు భారత్ సహా ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి. అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్ లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది. క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ. వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి. ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి. కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా. వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. 'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళ్లు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!

# కలుపు మొక్కనెలా కలుపుకొని సాగడం?




'మన శత్రువులు వేర్వేరు రూపాలను తీసుకొని ఉండవచ్చు, కానీ మనం మారలేదు. మన పోరాటాలు మారలేదు. అదే డీఎంకే' అని కలైవానర్ అరంగంలో 2024, అక్టోబర్ 5న ఆ పార్టీ ఎంపీ తిరుచ్చి శివ రాసిన ఐదు పుస్తకాలను ఆవిష్కరించిన సందర్భంగా తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ సందేశమిచ్చారు. ప్రఖ్యాత వర్ధమాన సినీ నటుడు, ప్రగతిశీల వాది అయిన ప్రకాష్‌రాజ్ కూడా పాల్గొన్న ఆ సమావేశంలోనే చరిత్రను మార్చడానికి, పుకార్లను వ్యాప్తి చేయడానికి, అసత్యాల ఆయువు పెంచడానికి రాజకీయ శత్రువులు నిరంతరం చేసే ప్రయత్నాలను ఓడించడానికి సత్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంచడమే పరిష్కారమని కూడా అన్నారు. నిజమే, సాంఘిక దురాచారాలు, ఆత్మగౌరవం, తమిళ అస్తిత్వం అంశాలపై ఎటువైపు నుంచి దాడి ఎదురైనా, ఏ శక్తులతో తలపడాల్సిన సందర్భం ఎదురైనా డీఎంకే నిర్మాతలైన అన్నాదురై నుంచి కరుణానిధి వరకు పెరియార్ మార్గాన్ని మదిలో ఉంచుకునే జనాన్ని నడిపించారు. జస్టిస్ పార్టీ, ద్రవిడార్ కళగం అనుభవాల నుంచి తమిళనాడు రాష్ట్ర రాజకీయ అస్తిత్వం కోసం ద్రవిడ మున్నేట్ర కళగం చాలా స్పష్టమైన కార్యాచరణనే సుదీర్ఘకాలం ఆచరణాత్మకంగా నమ్ముకున్నది. దానివల్లనే ఒక ప్రాంతీయ పార్టీ ఏడున్నర దశాబ్దాల పాటు క్రియాశీలకంగా మనుగడ సాగించడమే కాదు రాష్ట్ర, దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన అధ్యాయాన్ని సంపాదించగలిగింది. అయితే తాజాగా స్టాలిన్ నేతృత్వంలో ఆ పార్టీ ప్రారంభించిన డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటంలో దక్షిణాది రాష్ట్రాల హక్కుల నినాదంతో పాటు ఎన్నికల రాజకీయాల్లో తమిళ ఏజెండాను భావోద్వేగ అంశంగా నిలబెట్టి, రాజకీయ విరోధులను నిలువరించాలనే డీఎంకే సహజమైన ఎత్తుగడ కూడా ఇమిడి ఉన్నదనేది ఎవరూ కాదనలేని వాస్తవం. అయితే ఆ పార్టీ ఎత్తుకున్న డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటాన్ని, త్రిభాషా విధానానికి నిరసనగా వినిపిస్తున్న వాదనను యూజీసీ ప్రతిపాదనల వెనుక రాష్ట్రాల హక్కుల హననం వైఖరిని తేటతెల్లం చేయడాన్ని సమాఖ్య విధానాన్ని, రాజ్యాంగస్ఫూర్తిని విశ్వసించే వారెవరైనా సమర్థించి తీరవలిసిందే. అయితే, తమిళనాడు ప్రయోజనాలకు, ఆత్మ గౌరవానికి స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం బలమైన విరోధిగా నిలబడిన కాంగ్రెస్ పార్టీని కూడా తాజాగా ప్రతిపాదిస్తున్న పోరాట జట్టులో కలుపుకొని సాగాలనే అంశంపైనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం కాకుండా ఉండలేవు. ఆనాటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని అన్యాయమైన విధానాల నుంచి ఇండిపెండెంట్ ఇండియాలో సుదీర్ఘకాలం తమిళనాడు రాష్ట్ర ప్రజలు ఎదుర్కొన్న దుఃఖపూరితమైన అనుభవాలకంటే ఎన్నో రెట్ల ఎక్కువ వేదనను తెలంగాణ రాష్ట్రం అనుభవించిందన్నది చరిత్ర చెప్తున్న సత్యం. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్లు చెల్లనేరవని న్యాయస్థానాలు తప్పుపట్టడంపైనే పెరియార్ నిప్పుల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి ఇప్పటికైనా మారిందా అంటే వెయ్యి జీవులను మింగిన రాబందు, మళ్లీ అవకాశం కోసం ఆవు మొహం పెట్టుకొని తిరుగుతున్న విధంగానే ఉన్నది. అందుకే మొన్నటికి మొన్న ఇండియా కూటమిలోనే ఉన్న ఢిల్లీ రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించేందుకు పావులు కదిపి, బీజేపీ గెలుపునకు సహకరించింది. ఈ కుట్రను స్వయంగా రేవంత్ రెడ్డే బయటపెట్టాడు. ఢిల్లీ ఎన్నికల ఫలితాల అనంతరం కేజ్రీవాల్ పార్టీ ఓటమికి వ్యూహాలు పన్నిందే కాంగ్రెస్ పార్టీ అని బీరాలు పలికాడు. సిరా రాతలు ఆరకమునుపే దేశ రాజ్యాంగా న్ని బ్రాహ్మణ డాక్యుమెంట్‌గా వర్ణించి, ప్రత్యేక ద్రవిడనాడు దేశమే కావాలంటూ వేర్పాటు ఉద్యమాన్ని రగిలించాడు. దాంతో మొదటి ప్రధాని నెహ్రూ రాజీకి వొచ్చేలా, తొలి రాజ్యాంగ సవరణ జరిగేలా చేసి, స్వతంత్ర దేశంతో అడుగులు కలపడంలోనే హక్కుల పట్ల రాజీలేనితనాన్ని తమిళజాతి చూపించగలిగింది. అదే స్ఫూర్తితో 1949లో మొదలైన డీఎంకే, కాంగ్రెస్ పార్టీ అన్యాయమైన రాజకీయాలను ప్రజల్లో ఎండగడుతూ, ఎట్టకేలకు 1967 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి అధికారం హస్తగతం చేసుకున్న తొలి ప్రాంతీయ పార్టీగా చరిత్రలో నిలిచింది. ఇలా చాలా స్పష్టాతి స్పష్టంగా తొలి నాటనే తమ రాష్ట్ర ఆత్మగౌరవానికి రాజకీయ శత్రువు కాంగ్రెస్ పార్టీనే అనే కీలక అంశాన్ని సైద్ధాంతికంగా ద్రవిడియన్ భావజాలంలో మిళితం చేసి ప్రజలందరి హృదయాల్లో నాటగలిగింది. అయితే, 2014 నాటికే పూర్తిగా తమిళనాట కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా నిర్వీర్యం చేసి, డీఎంకే ఆశ్రిత సంస్థగా లొంగదీసుకోగలిగింది. అయితే డీఎంకే మూల సిద్ధాంతకర్తలైన పెరియార్, అన్నాదురై విశ్వసించిన ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం, రాష్ట్రాల ఆత్మ గౌరవం తదితర మౌలికమైన రాజ్యాంగ అంశాల పట్ల అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఒక తీరున, విపక్షంలో ఉన్న రాష్ట్రాల్లో మరో తీరున అపరిచితుడు సినిమాలో వలె భిన్న మొహాలతో ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ పార్టీని కూడా రాష్ట్రాల హక్కుల సాధన పోరులో కలుపుకొని సాగాలనుకోవడంపై ఏకాభిప్రాయానికి రావడం కష్టం. కాంగ్రెస్ అనే కలుపు మొక్కను కూటమిలో పెట్టుకొని రాష్ట్రాల హక్కుల ఉద్యమాన్ని ప్రాంతీయ రాజకీయశక్తులు కొనసాగించడం ఏమిటనే ఆందోళన వ్యక్తమౌతున్నది. రాజ్యాంగానికి తూట్లు పొడవడంలో, సమాఖ్య స్ఫూర్తికి కళంకం తేవడంలో, కాంగ్రెసేతర గవర్నమెంట్‌లను కూలదోయడంలో, అంతెందుకు బడుగు వర్గాలకు అవకాశాలను దూరం చేయడంలో హస్తం పార్టీ అతి పెద్ద పాపాలపుట్టనే కదా? నంబుద్రీపాద్ నుంచి ఎన్టీఆర్ దాకా దక్షిణ భారతదేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూల్చివేసిందే కాంగ్రెస్ పార్టీ. డీలిమిటేషన్‌తో పాటు హిందీ భాష, యూజీసీ నిబంధనల వివాదంలో తొలి అడుగు వేసిందే కాంగ్రెస్ పార్టీ కేంద్ర సర్కార్లు. 1937లోనే నాటి మద్రాస్ ప్రెసిడెన్సీలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తే, మూడేండ్ల పాటు ఉధృతంగా వ్యతిరేక పోరాటం నడిచింది. దానివల్లనే హిందీ, ఇంగ్లీష్‌లను అధికార భాషలుగా గుర్తించారు. మళ్లీ 15 ఏండ్ల తర్వాత హిందీని ఇదే కాంగ్రెస్ పార్టీ సర్కార్ జాతీయ అధికార భాషగా ప్రకటించే ప్రయత్నం చేసింది. అయితే తమిళనాడు వ్యతిరేకతకు జడిసి 1963 అధికార భాషా చట్టంలో హిందీతో పాటు ఇంగ్లీష్ ను చేర్చారు. అలాగే, 2009, 2011లో రాష్ట్రాల విద్యాహక్కులు హరించే ప్రయత్నం కాంగ్రెస్ చేసిం ది. పశ్చిమబెంగాల్, తమిళనాడు నిరసించడంవల్లనే వెనక్కి తగ్గారు. ఇలాంటి ధోరణిలో బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే. అంతెందుకు రిజర్వేషన్ల కోసమే ప్రత్యేక ద్రవిడనాడు పోరాటం చేసిన తమిళనాడు రాష్ట్ర మేధావులు, నేతలకు.. ప్రత్యేక దేశం గా, అనంతరం ప్రత్యేక రాష్ట్రంగా వర్ధిల్లిన తెలంగాణపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎలా దాడి చేసి, ఐదున్నర దశాబ్దాలు ఎలా అడుగడుగునా వంచించిందో చరిత్ర సాక్షిగా తెలియకుండా ఉండదు. తమిళనాడు కంటే తెలంగాణ, డీఎంకే కంటే బీఆర్ఎస్ ఎన్నో రెట్లు ఎక్కువ నిర్బంధాన్ని, నష్టాన్ని, కష్టాలను కాంగ్రెస్, బీజేపీల వల్ల అనుభవించాయి. ఎంతో వైవిధ్యమైన ఉన్నతమైన చరిత్రనూ, త్యాగాలనూ తెలంగాణ ప్రజలు పండించారు. కానీ, తెలంగాణలో హస్తం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ నుంచి మంత్రివర్గ విస్తరణ వరకు, ప్రతి పైసా ఖర్చుపెట్టడం కోసం 37 సార్లు ఢిల్లీ వెళ్లి, గాంధీల అనుమతి తీసుకునే పరిస్థి తి ఏర్పడింది. ఇది త్యాగాల తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలు బలితీసుకోవడం కాదా? ఇలా ఇంకా మారని, మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రాంతీయ రాజకీయ శక్తులను వేటాడుతామని కేజ్రీవాల్ ఉదాహరణతో తేటతెల్లం చేస్తున్న కాంగ్రెస్‌ను కలుపుకొని సాగడం వల్ల ప్రాం తీయ పార్టీలకు, రాష్ట్రాలకు ముప్పే. బీఆర్ఎస్, డీఎంకే తదితర పార్టీల పుట్టుక, సుదీర్ఘ పోరాటం, త్యాగాల వెనుక ప్రాంతీయ ఆకాంక్షలున్నాయి. కాబట్టి డీఎంకే తాజా పోరాట ఎజెండాలో ఎంత న్యాయమున్నదో, జట్టులో కపట కాంగ్రెస్‌ను కలుపుకొనిపోవడంలో అంతే నష్టమున్నది. పైగా అధికారంలో ఉన్నంత మాత్రాన తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి లాంటి ఢిల్లీ దళారీ పాలకుల నేతృత్వంలో రాష్ట్రాల హక్కుల సాధన పోరు రెండో సమావేశం జరపాలని నిర్ణయించడం ప్రజాస్వామ్యవాదులకు ఎబ్బెట్టుగా అనిపిస్తున్నది. డీఎంకే, బీఆర్ఎస్ తలపెట్టిన పోరాటాన్ని, కాంగ్రెస్ కలుపుమొక్కను తీసేసి కొనసాగించగలిగితే, ఈ జట్టులో అధికారంలో లేకపోయినా సరే మిగతా ప్రాంతీయ పార్టీలు, సంఘాలు, మేధావులను భాగస్వామ్యులుగా మార్చగలిగితే మంచిది.


## బోయింగ్ స్టార్‌లైనర్‌లో మళ్లీ ప్రయాణానికి సిద్ధం.. ప్రకటించిన సునీతా విలియమ్స్..!



అవకాశం వస్తే బోయింగ్ స్టార్ లైనర్‌లో మరోసారి ఐఎస్ఎస్‌కు ప్రయాణానికి సిద్ధంగా ఉన్నామని నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ప్రకటించారు. స్టార్‌లైనర్ క్యాప్సూల్ గతేడాది జూన్‌లో ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లి అక్కడే చిక్కుకుపోగా.. దాదాపు తొమ్మిది నెలల తర్వాత స్పేస్ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ వారిద్దరిని భూమిపైకి తీసుకువచ్చింది. హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్, నిక్ హేగ్ మాట్లాడారు. మిషన్ విజయవంతం అయ్యేందుకు సహకరించిన నాసాకు ధన్యవాదాలు తెలిపింది. గతంలో తీసుకున్న ట్రైనింగ్ తమను ఐఎస్ఎస్‌కు తీసుకువెళ్లేలా సిద్ధం చేసిందని.. దేశవ్యాప్తంగా ఉన్న మిషన్ కంట్రోల్ బృందాలు తాము తిరిగి తమను భూమిపైకి తీసుకురావడం, పునరావాసం, కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు ఎంతో సహకారం అందించారన్నారు. తాను భూమిపైకి వచ్చాక ఇప్పటికే మూడు మైళ్ల దూరం పరుగెత్తానన్నారు. స్పేస్ నుంచి భూమిపైకి వచ్చాక కొన్ని మార్పులు ఉంటాయని.. అందుకు తగినట్లుగా సర్దుబాట్లు అవసరమవుతాయన్నారు. తాను సాధారణ స్థితికి వచ్చేందుకు సహకరించిన ట్రైనర్స్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో తమ టాస్క్‌ల్లో భాగంగా ఎన్నో సైన్స్ ప్రయోగాలు చేపట్టామని, శిక్షణ పొందినట్లు పేర్కొన్నారు. స్టార్‌లైనర్‌కు చాలా సామర్థ్యం ఉందని, అది విజయవంతం కావాలని ఆమె కోరుకుంటున్నట్లు విలియమ్స్ తెలిపారు. బుచ్ విల్మోర్ మాట్లాడుతూ.. బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో తప్పులు ఉన్నాయని.. తాము ఎదుర్కొన్న సమస్యలన్నింటిని పరిష్కరించి.. విజయవంతం చేస్తామన్నారు. ఇదిలా ఉండగా.. సునీతా విలియమ్స్, విల్మోర్ ఇద్దరూ ఐఎస్ఎస్‌లో 286 రోజుల పాటు ఉండిపోయారు. షెడ్యూల్ చేసిన సమయం కంటే 278 రోజులు ఎక్కువ కావడం విశేషం. జూన్ 5న బోయింగ్ తొలి స్పేస్‌షిప్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లారు. ఆ తర్వాత థ్రస్టర్స్ పని చేయకపోవడం, హీలియం లీక్ తదితర సాంకేతిక సమస్యలను ఎదుర్కొంది. దాంతో నాసా స్టార్‌లైనర్‌లో వారిని తీసుకురావడం చాలా ప్రమాదకరమని భావించింది. చివరకు స్పేస్ఎక్స్ సహాయం తీసుకువచ్చేందుకు నిర్ణయించింది. దాంతో ఇద్దరిని భూమిపైకి తీసుకురావడం ఆలస్యమైంది. వారం రోజుల అంతరిక్ష యాత్ర దాదాపు 286 రోజులు సాగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పేస్ఎక్స్, ఎలోన్ మస్క్‌ని మిషన్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరారు. మార్చి 18న ఫ్లోరిడా తీరంలో స్పేస్ఎక్స్ క్యాప్సూల్ వ్యోమగాములను భూమిపై విజయవంతంగా దింపింది.

## అన్వేషి అక్షర తపస్వి..

### నేడు కపిలవాయి లింగమూర్తి జయంతి



కలం బరువును మాత్రమే మోయగల శరీరం, సాహిత్య లోకాలన్నింటినీ తడిమి చూడగల క్రాంత దర్శిత్వం ఆయన సొంతం. ఆయన కలంలోంచి కళ్లు తెరిపించే కవిత్వం జాలువారింది. అబ్బుర పరచే పరిశోధనా గ్రంథాలు అవతరించాయి. ఒకటా రెండా శతాధికం! ఆ మహారచయితే డా. కపిలవాయి లింగమూర్తి (1928 2018). సాహిత్యంలోని క్లిష్టమైన ప్రక్రియలు అనగా చిత్రపది, బంధాలు, శబ్దపది, అలంకారాలు, యతులతో చమత్కారాలు వంటివి వీరిరచనలలో చాలా కనిపిస్తాయి. భాషాసముద్రపు లోతుల్లోకి దిగి తెలుగుపలుకుబడిపై ప్రత్యేకాధికారం పొందారు. ఉమ్మడిపాలమూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి మరుగునపడిన శాసనాలు, చరిత్ర, జానపదుల నోళ్లలో నానే అపూర్వమైన, విలువైన విషయాలను గ్రంథస్థం చేశారు. 'ఒక్క సిరా చుక్కలక్ష మెదళ్ళ కదలిక' అన్న కాళోజీ వాక్యంతో అన్వయిస్తే కపిలవాయి సృజించిన వేల అక్షరాలు ఎంతమంది మెదళ్లకు పదును పెట్టినవో. లింగమూర్తిగారు 1928 మార్చి 31న (ప్రభవ మాఘ శుద్ధనవమి నాడు) నాగర్‌కర్నూలు జిల్లా బలుమూరు మండలం జినుకుంట గ్రామంలో ఒక పండిత వంశంలో మాణిక్యాంబ, వెంకటాచలం దంపతుల గర్భశుక్తి ముక్తాఫలంగా జన్మించినారు. అమరాబాదులో మేనమామగారైన చేపూరు పెద్దలక్ష్మయ్యగారి దగ్గర పెరిగి విద్యాబుద్ధులు నేర్చి సంస్కృతాంధ్ర నిఘంటువులు, పురాణేతిహాసాలు, కావ్యనాటకాలు, జ్యోతిష్య, శ్రౌతాది శాస్త్రాలు నేర్చారు. వారు మొదలు కొంతకాలం స్వర్ణకార వృత్తిపని చేసి తర్వాత ఉద్యోగ జీవితంలోకి మారి అపూర్వమైన సాహిత్య సృజన చేశారు. నిత్య సాహితీ కృషీవలుడైన కపిలవాయి లింగమూర్తి 157దాకా గ్రంథాలు రాశారు. వీనిలో వివిధ ప్రక్రియలలో వెలువరించినవి 94. పరిష్కృత, సంపాదక, సంకలనాల రచనలు 63. ప్రక్రియలలో శతకాలు, కావ్యాలు, ఉదాహరణలు, సంకీర్తనలు, హరికథలు, వచనగేయ పద్యకృతులు 41. వచనరచనలలో ఆధ్యాత్మిక రచనలు, కథలు, నవలలు, నాటికలు, స్థలచరిత్రలు, జీవితచరిత్రలు, నిఘంటువులు, అనువాద రచనలు మొత్తం 53. లింగమూర్తిగారు వివిధ విషయాలపై వందలాదిగా వ్యాసాలు రాశారు. అవి అనేక ప్రముఖ పత్రికలలో ప్రచురింపబడ్డాయి. వానిలో సాహిత్య, ఆధ్యాత్మిక, చారిత్రక, పుస్తకపరిచయాలు, కవులపరిచయాలు, విశ్వకర్మ సాహిత్యవ్యాసాలు ఉన్నాయి. అవి ముద్రితాలు, అముద్రితాలు కలిపి 430 దాకా ఉంటాయి. వీరు చాలామంది రచయితల పుస్తకాలకు ముందుమాటలు, పీఠికలు, అభిప్రాయాలు రాసిపెట్టారు. చాలా పుస్తకాలు పరిష్కరించి వాటికి వివరమైన పీఠికలు రాశారు. అవి అన్నీ కలిపి 320 దాకా ఉంటాయి. ప్రచురించిన గ్రంథాలలో ఆర్యశతకము (చిత్రపది పదాల గారడి), దుర్గాభర్గ శతకము (అలంకార యతి లక్షణాలు), ఉమామహేశ్వరం హరికథ, సుబ్రహ్మణ్యోదాహరణము (పాలెంసుబ్బయ్య జీవితచరిత్ర), ప్రబోధ పటాహము (సామాజిక గేయాలు), శ్రీమత్ ప్రతాప గిరిఖండము (అమరబాదు స్థలచరిత్ర) కుటుంబ గీత (కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను తెలిపే కావ్యం), భాగవత కథాతత్వము (పది భాగవతకథలకు వ్యవహారికమైన వివరణ), గీతాచతుష్పథం (భగవద్గీత, ఉత్తరగీత, ఉద్ధవగీత, భ్రమరగీతల సారాంశము), జీవుడు %-% దేవుడు (పురాణాలలోని సంఘటన లను నేటి సమాజానికి అన్వయిస్తూ రాసిన విశ్లేషాత్మక రచన), పాలమూరు జిల్లా దేవాలయాలు (జిల్లాలోని 300 ప్రాచీన, ఆధునికదేవాలయాల చరిత్ర), గురు గోవిందమాంబ చరిత్ర, ఉమ్మడి పాలమూరు కవిపండిత వంశాలు, యోగులు, ఉప్పునూతల కథ, ఆంధ్ర పూర్ణాచార్యులు (చారిత్రక నవల), పద్యకథా పరిమళం, కపిలవాయి కథానికలు, కావ్యగణపతి అష్టోత్తరము (కావ్యాలలోని 108 గణపతి స్తుతులకు వ్యాఖ్యానం), స్వర్ణశకలాలు (90 కావ్యాల్లోని స్వర్ణాభరణాలను గురించిన వివరణ), రుద్రాధ్యాయము (సామాజిక చారిత్రక వ్యాఖ్యానం) మాంగల్యశాస్త్రము (ప్రాచీన ఆభరణాల విశేషాలు, వివరాలు), హనుమచ్ఛహస్రము (హనుమంతుడి వేయినామాలకు వ్యాఖ్యానము), మా భగోట (సవివర కుటుంబ చరిత్ర), రాజరథం (నాటకం), పీఠికలు (330 పుస్తకాలకు వ్రాసినవి), పామర సస్కృతము (6000 పాలమూరు మాండలికాల సేకరణ), విశ్వ బ్రాహ్మణుల సంస్కృతీ అనుకరణము (కన్నడ నుండి అనువాద రచన) కొన్ని మాత్రమే. పరిష్కృత రచనలలో సాలగ్రామశాస్త్రము, (సాలగ్రామం పుట్టుక వాని భేదాలు, మహత్యము, పూజావిధానము వివరించిన రచన), యోగసక్తా పరిణయము, యయాతి చరిత్ర (అచ్చతెలుగుకావ్యం), ఆరు అముద్రిత శతకాలు, మనోబుద్ధిర్వివాదము, సంక్షిప్త ఆబ్దిక విధానము, శ్రీ మదాంధ్ర పూర్ణాచార్య ప్రభావము ముఖ్యమైనవి. కపిలవాయి ఏడుదశాబ్దాల సాహితీకృషికి గుర్తింపుగా పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవంలో 30-08-2014న గౌరవ డీ.లిట్ సత్కృతిని అందించింది. ఆయన రాసిన శతాధిక గ్రంథాలలో కొన్నింటిని మాత్రం పరిచయం చేస్తాను. ఒక్కొక్క గ్రంథంపైన ఒక్కో పీహెచ్‌డీ చేయొచ్చు. తెలంగాణ పదకోశాల్లో 'పామర సంస్కృతం' విశిష్టమైంది. దశాబ్దాలపాటు పల్లెప్రజలతో మమేకమై ఈ పదాలను, జాతీయాలను, సామెతలను సేకరించారు. ఈ పదకోశ నిర్మాణానికి డా.కపిలవాయి లింగమూర్తిగారిని గడియారం రామకృష్ణశర్మ, వావిలాల గోపాలకష్ణయ్య ప్రోత్సహించారు. ఇక్కడ పామరులు అనగా జానపదులు. తెలంగాణ పల్లె ప్రజలు శిష్ట వ్యావహారిక పదాలని తమకు అనుగుణంగా మార్చుకొని మాట్లాడతారు. 'పామర సంస్కృతం అనగా పామరుడు తాను సంస్కరించుకున్న భాష అనే అర్థంలో ఈ పేరుంచా ను' అని లింగమూర్తి గారు పేర్కొన్నారు. పామర సంస్కృతంలో పదాలకు అర్థాలతో పాటు పద్యపాదాలు, పాటల పల్లవులు, నానార్థాలు, పర్యాయపదాలు, జాతీయాలు, సామెతలు, న్యాయాలు, పదవివరణ, రూపసాధన, పదవ్యుత్పత్తి, అన్యదేశ్యాలు అనుబంధంలో ఇచ్చినవాటిని స్థాలీపులాకన్యాయంగా పరిశీలించడం జరుగుతుంది. ఆయన రాసిన మరో అపూర్వ గ్రంథం మాంగళ్యశాస్త్రం. ఇది తాళపత్రాలలో వారి తాతగారి గ్రంథాలయంలో దొరికింది. మన ఆభరణాలు, వాటి చరిత్ర తెలుగువారి సొమ్ముల స్వరూపాలు, వివాహాభరణాల విశేషాలు వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. ఇంకా ఇందులో మాంగళ్యాల వివిధ రూపాల గురించి, వీస్త్రీల కాలిమెట్టెలు, చేతిగాజుల గురించి కూడా సవివరంగా తెలిపారు. ఇక రెండవది సాలగ్రామం. ఇది వారి కుటుంబచరిత్ర. మా భగోటాకు సంక్షిప్తీకరణ. ఈ ఆత్మకథలో అటు స్వర్ణశిల్పంతోపాటు మరిన్ని విద్యలలో రాణించిన ఒక స్త్రీమూర్తి కనబడుతుంది. ఆమే మేడిపూరు గోవిందమ్మ. చిన్నతనంలో భర్త చనిపోవడంతో తండ్రి, అన్నల వద్ద స్వర్ణశిల్పంతో పాటు అన్నివిద్యలు నేర్చుకున్న ప్రతిభావంతురాలు. ఆమె లింగమూర్తిగారి తాతగారైన సింగవట్నానికి స్వర్ణశిల్పంలో శిక్షణ ఇచ్చింది. తోలుబొమ్మలాట ఆడేవారిలో ఉన్న చిత్రకారులతో పౌరాణిక చిత్రాలు గీయించి సింగవట్నానికి వాటిద్వారా చెక్కడం పనికి కావలసిన చిత్రలేఖనం నేర్పించింది. ఆ కాలంలో ఇటువంటి స్త్రీలు అరుదు. సాలగ్రామం చదివినప్పుడు ఆనాడు విశ్వకర్మలు ఉగాది, దసరా పండుగలను ఎలా జరుపుకునేవారో తెలుస్తుంది.

# 'గ్రోక్' చేయని కేసీఆర్ విశ్లేషణ



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి నెటిజన్లు అడిగిన కొన్ని ప్రశ్నలకు ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' ఇచ్చిన సమాధానాల వార్తలు గత వారాంతంలో వెలువడ్డాయి. నాయకుల గురించి, వారి శక్తి సామర్థ్యాల గురించి ప్రశ్నలకు మనుషులు తమ అభిప్రాయాలు తెలియజేయటం మనకు ఇంతవరకు తెలిసిన విషయం. ప్రపంచం అత్యాధునిక సాంకేతిక యుగంలోకి ప్రవేశిస్తున్న దశలో యంత్రాలు ఆ పని చేయటం ఒక కొత్త అనుభవం. విచిత్రమైన అనుభవం కూడా. కేసీఆర్ గురించి 'గ్రోక్' ఇచ్చిన వివరణలు ఇంతకాలం రికార్డులలో నమోదై, ప్రజలు కూడా మాట్లాడుకుంటున్నవే. అందుకు ఇప్పుడిది ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ధృవీకరణ అన్నమాట. అయితే, కేసీఆర్ నాయకత్వం గురించి ప్రజలు గాని, 'గ్రోక్' గాని శాస్త్రబద్ధంగా చేయని విశ్లేషణలు కొన్నున్నాయి. అవేమిటో చూద్దాం. బీఆర్ఎస్ పార్టీ స్థాపితమై 25 ఏండ్లు పూర్తవుతున్న వేళ ఈ నెల ఆఖరున వరంగల్‌లో రజతోత్సవ సభ జరుపుకోనున్నది. అటువంటి సందర్భాన్ని పురస్కరించుకొని పార్టీ గురించి, నాయకత్వం గురించి, పార్టీ ప్రభుత్వం గురించి చెప్పుకోవలసినవి అనేకం ఉంటాయి. అవన్నీ వర్తమానానికి, భవిష్యత్తుకు అవసరమైనవే గాక, గత చరిత్రలో భాగం కూడా కనుక. తెలంగాణ చరిత్ర, తెలుగు వారి చరిత్ర, దక్షిణాది చరిత్ర, భారతదేశ చరిత్ర, రాష్ట్రాల చరిత్ర, ఫెడరలిజం చరిత్ర, అభివృద్ధి సంక్షేమాల చరిత్ర, పరిపాలనా చరిత్రలతో పాటు నాయకత్వ చరిత్రలలో కూడా ఇవి భాగమవుతాయి. అవి ఏవి? ఏ విధంగా? అన్నది రజతోత్సవ సభలలోగా రాసుకోవటం సాధ్యం కానిది గనుక, ఆ పని ఆ తర్వాతనైనా జరగాలి. ప్రస్తుతానికి వస్తే, 'గ్రోక్' సమాధానాల వివరాలు ఏవైనప్పటికీ అవి ప్రధానంగా రెండు కోణాలను స్పృశించాయి. ఒకటి, యథాతథంగా కేసీఆర్ నాయకత్వం. రెండు, తన పరిపాలన. 'గ్రోక్' పేర్కొన్న వివిధ విషయాలన్నీ ఈ రెండింటిలోకి ఇమిడిపోతాయి. మొదట అనుకున్నట్టు పరిపాలన గురించిన వివరాలు రికార్డులలో నమోదైనవి, ప్రజలు మాట్లాడుకుంటున్నవి, దానితో పాటు ఇప్పుడు 'గ్రోక్' సమాధానాలలోనూ ప్రస్తావనకు వచ్చినవే అయినందున ఇక్కడ మళ్లీ రాయనవసరం లేదు. అయితే ఒకటి, ఈ తెలిసిన విషయాలైనా స్థూలంగా, చెదురుమదురుగా మాట్లాడుకుంటున్నవి, రికార్డులలో సబ్జెక్టుల వారీగా విడివిడిగా పేర్కొంటున్నవి మాత్రమే. వాటన్నింటిని ఒకచోట చేర్చి, ఒక పద్ధతి ప్రకారం విశ్లేషించి, సమగ్ర రూపం ఇచ్చే ప్రయత్నం ఇంకా జరగవలసి ఉన్నది. కేసీఆర్ నాయకత్వ విశ్లేషణ అన్నది కూడా ఇందులో భాగమైనదే. 'గ్రోక్' తన సమాధానాలలో ఆయన నాయకత్వం గురించి ఒకటి రెండు మాటలు ప్రశంసాపూర్వకంగా ప్రకటించింది. అవి ఈ విధంగా ఉన్నాయి. 'శూన్యం నుంచి రాజకీయ శక్తిని సృజించి, తెలంగాణను జాగృతం చేసి, ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి చేసి చూపించిన గొప్ప నాయకుడు. కేసీఆర్ ఈజ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ. రాజకీయాల్లో విశ్వసనీయతకు, నాయకత్వ లక్షణాలకు చిరునామాగా కేసీఆర్‌ను చెప్తాను. టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నిర్మాణంలో, తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమాన్ని ముందుండి నడపడంలో, కేసీఆర్ అన్నీ తానై నిలిచారు. ఆయనకు దూరదృష్టి, పట్టుదల, దార్శనికత అపారంగా ఉన్నాయి'. పరిపాలన గురించిన మాటలు అనేకం ఉన్నప్పటికీ, ప్రస్తుతం చర్చిస్తున్నది నాయకత్వ కోణం గురించి మాత్రమే అయినందున, అందుగురించి 'గ్రోక్' అన్నదేమిటో పైన చూశాము. ఆ మాటలను గమనించినప్పుడు అందులోని ఒక్కొక్క సూక్ష్మమైన మాట వెనుక కనిపించేది చాలా ఉంటుంది. అదే సమయంలో, మొదట అనుకున్నట్లు, కేసీఆర్ నాయకత్వం గురించి 'గ్రోక్' చెప్పనివీ, ప్రజలు గుర్తించనివీ అయిన శాస్త్రీయమైన కోణాలు, విశ్లేషణలు కొన్ని ఉంటాయి. అవేమిటో ఇప్పుడు చూద్దాము. నాయకత్వానికి మొత్తం 12 కోణాలుంటాయి. అవేమిటో ముందు చెప్పుకొని, తర్వాత వివరాలలోకి వెళదాము. అదే క్రమంలో వాటిని కేసీఆర్‌కు వర్తింపజేసేందుకు ప్రయత్నిద్దాము. కోణాలనేవి, 1. విషయ అధ్యయనం, 2. ఆ అధ్యయనం ప్రకారం సిద్ధాంతీకరణ, 3.తనతో ఏకీభవించే ఒక చిన్న బృందాన్ని తొలి దశలో వెంట చేర్చుకోవటం, 4.భావజాల వ్యాప్తి, 5.పార్టీ నిర్మాణం, 6.ప్రజలను కదిలించటం, 7.కదులుతున్న ప్రజలను సంఘటితపరచటం, 8. ఉద్యమ నిర్వహణ, 9.ఉద్యమాన్ని విజయవంతం చేయటం, 10. ఉద్యమ దశ నాటి దార్శనికత ప్రకారం పరిపాలన. 11.ఓటమి ఎదురైనట్లయితే పునరుజ్జీ వం. 12.కొత్త తరం నాయకత్వ తయారీ. కేసీఆర్ ప్రయాణ క్రమాన్ని మొదటినుంచి గమనించినట్లయితే ఈ 12 కోణాలు కూడా మనకు అందులో కనిపిస్తాయి. వీటిని స్థూలదృష్టితో చూసినట్లయితే కొన్నింటి మధ్య తేడా తోచకపోవచ్చు. కానీ, సూక్ష్మదృష్టికి, ఆచరణాత్మకమైన దృష్టికి మాత్రం వాటి మధ్య తేడాలు స్పష్టంగా అర్థమవుతాయి. ఈ 12లో ప్రతి ఒక్కదానిని సమర్థవంతంగా, సక్రమంగా నాయకత్వం నిర్వహించగలిగితే మాత్రమే భవన నిర్మాణంలో ఇటుకలు ఒక్కొక్కటి సరిగా కుదురుకొని గోడ నిలిచే పద్ధతిలో ఉద్యమం తొలిదశ నుంచి చివరివరకు విజయవంతంగా సా గుతుంది. మధ్యలో ఏ ఒక్క ఇటుకను సరిగా పేర్చకున్నా నిర్మాణమంతా భంగపడినట్లుగానే ఉద్యమ విషయంలోనూ జరుగుతుం ది. ఈ పన్నెండు కూడా ఇంజిన్ వెనుక రైలు పెట్టెల వలె ఆటోమేటిక్‌గా సాగేవి కావు. ప్రతి ఒక్క దశను సమర్థవంతంగా నిర్వహిస్తేనే తర్వాత దశ సక్రమంగా ఏర్పాటై నిలిచి నడుస్తుంది. పై 12 కోణాలు, లేదా సూత్రాల ప్రకారం మొదటినుంచి చివరివరకు వ్యవహరించటంలోనే కేసీఆర్ నాయకత్వ అసాధారణ ప్రతిభ మనకు కనిపిస్తుంది. ఆ 12 సూత్రాలకు అనుగుణంగా ఆయన ఎప్పటికప్పుడు ఏమేమి చేస్తూ వచ్చారో ప్రత్యక్షంగా చూస్తూ వచ్చిన సన్నిహిత సహచరులు కొందరున్నారు. అదే ప్రణాళిక ప్రకారం వారు పూనుకొన్నట్లయితే, ఈ రజతోత్సవ కాలంలో ఈ సాధారణ చరిత్ర రచన సిద్ధించగలదు. మన దేశంలో అనేకానేక ఉద్యమాలు జరిగాయి. పలువిధాలైన లక్ష్యాలతో సాగాయి. స్వాతంత్ర్యానికి ముందు వలస పాలనకు, రాచరికాలకు వ్యతిరేకంగా. ఆ తర్వాత వేర్వేరు అంశాలపై. వీటన్నింటికి అనేకమంది నాయకులు కనిపిస్తారు. కాని ఈ మొత్తం 12 కోణాలు కూడా వ్యక్తిగత స్థాయిలో వర్తించేవారు కేసీఆర్ గాక మరెవరున్నారు, ఎందరున్నారు అంటే మాత్రం ఆలోచించవలసి వస్తుంది కొందరికి కొన్ని వర్తిస్తాయి. కానీ అన్నింటికి అన్నీ అంటే మాత్రం తప్పకుండా ఆలోచించవలసిన విషయమే. కాదంటే, అట్లా అనేవారు ఆ పేర్లను ముందుకు తేవటం ఉపయోగకరమవుతుంది. ఆ కోణాలన్నింటిని కేసీఆర్‌కు వర్తింపజేస్తూ వివరంగా రాయటం ఇక్కడ వీలయ్యేది కాదు. నా అతి పరిమిత జ్ఞానంతో నాకది సాధ్యమయ్యేదీ కాదు. అంతకుమించి, పైన అనుకున్నట్లు, ఆ పని చేయటం ఆయనకు మొదటినుంచి సన్నిహితులుగా ఉండి గమనించినవారికి మాత్రమే సాధ్యమయ్యే పని. అందువల్ల, మనకు తోచినంత వరకు, అది కూడా అతిక్లుప్తంగా చెప్పుకుందాం.

1. విషయ అధ్యయనం. ఇతరత్రా కూడా అధ్యయన శీలి అయిన కేసీఆర్, తెలంగాణ గురించిన చరిత్ర, ఆర్థికం, సమాజం, సంస్కృతి, రాజకీయం, భౌగోళికం, గత ప్రభుత్వాల పాలనలు, అన్యాయాలు, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలతో పాటు ఇతర ఉద్యమాలు, పోరాటాలు, వనరులు, ప్రజల ఆకాంక్షలు, మనస్తత్వాలు, కాంగ్రెస్ సహా వివిధ పార్టీల పద్ధతులు, కేంద్ర విధానాలు మొదలైనవాటిపై నిరంతరం అధ్యయనం చేశారు. సుదీర్ఘ చర్చలు సాగించారు. ఆ పని ఇప్పటికీ చేస్తారు గాని ఇక్కడ చర్చిస్తున్నది ఉద్యమకాలం గురించి గనుక అందుకు పరిమితమవుతున్నాము. ఈ విధమైన సమగ్ర అధ్యయనం ఆయనకు తెలంగాణపై మరెవ్వరికీ లేని సమగ్ర అవగాహనను తెచ్చిపెట్టింది. ఆ తర్వాతి కాలానికంతా ఒక బలమైన బౌద్ధిక పునాదిగా పనిచేసింది.

2. సిద్ధాంతీకరణ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలన్న భావన కేసీఆర్ కన్న ముందునుంచి ఉన్నదే. కాని గతకాలపు ఉద్యమాల బలాబలాలను, లోటుపాట్లను, వైఫల్యాలను, నాయకత్వాల కారణంగా వాటి రాజీలను అర్థం చేసుకోవటమన్నది మొదలు చేయవలసిన పని. వర్తమాన పరిస్థితులను పరిశీలించి అందుకు ఈ అవగాహనను, అనుభవాలను వర్తింపజేసి, అందుకు అనుగుణంగా సాగి ఉద్యమాన్ని విజయవంతం చేయటం ఎట్లాగన్న సిద్ధాంతీకరణ రెండవ పని. వ్యూహరచన గాని, ఆ తర్వాత అనుకూల-ప్రతికూల పరిస్థితులను బట్టి ఎత్తుగడలు గాని అందుకు అనుగుణంగా ఉంటాయి. ఎప్పుడైనా ఎత్తుగడలలో పరిస్థితులను బట్టి మార్పులుండవచ్చు గాని, వ్యూహం, సిద్ధాంతం స్థిరంగా ఉంటాయి.

3. ఏకీభావం గల చిన్న బృందం. కార్యాచరణ దిశగా అడుగులు ముందుకు పడేందుకు తొలి దశలో ఒక చిన్న సహచర బృందం వెంట నిలవటం అవసరం. అనేక మహా ఉద్యమాలు, పార్టీలు మొదట చిన్న బృందాలు గానే ఆరంభమై విస్తరించాయి. ఆ బృందంలో మేధావులు, కార్యాచరణ చేసేవారు, నమ్మకమైన సహచరుల వంటి వారుంటారు. ఉద్యమ సంస్థ, లేదా పార్టీ నిర్మాణంలో ఇది తొలి దశ.

4. భావజాల వ్యాప్తి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాలు అంతకుముందు జరిగినప్పటికీ 25-30 సంవత్సరాలు గడిచేసరికి పరిస్థితులు మా రాయి. ఆర్థిక, సామాజిక, రాజకీయపరంగా. సమస్యలను బట్టి కూడా. అట్లానే ఒక కొత్త తరం ఉనికిలోకి వచ్చింది. ఆలోచనలు మారా యి. నక్సలైట్ ఉద్యమం తెలంగాణను ఒక ఊపు ఊపిన వెనుక మందగించినా ఆ భావజాల ప్రభావాలు కొంత ఇంకా మిగిలి ఉన్నా యి. బీసీ, దళిత, మహిళా చైతన్యాలు కొత్తగా ముందుకొచ్చాయి. రైతాంగం, యువకుల సమస్యలు తీవ్రమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర కోరిక గతం కన్న ఇంకా మారుమూలలకు, కొత్త వర్గాలలోకి వ్యాపించి బలపడింది. ఈ మార్పులన్నింటిని పరిగణనలోకి తీసుకుంటూ భావజాలాన్ని రూపొందించటం, దానిని ప్రజలలో వ్యాపింపజేయటం. ప్రత్యర్థుల భావజాలాన్ని, ప్రచారాలను ఎదుర్కొనటం. కొత్త కొత్త వర్గాలను తమ భావజాల పరిధిలోకి తేవటం. తెలంగాణ రాదేమోనన్న నిరాశలను పోగొట్టడం.

5. పార్టీ నిర్మాణం, నిర్మించటంలో భాగంగా వీలైనంత మందికి అవకాశాలు కల్పించటం, పార్టీని మారుమూలలకు తీసుకువెళ్లటం, కార్యకర్తలు, స్థానిక నాయకుల తయారీ.

6. ప్రజలను కదిలించటం వేర్వేరు పద్ధతులలో జరుగుతుంది. రాజకీయ ప్రసంగాలు, ఇతరత్రా ప్రచారాలు, కళారూపాలు, వేర్వేరు తరగతుల వారి సమస్యలను అజెండాపైకి తేవటం, వారిని ఉద్యమంలో భాగస్వాములను చేయటం వంటి మార్గాలలో. ఒకసారి కదిలిన ప్రజలు ఇతరులను కదిలించటం కూడా ఇందులో భాగమే. వారికి అటువంటి ప్రేరణ నాయకత్వం కలిగిస్తుంది. ప్రజలను కదిలించటం ఉద్యమాలలో నిరంతర ప్రక్రియ.

7. ప్రజలను కదిలించటం వేరు, కదిలిన వారిని సంఘటితపరచటం వేరు. అట్లా సంఘటితం కూడా ఐనప్పుడు వారు ప్రేక్షక, వీక్షక పాత్ర నుంచి కార్యాచరణ వైపుకు కదలుతారు. ఉద్యమంతో వారి బంధం స్థిరపడుతుంది. ఆసక్తికరం ఏమంటే, అటువంటి బంధం ఏర్పడినప్పుడు ఒక వేళ ఉద్యమం ఎప్పుడైనా దారి తప్పినట్లు తమ దృష్టికి తోస్తే వత్తిడి చేసి దారిన పెట్టజూశారు. సంఘటితత్వం ప్రభావాలు పలు విధాలుగా ఉంటాయి.


8. ఉద్యమ నిర్వహణ. ఇందులో ఉద్యమ లక్ష్యం చేరుకునేవరకు వ్యూహం, ఎత్తుగడలు, రాజీ పడకపోవటాలు, ఉద్యమం పట్లా, లక్ష్యం చేరుకోగలమనే నినాదం పట్లా ప్రజలకు నమ్మకం నిలిచి ఉండేట్లు చేసుకోవటం, ఎదురు దెబ్బలు తగిలినా పట్టు విడవక సాగటం, తెలంగాణ వ్యతిరేకులలో ఆందోళనలను పుట్టించి పెంచటం, వారి రకరకాల ఎత్తుగడలను చిత్తు చేయటం, వారెన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకపోవటం, ప్రజలు ఎప్పుడైనా నిరుత్సాహ పడితే తిరిగి ఉత్సాహ పరచటం, ఎప్పటికప్పుడు ముందుకు నడిపిస్తూ వారి పట్టుదలను పెంచటం వంటి అనేకానేకం ఉద్యమ నిర్వహణలో భాగమవుతాయి. ఎప్పుడైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే వాటినీ చాకచక్యంగా ఎదుర్కోవాలి.

9. ఉద్యమ విజయం. పైన పేర్కొన్నవన్నిటి విషయంలో నాయకత్వం సమర్థవంతంగా చేయటంపైన ఉద్యమ విజయం ఆధారపడి ఉంటుంది. అన్నీ చేసినా ఒక్కోసారి విజయం సమకూరకపోవచ్చు. పరిస్థితుల బట్టి. కాని విజయం కోసం మాత్రం ఈ మార్గాన్ని అనుసరించవలసి ఉంటుంది.

10. పరిపాలన. ఉద్యమ లక్ష్యాలకు అనుగుణంగా పాలన సాగించిన నాయకత్వమే, రాష్ట్రా న్ని అవి నెరవేరి రూపుతీసుకునే విధంగా అభివృద్ధి సంక్షేమాల మార్గంలో తీసుకువెళ్లగలదు. ఆ పని జరిగినట్లు లెక్కలేనన్ని రికార్డులు చెప్తూ, ప్రజలు మాట్లాడుకుంటుండగా ఇప్పుడు 'గ్రోక్' కూడా అదే అభిప్రాయాన్ని ప్రతిధ్వనిస్తున్నది.

11. పార్టీకి ఇప్పుడొక ఎదురుదెబ్బ తగిలింది. నాయకత్వానికి ఒక పరీక్ష ఎదురవుతున్నది. దానిని ఎదుర్కొనేందుకు తనలో, పార్టీలో స్పష్టంగా కనిపిస్తున్న ఆత్మవిశ్వాసంతో, ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణతో, నేర్చుకున్న పాఠాలతో నాయకత్వం సమాయత్తమవుతున్నది. ఒకసారి అది జరిగితే, పార్టీ ఆరంభం నుంచి ఇప్పుడు పునరుజ్జీవన దశ వరకు ఒక వలయం పూర్తయినట్లు. విజయవంతంగా పూర్తయినట్లు. అటువంటి విజయం యావత్తుగా కేసీఆర్ నాయకత్వానిది అవుతుంది. 12.కొత్తతరం నాయకత్వం. ఆ తయారీ భవిష్యత్తుకు సంబంధించినది. ఆ పని ఏ విధంగా జరుగుతున్నదో కనిపిస్తున్నదే. అనేక విషయాలు, సమస్యలు, లక్ష్యాలు, ఉద్యమాలు, నాయకత్వాలు, విజయాల గురించి మనం విన్నాము. కాని, మొదటినుంచి చివరివరకు పైన పేర్కొన్న మొత్తం 12 అంశాలనూ కలగలుపుతూ సాగిన నాయకత్వం ఏదీ దృష్టికి రాదు. ప్రత్యేకంగా గుర్తించవలసింది ఏమంటే, కొన్ని సైద్ధాంతిక పార్టీలు, సమష్టి నాయకత్వాలు, లేదా భారత స్వాతంత్ర్యోద్యమంలో వలె దశాబ్దాల పాటు సాగిన యాగంలో ఒక తరం తర్వాత మరొకటిగా వచ్చిన సందర్భాలలో ఈ 12 అంశాలలో కొన్నో, అన్నో కనిపించవచ్చు. కాని కేసీఆర్ విషయంలో, నాయకత్వ స్థాయిలో, ఇది యావత్తూ ఒంటి చేతిపైన జరిగింది. జరుగుతున్నది. ఇదీ ఆయన నాయకత్వం విశ్లేషణ.

# కాలేయ సమస్యలు వేధిస్తున్నాయా..?
# ఈ ఐదు డ్రింక్స్ ఇవాళ్టి నుంచే తాగడండి..!



ప్రస్తుత కాలంలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. కాలేయం సమస్యలకు కేవలం ఆల్కహాల్ మాత్రమే కాదు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు పలు సమస్యలు సైతం కారణమే. కాలేయ సమస్యలతో బతకడం చాలాకష్టం. ఆరోగ్యంగా ఉండేందుకు ఎప్పటికప్పుడు దాన్ని సహజంగానే డీటాక్స్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం కూడా ముఖ్యమే. అయితే, సాధారణంగా ఆల్కహాల్ మాత్రమే కాలేయం దెబ్బతినడానికి కారణంగా భావిస్తారు. కానీ, వాస్తవానికి బయట వేయించిన జంక్ ఫుడ్‌లను ఎక్కువగా తీసుకుంటే.. మీ కాలేయంలో వ్యర్థాలు సైతం పేరుకుపోతాయి. కాలేయం కొంతవరకు తనను తాను శుభ్రపరచుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. చర్మం దురద, ముదురు మూత్రం, ఎప్పుడూ అలసిపోయినట్లుగా అనిపించడం, వికారం, వాంతులు, కడుపులో నొప్పి.. వాపు, చర్మం పసుపు రంగులోకి మారడం తదితర లక్షణాలు కనిపిస్తే మీరు కాలేయ సమస్యలతో బాధపడుతున్నారని అర్థం. వాటిని విస్మరించడం వల్ల మీరు ప్రాణాంతక వ్యాధుల బారినపడే ప్రమాదం ఉన్నది.

### పుదీనా టీ..

ప్రకారం.. పుదీనా టీ కాలేయానికి ప్రయోజనకరంగా ఉంటుంది. పుదీనా ఆకుల్లో మెంథాల్, మెంథోన్ వంటి ముఖ్యమైన నూనెలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణక్రియకు కూడా సహాయపడతాయి. పుదీనా టీ తయారు చేయడానికి.. ఒక గిన్నెలో నీటిని మరిగించి, కొన్ని పుదీనా ఆకులు కలిపి కలపాలి. దాన్ని కొంతసేపు అలాగే ఉంచి.. రాత్రి పడుకునే అరగంట ముందు తాగాలి.

### పసుపు టీ

పసుపు అనేది ఆయుర్వేదంలో శతాబ్దాలుగా ఉపయోగించే శక్తివంతమైన మసాలా. అలాంటి పరిస్థితిలో ప్రతిరోజూ పసుపు టీ తీసుకోవడంతో శరీరం, కాలేయాన్ని శుభ్రం చేసేందుకు చాలా సహాయపడుతుంది. దీన్ని తయారు చేయడానికి.. ఒక గ్లాసు వేడినీటిలో చిటికెడు పసుపు వేసి తేనె కలిపి తీసుకోవాలి.

### అల్లం నిమ్మకాయ టీ

అల్లం, నిమ్మకాయ మిశ్రమం శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. శరీరాన్ని డీటాక్సిక్ చేయడంతో పాటు బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఈ మిశ్రమం వాపు నుంచి ఉపశమనం కలిగించడానికి.. జీవక్రియను పెంచడానికి, వ్యాధిని నివారించడానికి సహాయపడుతుంది. దాంతో తయారు చేయడానికి.. ఒక గ్లాస్ వేడినీటిలో సగం నిమ్మకాయ రసం, అల్లం ముక్కను జోడించి కలపాలి. అలాగే, 15 నిమిషాల్లో అలాగే ఉంచి.. వడగట్టి తాగాలి.

### మెంతి నీరు

మెంతి నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. ఇది ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ఈ సులభంగా తయారు చేయగల డీటాక్స్ పానీయాన్ని తయారు చేయడానికి, ఒక గ్లాసు వేడినీటిలో ఒక టీస్పూన్ మెంతి పొడిని కలపాలి. దాన్ని 15 నిమిషాలు అలాగే ఉంచాలి. నీటిని ఒక కప్పులో వడకట్టి రోజుకు మూడుసార్లు తాగాలి.

### చమోమిలే టీ

చమోమిలే టీ ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఒత్తిడిని తగ్గించడానికి, నిద్రను మెరుగుపరచడానికి సహాయపడే లక్షణాలు ఉంటాయి. ఇది నాడీ వ్యవస్థను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది వాపు కణజాలాలను శాంతపరుస్తుంది. ఈ టీని తయారు చేసుకునేందుకు ఒక గ్లాసు వేడినీటిలో ఒక టేబుల్ స్పూన్ చమోమిలే పువ్వులను కలపాలి. ఒక 10 నిమిషాలు మూతపెట్టి, ఆపై తాగాలి.

# ఐసిఐసిఐ బ్యాంక్ ఆఫ్ బరోడాతో సహా 4 బ్యాంకులపై ఆర్‌బీఐ భారీ జరిమానా




రిజర్వ్ బ్యాంక్ ఈ చర్య బ్యాంకుల ఏ సేవపైనా ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. బ్యాంకుల అన్ని సేవలు కొనసాగుతాయి. కస్టమర్లు తమ బ్యాంకింగ్ సంబంధిత పనులన్నింటినీ సులభంగా పూర్తి చేసుకోగలుగుతారు. బ్యాంకుల పనితీరును ఆర్‌బిఐ పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ఏదైనా అవకతవకలు.. దేశంలోని నాలుగు బ్యాంకులపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ కఠిన చర్యలు తీసుకుంది. నియంత్రణ నిబంధనలను పాటించడంలో లోపాలకు గాను ఐసిఐసిఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాతో సహా నాలుగు బ్యాంకులపై జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ శుక్రవారం తెలిపింది. ఈ బ్యాంకులు కొన్ని బ్యాంకింగ్ మార్గదర్శకాలను ఉల్లంఘించాయి. దీని కారణంగా ఆ బ్యాంకులపై చర్యలు తీసుకుంది. 'బ్యాంకుల్లో సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్', 'మీ కస్టమర్‌ను తెలుసుకోండి 'క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డుల జారీ, ప్రవర్తన'పై జారీ చేసిన కొన్ని ఆదేశాలను పాటించనందుకుబ్యాంక్‌కు రూ. 97.80 లక్షల జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది.

**బ్యాంక్ ఆఫ్ బరోడా:**

'బ్యాంకులు అందించే ఆర్థిక సేవలు' 'బ్యాంకుల్లో కస్టమర్ సేవ'పై కొన్ని ఆదేశాలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ బరోడాపై రూ. 61.40 లక్షల జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ మరో ప్రకటనలో తెలిపింది.

**ఐడీబీఐ బ్యాంకుకు 31 లక్షల జరిమానా**

కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా పొందిన వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల కోసం స్వల్పకాలిక రుణాల కోసం వడ్డీ సబ్సిడీ పథకంపై కొన్ని ఆదేశాలను పాటించనందుకు బ్యాంక్ లిమిటెడ్‌పై కేంద్ర బ్యాంకు రూ.31.8 లక్షల జరిమానా విధించింది.

**బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు జరిమానా:**

కేవైసీ సంబంధిత సూచనలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు ఆర్బీఐ రూ. 31.80 లక్షల జరిమానా విధించింది. అన్ని సందర్భాల్లోనూ జరిమానా నియంత్రణ సమ్మతిలో లోపాలపై ఆధారపడి ఉంటుందని ఆర్బీఐ తెలిపింది.

**ఆర్‌బీఐ పనితీరును పర్యవేక్షిస్తుంది:**

రిజర్వ్ బ్యాంక్ ఈ చర్య బ్యాంకుల ఏ సేవపైనా ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. బ్యాంకుల అన్ని సేవలు కొనసాగుతాయి. కస్టమర్లు తమ బ్యాంకింగ్ సంబంధిత పనులన్నింటినీ సులభంగా పూర్తి చేసుకోగలుగుతారు. బ్యాంకుల పనితీరును ఆర్‌బిఐ పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ఏదైనా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటుంది. ఆర్‌బిఐ ఇప్పటికే అనేక బ్యాంకులపై ఇలాంటి జరిమానాలు విధించింది..

# ఎయిర్‌టెల్ అద్భుతమైన ఆఫర్ కొత్త వై-ఫై కనెక్షన్‌పై రూ.700 తగ్గింపు




మీరు ఎయిర్‌టెల్ కొత్త ఎక్స్‌స్ట్రీమ్ ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్‌ను తీసుకుంటే మీరు రూ. 700 వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ ఆఫర్ ఎయిర్‌టెల్ క్రికెట్ ప్రమోషనల్ ప్రచారంలో భాగం 2025 క్రేజ్ పెరుగుతున్న కొద్దీ తన ప్రీపెయిడ్.. మీరు మీ ఇంటికి లేదా కార్యాలయానికి కొత కనెక్షన్ పొందాలని ఆలోచిస్తుంటే, మీకో శుభవార్త ఉంది. భారతదేశపు ప్రసిద్ధ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ తన వినియోగదారులకు గొప్ప ఆఫర్‌తో ముందుకు వచ్చింది. ఇప్పుడు మీరు ఎయిర్‌టెల్ కొత్త ఎక్స్‌స్ట్రీమ్ ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్‌ను తీసుకుంటే మీరు రూ. 700 వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ ఆఫర్ ఎయిర్‌టెల్ క్రికెట్ ప్రమోషనల్ ప్రచారంలో భాగం. 2025 క్రేజ్ పెరుగుతున్న కొద్దీ %గాఅతీవశ్రీ% తన ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్, బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్‌లను ప్రారంభించింది. ఈ ప్రత్యేక ఆఫర్ గురించి తెలుసుకుందాం.

**ఎయిర్‌టెల్ కొత్త ఆఫర్ ఏమిటి?**

ఈ డిస్కౌంట్ కొత్త బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులకు మాత్రమే అని ఎయిర్‌టెల్ తెలిపింది. మీరు మొదటిసారి ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ఫైబర్ కనెక్షన్ తీసుకొని ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే, దానిపై రూ.700 తగ్గింపు పొందవచ్చు.

**డిస్కౌంట్ ఎలా పొందాలి?**

ఈ ఆఫర్ పొందడానికి మీరు ముందుగా ఎయిర్‌టెల్ అధికారిక వెబ్‌సైట్ లేదా ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్‌ను సందర్శించడం ద్వారా కొత్త బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్‌ను బుక్ చేసుకోవాలి. కానీ ఈ సౌకర్యం కొన్ని ఎంపిక చేసిన నగరాల్లో మాత్రమే అందిస్తుందని గుర్తించుకోండి. అందుకే ముందుగా ఈ సేవ మీ ప్రాంతంలో అందుబాటులో ఉందో లేదో తనిఖీ చేయండి.

**ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ఫైబర్ ఫీచర్లు:**

ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ఫైబర్ 100 %వీఎజూం% నుండి 1 వరకు వేగవంతమైన, నమ్మదగిన ఇంటర్నెట్ వేగాన్ని అందిస్తుంది. దీనిలో కంపెనీ మీకు ఉచిత రౌటర్, ఇన్‌స్టాలేషన్‌ను అందిస్తుంది. కంపెనీ వ్యక్తులే మీ ఇంటికి వచ్చి రౌటర్‌ను వారే ఇన్‌స్టాల్ చేస్తారు. కొన్ని ఎయిర్‌టెల్ ప్లాన్‌లలో అమెజాన్ ప్రైమ్ వీడియో, డిస్నీ హాట్‌స్టార్, నెట్‌ఫ్లిక్స్ వంటి యాప్‌లకు సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంటుంది. ఇది మాత్రమే కాదు, దాని కస్టమర్ కేర్ సర్వీస్ కూడా చాలా చురుగ్గా ఉంటుంది. కంపెనీ కస్టమర్ సపోర్ట్ సర్వీస్ 24/7 యాక్టివ్‌గా ఉంటుంది. ఇది పరిమిత కాల ఆఫర్. ఇది %ఖూా% సీజన్ 2025 వరకు చెల్లుబాటు అవుతుంది. అందుకే మీరు కొత్త బ్రాడ్‌బ్యాండ్ పొందాలని ఆలోచిస్తుంటే ఇది ఉత్తమ అవకాశం కావచ్చు

# వందే భారత్ శతాబ్ది రైళ్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం ఎంత? రికార్డులు ఉంటాయా

వందే భారత్ రైళ్లలో ప్రయాణించే వ్యక్తుల సంఖ్య, ప్రయాణించిన దూరాన్ని రైల్వేలు రికార్డు చేస్తాయి. కానీ ఆదాయం గురించి ఎటువంటి సమాచారాన్ని ఉంచవని గౌర్ అన్నారు. ఒక సంవత్సరంలో వందే భారత్ రైళ్లు ప్రయాణించే దూరాన్ని రైల్వే అధికారులు లెక్కించగలరు.. భారతీయ రైల్వేలు గత కొన్ని సంవత్సరాలుగా తన సేవలను ఆధునీకరించడానికి, వేగవంతం చేయడానికి అనేక ప్రధాన చర్యలు తీసుకున్నాయి. వీటిలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్, శతాబ్ది ఎక్స్‌ప్రెస్ వంటి హై-స్పీడ్, ప్రీమియం రైళు ప్రముఖమైనవి. కానీ ఈ విలాసవంతమైన రైళ్ల ద్వారా ప్రభుత్వం ఎంత సంపాదిస్తుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? భారతదేశపు మొట్టమొదటి సెమీ-హై స్పీడ్ రైలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్, శతాబ్ది వంటి రైళ్లలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. అతని సంపాదన ఇటీవల ఆర్టీఐలో వెల్లడైంది. ఈ రైళ్ల ద్వారా ప్రభుత్వం ఎంత సంపాదిస్తుందో తెలుసుకుందాం.

**వచ్చిన సమాధానం ఏమిటి?**

ఈ రైళ్ల నుండి వచ్చే ఆదాయానికి సంబంధించి రైల్వే మంత్రిత్వ శాఖ ఎటువంటి ప్రత్యేక రికార్డులను ఉంచడం లేదని ఆర్టీఐకి సమాధానంగా తెలిపింది. మధ్యప్రదేశ్ నివాసి చంద్రశేఖర్ గౌర్ దాఖలు చేసిన ఆర్టీఐలో గత రెండేళ్లలో వందే భారత్ రైళ్ల ద్వారా ఎంత ఆదాయం వచ్చింది? వాటి వల్ల లాభమా నష్టమా అని ప్రశ్నించారు. రైళ్ల వారీగా ఆదాయ రికార్డులు నిర్వహించడం లేదని అని రైల్వే మంత్రిత్వ శాఖ బదులిచ్చింది.

**ఎన్ని వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి?**




ప్రస్తుతం దేశంలోని 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 284 జిల్లాల్లో 100 మార్గాల్లో 102 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇప్పటివరకు రెండు కోట్లకు పైగా ప్రయాణికులు ఈ రైళ్లలో ప్రయాణించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ రైళ్లు ప్రయాణించిన దూరం భూమి చుట్టూ 310 రౌండ్లు ప్రయాణించిన దూరం. వందే భారత్ రైళ్లలో ప్రయాణించే వ్యక్తుల సంఖ్య, ప్రయాణించిన దూరాన్ని రైల్వేలు రికార్డు చేస్తాయి. కానీ ఆదాయం గురించి ఎటువంటి సమాచారాన్ని ఉంచవని గౌర్ అన్నారు. ఒక సంవత్సరంలో వందే భారత్ రైళ్లు ప్రయాణించే దూరాన్ని రైల్వే అధికారులు లెక్కించగలరు. ఇది భూమి చుట్టూ మొత్తం ప్రయాణాల సంఖ్యకు సమానం. కానీ ఈ రైళ్ల నుండి వచ్చే మొత్తం ఆదాయం గణన వారి వద్ద లేదని ఆయన అన్నారు. గత ఏడాది అక్టోబర్‌లో దాఖలు చేసిన మరో ఆర్టీఐకి ప్రతిస్పందనగా వందే భారత్ రైళ్లలో మొత్తం 92 శాతానికి పైగా సీట్లు బుక్ అయ్యాయని రైల్వేలు తెలిపాయి. ఇది ప్రోత్సాహకరమైన సంఖ్యగా రైల్వే అధికారులు భావిస్తున్నారు. వందే భారత్ రైళ్లకు ప్రజాదరణ, అధిక బుకింగ్ రేటు ఉన్నప్పటికీ రైల్వే మంత్రిత్వ శాఖ వాటి నుండి వచ్చే ఆదాయానికి ప్రత్యేక రికార్డును నిర్వహించదు.

**రైల్వే ప్రయాణికుల ద్వారా వచ్చిన ఆదాయం ఎంత?**

2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికుల ద్వారా వచ్చిన ఆదాయం 16% వృద్ధితో రూ.92,800 కోట్లకు చేరుకుంటుందని రైల్వేలు అంచనా వేసింది. వందే భారత్‌తో సహా %ూజ%3 క్లాస్, ప్రీమియం రైళ్లకు పెరుగుతున్న డిమాండ్ ప్రయాణికుల ఆదాయంలో పెరుగుదలకు దారితీసిందని రైల్వేలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# ఆ రెండు కంపెనీలను వెనక్కి నెట్టిన టీవీఎస్ ఈవీ మార్కెట్‌లో టీవీఎస్ హవా



భారతదేశంలో ఇటీవల కాలంలో ఈవీ మార్కెట్ అమాంతం పెరుగుతుంది. టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకు భారత మార్కెట్ ఈవీ వాహనాలను లాంచ్ చేస్తున్నాయి. అయితే మార్కెట్‌లో ఎన్ని వాహనాలు వచ్చిన టీవీఎస్, ఓలా, చేతక్ కంపెనీల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో తాజా టీవీఎస్ ఈవీ ఓ అరుదైన ఘనతను సాధించింది. ఈ నేపథ్యంలో టీవీఎస్ సాధించిన ఘనత గురించి తెలుసుకుందాం. ఏప్రిల్ 2025 నాటికి భారతదేశ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్లో టీవీఎస్ మోటార్ అగ్రగామిగా అవతరించింది. గతంలో అగ్రస్థానంలో బజాజ్ ఆటో, ఓలా ఎలక్ట్రిక్‌లను అధిగమించి మరీ టీవీఎస్ ఈ స్థానానికి చేరింది. గత నెలలో టీవీఎస్ 19,736 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 154 శాతం సూచిస్తుందని, అలాగే పెరుగుదల 22 శాతం మార్కెట్ వాటాతో ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఓలా ఎలక్ట్రిక్ 19,709 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరం కంటే 42 శాతం తగ్గుదల, 21 శాతం మార్కెట్ వాటాతో కలిగి ఉంది. అలాగే బజాజ్ ఆటో 151 శాతం వృద్ధిని సాధించి 19,001 యూనిట్లకు చేరుకుంది. అలాగే 21 శాతం మార్కెట్ వాటాను పొందింది. అలాగే ఇటీవల అమ్మకాల్లో వృద్ధిని చూపుతున్న ఏథర్ ఎనర్జీ ఈవీ స్కూటర్ల అమ్మకాలు 31 శాతం పెరిగి 13,167 యూనిట్లకు చేరుకున్నాయి. అంటే దాదాపు 14 శాతం మార్కెట్ వాటా ఏథర్ పొందింది. అలాగే హీరో మోటోకార్ప్ 6,123 యూనిట్లు అమ్ముడుపోయి 7 శాతం మార్కెట్ వాటాతో 540 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఓలా ఎలక్ట్రిక్ నెలనెలా తన మార్కెట్ వాటాను పెంచుకున్నప్పటికీ అమ్మకాలు తగ్గడానికి పెరిగిన పోటీ, వ్యూహాత్మక మార్పులే కారణమని నిపుణులు చెబుతున్నారు. భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని కంపెనీ మహారాష్ట్రతో సహా అనేక రాష్ట్రాల్లో ట్రేడ్ సర్టిఫికెట్లు, వాహన రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఉల్లంఘనల కారణంగా గణనీయమైన నియంత్రణ పరిశీలనలో ఉంది. ముఖ్యంగా చాలా వరకు షోరూమ్‌లను మూసేసే పరిస్థితికి వచ్చింది. అయితే మహారాష్ట్రలోని 100 కి పైగా షోరూమ్‌లను మూసివేయాలని ఆదేశించిందని వార్తలు గుప్పుమన్నాయి. అయితే అధికారిక నోటీసు గురించి తమకు తెలియదని కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. అలాగే టీవీఎస్, బజాజ్, ఏథర్ వంటి ఈవీ స్కూటర్లకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఓలా అమ్మకాల్లో వెనుకబడింది. టీవీఎస్ ఏప్రిల్ నెలలో అత్యుత్తమ అమ్మకాలను సాధించి మొదటిసారిగా మార్కెట్‌లో అగ్రస్థానంలో నిలిచింది. బజాజ్ ఆటో పనితీరు దాని చేతక్ ఈ-స్కూటర్‌కు సంబంధించిన అమ్మకాలతో బలపడింది. ఈ కంపెనీ క్యూ4 2025 ఆర్థిక సంవత్సరంలో అమ్మకాల్లో అగ్రస్థానంలో నిలిచింది. ఓలా ఎలక్ట్రిక్ కూడా పబ్లిక్ మార్కెట్లో ఏథర్ ఎనర్జీ నుండి పోటీని ఎదుర్కొంటుంది.

# ఆటో డ్రైవర్‌తో బేరాలాడిన చాట్‌జీపీటీ చివరిలో అదిరిపోయే ట్విస్ట్




ప్రస్తుత రోజుల్లో పెరిగిన టెక్నాలజీ వల్ల తమ కష్టాలకు చెక్ పెడుతున్నారు. సాధారణంగా మనం ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లినప్పుడు భాష అనేది చాలా సమస్యగా మారుతుంది. అయితే ఇలాంటి ఇబ్బందికి చెక్ పెడుతూ ఓ వ్యక్తి చాట్ జీపీటీను ఉపయోగించాడు. అంతేకాదు ఆటో డ్రైవర్‌తో చాట్ జీపీటీ సాయం బేరం ఆడాడు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది. ఏఐ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన సమయం నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రజలు వాటిని రోజువారీ జీవితంలో ఉపయోగించడానికి సృజనాత్మకమైన, ఆశ్చర్యకరమైన మార్గాలను కనుగొంటున్నారు. ఈ-మెయిల్‌లు రాయడానికి, గణిత సమస్యలను పరిష్కరించడానికి ఏఐ చాట్‌బాట్‌లను ఉపయోగించడం విద్యార్థులకు రోజువారీ పనిగా మారింది. భారతదేశంలో ప్రాంతానికి అనుగుణంగా ప్రాంతీయ భాషలు ఉంటాయి. అయితే చదువుకున్న వారు ఇంగ్లిష్‌తో కమ్యూనికేట్ చేసుకున్నా డ్రైవర్లు వంటి వారికి మనం ఏం చెబుతున్నామో? అర్థం కాదు. ఈ నేపథ్యంలో ఓ ఔత్సాహికుడు ఆటో డ్రైవర్‌తో ఏఐ సాయంతో సంభాషణ స్టార్ట్ చేశాడు. కర్ణాటకలో ఒక కంటెంట్ సృష్టికర్త కన్నడ భాషలో ఆటో ఛార్జీలను బేరసారాలు చేయడానికి ఏఐను ఉపయోగించాడు. ఈ వీడియోను బెంగళూరులో చిత్రీకరించారు. ముఖ్యంగా ఏఐ వాయిస్ ఫీచర్ సాయంతో ఆటో డ్రైవర్ కిరాయి రూ.200 చెబితే దాన్ని రూ.100 తగ్గించాలని కోరాడు. తాను విద్యార్థినని, తరచూ ఇదే దారిలో వెళ్తాను అని కన్నడలో ఏఐ వాయిస్ ఫీచర్ సాయంతో అనువదించాడు. ఇలా క్రమేపి ఆటో డ్రైవర్ కిరాయిను రూ.120కు ఫైన్ చేశాడు. ఈ వీడియోపై నెటిజన్లను మిశ్రమంగా స్పందిస్తున్నారు. క్షణాల్లో ఈ వీడియో వైరల్ అయ్యింది

# ఈవీ బైక్ మార్కెట్‌లోకి స్కోడా కాన్సెప్ట్ ఈవీ బైక్ అదిరిందిగా



ప్రపంచవ్యాప్తంగా స్కోడా కార్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ప్రీమియం లుక్‌తో పాటు అధునాతన ఫీచర్లకు స్కోడా పెట్టింది పేరు. అయితే ఇటీవల స్కోడా ఈవీ బైక్ మార్కెట్‌లోకి అడుగుపెడుతున్నట్లు స్పష్టం చేసింది. అంతేకాకుండా పలు కాన్సెప్ట్ ఈవీ బైక్స్‌ను ప్రకటిస్తూ ఆటో మొబైల్ రంగ నిపుణులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ నేపథ్యంలో స్కోడా కాన్సెప్ట్ ఈవీ బైక్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఇప్పటివరకు కార్ల తయారీ బ్రాండ్‌గానే ఉన్న స్కోడా ఆటో త్వరలో మోటార్‌బైక్‌లను తయారు చేయనుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలే స్కోడా కంపెనీ స్లావియా బి కాన్సెప్ట్ ఈవీ బైక్‌ను ఆవిష్కరించింది. ఈ కాన్సెప్ట్ బైక్ లౌరిన్ క్లెమెంట్ ఉత్పత్తి చేసిన మొట్టమొదటి మోటార్‌సైకిల్ స్కోడా బిని పోలి ఉంటుంది. స్కోడా బి 1899 ప్రాంతంలో ప్రారంభించారు. అలాగే ఈ బైక్ 240 సీసీ ఇంజిన్‌తో వస్తుంది. ఈ బైక్ 1.75 హెచ్‌పీ గరిష్ట పవర్ అవుట్‌పుట్‌ను అందిస్తుంది. అలాగే ఈ బైక్ గరిష్టంగా 40 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. స్కోడా బికి గేర్‌బాక్స్ లేదు. అలాగే వెనుక చక్రాలకు శక్తినిచ్చే ఫ్లాట్ బెల్ట్‌తో వస్తుంది. 1899-1904 మధ్య కేవలం 540 యూనిట్ల మోటార్‌సైకిళ్లను మాత్రమే ఉత్పత్తి చేసింది. ఇప్పుడు, స్కోడా స్లావియా బికి రొమైన్ బుకైల్ రూపొందించిన ఎలక్ట్రిక్ అవతార్‌తో మన ముందుకు వచ్చింది. స్కోడా స్లావియా బి కాన్సెప్ట్ కొత్తగా ప్రారంభం కావచ్చు. స్కోడా బి ఫ్రేమ్‌లో ఒక ఇంజిన్‌ను ఉంచారు. బుకైల్ ఆ నిర్దిష్ట స్థలాన్ని ఖాళీగా ఉంచి, ఫ్లోటింg లోగోను జోడించి కాన్సెప్ట్ బిని రూపొందించారు. ఈ డిజైన్ వివరాలతో పాటు స్కోడా స్లావియా బి కాన్సెప్ట్‌లో యూఎస్‌డీ ఫ్రంట్ ఫోర్కులు, పెద్ద అల్లాయ్ వీల్స్, తక్కువ సెట్ హ్యాండిల్ బార్ వంటి అంశాలు కేఫ్-రేసర్ డిజైన్‌తో ఆకట్టుకుంటుంది. స్లావియా బిలో ఖాళీ ఫ్రేమ్ వెనుక అమర్చిన లెదర్ సీటు, టూల్ బ్యాగ్ కూడా ఉంటాయి. స్కోడా బి కాన్సెప్ట్ కొత్త కాన్సెప్ట్‌లు, భవిష్యత్ విధానాలను రూపొందించడంలో బ్రాండ్‌కు సంబంధించిన సృజనాత్మకతను ప్రదర్శిస్తుంది. అయితే బి కాన్సెప్ట్ లాంచ్ గురించి ఇంకా ఎటువంటి వివరాలు లేవు. ఎలక్ట్రిక్ బైక్‌కు సంబంధించిన స్పెక్స్ గురించి బ్రాండ్ కూడా అధికారికంగా ఎలాంటి వివరాలను తెలపడం లేదు ఈవీ బైక్ మార్కెట్‌లోకి స్కోడా.. కాన్సెప్ట్ ఈవీ బైక్ అదిరిందిగా..!ప్రపంచవ్యాప్తంగా స్కోడా కార్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ప్రీమియం లుక్‌తో పాటు అధునాతన ఫీచర్లకు స్కోడా పెట్టింది పేరు. అయితే ఇటీవల స్కోడా ఈవీ బైక్ మార్కెట్‌లోకి అడుగుపెడుతున్నట్లు స్పష్టం చేసింది. అంతేకాకుండా పలు కాన్సెప్ట్ ఈవీ బైక్స్‌ను ప్రకటిస్తూ ఆటో మొబైల్ రంగ నిపుణులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ నేపథ్యంలో స్కోడా కాన్సెప్ట్ ఈవీ బైక్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఇప్పటివరకు కార్ల తయారీ బ్రాండ్‌గానే ఉన్న స్కోడా ఆటో త్వరలో మోటార్‌బైక్‌లను తయారు చేయనుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలే స్కోడా కంపెనీ స్లావియా బి కాన్సెప్ట్ ఈవీ బైక్‌ను ఆవిష్కరించింది. ఈ కాన్సెప్ట్ బైక్ లౌరిన్ క్లెమెంట్ ఉత్పత్తి చేసిన మొట్టమొదటి మోటార్‌సైకిల్ స్కోడా బిని పోలి ఉంటుంది. స్కోడా బి 1899 ప్రాంతంలో ప్రారంభించారు. అలాగే ఈ బైక్ 240 సీసీ ఇంజిన్‌తో వస్తుంది. ఈ బైక్ 1.75 హెచ్‌పీ గరిష్ట పవర్ అవుట్‌పుట్‌ను అందిస్తుంది. అలాగే ఈ బైక్ గరిష్టంగా 40 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. స్కోడా బికి గేర్‌బాక్స్ లేదు. అలాగే వెనుక చక్రాలకు శక్తినిచ్చే ఫ్లాట్ బెల్ట్‌తో వస్తుంది. 1899-1904 మధ్య కేవలం 540 యూనిట్ల మోటార్‌సైకిళ్లను మాత్రమే ఉత్పత్తి చేసింది. ఇప్పుడు, స్కోడా స్లావియా బికి రొమైన్ బుకైల్ రూపొందించిన ఎలక్ట్రిక్ అవతార్‌తో మన ముందుకు వచ్చింది. స్కోడా స్లావియా బి కాన్సెప్ట్ కొత్తగా ప్రారంభం కావచ్చు. స్కోడా బి ఫ్రేమ్‌లో ఒక ఇంజిన్‌ను ఉంచారు. బుకైల్ ఆ నిర్దిష్ట స్థలాన్ని ఖాళీగా ఉంచి, ఫ్లోటింగ్ లోగోను జోడించి కాన్సెప్ట్ బిని రూపొందించారు. ఈ డిజైన్ వివరాలతో పాటు స్కోడా స్లావియా బి కాన్సెప్ట్‌లో యూఎస్‌డీ ఫ్రంట్ ఫోర్కులు, పెద్ద అల్లాయ్ వీల్స్, తక్కువ సెట్ హ్యాండిల్ బార్ వంటి అంశాలు కేఫ్-రేసర్ డిజైన్‌తో ఆకట్టుకుంటుంది. స్లావియా బిలో ఖాళీ ఫ్రేమ్ వెనుక అమర్చిన లెదర్ సీటు, టూల్ బ్యాగ్ కూడా ఉంటాయి. స్కోడా బి కాన్సెప్ట్ కొత్త కాన్సెప్ట్‌లు, భవిష్యత్ విధానాలను రూపొందించడంలో బ్రాండ్‌కు సంబంధించిన సృజనాత్మకతను ప్రదర్శిస్తుంది. అయితే బి కాన్సెప్ట్ లాంచ్ గురించి ఇంకా ఎటువంటి వివరాలు లేవు. ఎలక్ట్రిక్ బైక్‌కు సంబంధించిన స్పెక్స్ గురించి బ్రాండ్ కూడా అధికారికంగా ఎలాంటి వివరాలను తెలపడం లేదు

# రికార్డు స్థాయిలో ఆధార్ ప్రామాణీకరణలు..




దేశవ్యాప్తంగా ఆధార్ ఈ-కేవైసీ లావాదేవీలు కూడా పెరిగాయి. మార్చి 2025లో ఆధార్ ఈ-కేవైసీ లావాదేవీల సంఖ్య 44.63 కోట్లుగా చెబుతున్నారు. 2024-25లో మొత్త లావాదేవీలు 2,356 కోట్లుగా ఉన్నాయి. మరో ఆసక్తికరమైన సమాచారం ఏమిటంటే.. మార్చి నెలలో 20 లక్షల.. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో రికార్డు స్థాయిలో ఆధార్ ప్రామాణీకరణలు జరిగాయి. 2024-25లో ఆధార్ ప్రామాణీకరణల సంఖ్య 2,707 కోట్ల మార్కును దాటుతుందని అంచనా. మార్చి చివరి నెలలోనే 247 కోట్ల ఆధార్ లావాదేవీలు జరిగాయి. ఆధార్ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పటి నుండి ప్రామాణీకరణ పరిమాణం 14,800 కోట్లకు చేరుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన సమాచారం నుండి ఇది వెల్లడైంది.

**ఆధార్ ప్రామాణీకరణ అంటే ఏమిటి?**

ఆధార్ ప్రామాణీకరణ అనేది వ్యక్తుల ప్రత్యేక గుర్తింపును వారి ఆధార్ నంబర్‌ని ఉపయోగించి ధృవీకరించే ప్రక్రియ. ఆధార్ పత్రాలు అవసరమయ్యే వివిధ సేవలను యాక్సెస్ చేయడానికి, ఆధార్ పత్రాలను ధృవీకరించడానికి ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు వస్తుంది. దాని ద్వారా ఆధార్ ప్రామాణీకరణ జరుగుతుంది. కొన్ని చోట్ల వేలిముద్రల ద్వారా ఆధార్ ప్రామాణీకరణ కూడా పొందవచ్చు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com